విశ్వసాహిత్యమాల, 72.

కావ్యజగత్తు

రవీంద్రనాథ టాగూరు

శ్లో॥ ఇద మంధంతమః కృత్స్నం జాయేత భువనత్రయం।
యది శబ్దాహ్వయం జ్యోతి రాసంసారం న దీప్యతే॥

విశ్వసాహిత్యమాల-రాజమండ్రి

ప్రథమముద్రణ 1959.
ప్రతులు వేయి.
వెల రు 2-25
మెజస్టిక్ ప్రెస్,
రాజమండ్రి.

ఇందులో

ప్రవేశిక

పరిణామదుఃఖఫలమైన ఈ సంసారవృక్షబహుశాఖలలో వెదకి వెదకి మనీషులు అమృతోపమములైన రెండు ఫలములను కనుగొనిరి. ఆ ఫలయుగళము మర్త్యులకు అమృతత్వమును ప్రసాదించునది. జన్మపరంపరయందువలె దినదినయాత్రయందును క్లేశావర్తనిమగ్నులై విపద్యమానులై పొడమాసి పోవుచున్న ప్రాణులకు నిరపాయమైన ఆశ్వాస మెచ్చట? తత్త్వదర్శనమున ముక్తి యందురు. తత్త్వనిరూపకములైన దర్శనములును సాధనామార్గములును ఆద్యులచేత నిర్దేశింపఁబడి యున్నవి. కావ్యమున కీ వైశిష్ట్య మెందువలన ? పై మార్గములు బహుళప్రయాససాధ్యములు. వానికి వలసిన అధికారికసంపత్తియు నరిది. కావ్యమునందు తత్త్వము అమృతరూపమునను, ఆర్యజనులయందు సద్రూపమునను ప్రతిష్ఠితమై యున్నది. పూర్వసాధనాపేక్షచేత కావ్యసేవయు, వృద్ధోపసేవయును సుగమములైన మార్గములు. వస్తుతః సహృదయతాసంపత్తి, వినయము అను నధికారములుకూడ సామాన్యములు కావు. అవి మహాసుకృతఫలములు. ద్రష్టృత్వసంపత్తి కల కవియొక్క శబ్దవ్యాపారము అమృతోపలబ్ధికి రమ్యమైన దర్శనము. ఈ శబ్దవ్యాపారము ఆనందవివశుఁడైన కవియొక్క సరస్వతీరూపమైన యుద్గారము, సహృదయహృదయస్పర్శియై తిరిగి ఆనందమునందే పర్యవసించుచున్నది. ఆర్యజనులయందు సత్పదార్థము నిత్యసన్నిహితమై యుండును. సత్సంగమనగా గోష్ఠీసమయములలో వారియందలి ఆ సత్పదార్థముతోడి కలయికయే. సుదీర్ఘమైన పురుషాయుషమునందు ఏ క్షణములు అట్టి కావ్యామృతానుభవముతో గళితవేద్యాంతరములై కడచుచున్నవో, ఏ క్షణములు ఇట్టి సజ్జనగోష్ఠియందు వేళానిస్సరణస్ఫురణనుగూడఁ గోల్పోవుచున్నవో అవియే అమృతక్షణములు. అట్టి క్షణముల ప్రాచుర్యమువలన మన జీవితమమృతమయ మగుచున్నది. కావ్యవిషయమున చింతనావ్యాపారమువలన సత్త్వము ఆనందరూపమున వ్యక్తమగు చున్నది. పరమపురుషార్థమైన కేవలానందమున కీ కావ్యజనితానందము సైదోడని యందురు. తత్ప్రాప్తికిదియు నొకప్రస్థానము. విశ్వశ్రేయమునందు కావ్య మిట్లు చరితార్థ మగుచున్నది.

లోకము రెండు తెఱఁగులు. ఇంద్రియసుఖార్థులు, మనస్సుఖార్థులు నని. ప్రాకృతు లింద్రియసుఖార్థులు, మనీషులు మనస్సుఖార్థులు. మొదటి సుఖము పరతంత్రమును క్షణికమునునై సుఖపదమాత్రవాచ్య మగుచున్నది. రెండవది స్వతంత్రమును నిత్యమునునై ఆనందపదవాచ్య మగుచున్నది. మొదటిది పరతంత్రమును, క్షణికము నగుటచేత దుఃఖమునందును; రెండవది స్వతంత్రమును, నిత్యము నగుటచేత ఆనందమునందును పర్యవసించుచున్నవి. ప్రాకృతులు వెలుపలి లోకమునందును, మనీషులు లోపలి లోకమునందును సంసక్తులై యుందురు. దుఃఖపర్యవసాయములైన క్షణికసుఖఫలములతో ప్రచురమై యున్నది కావున సంసారము విష వృక్షముగ రూపింపఁబడినది. అమృతార్థియైనవాఁ డీ వెలుపలి లోకమునుండి లోపలి లోకమునకు మరలును. ఈ జగత్తునుండి కావ్యజగత్తునఁ బ్రవేశింప నుత్సుకుఁ డగును. కావ్యముగూడ సంసారతరువున ఫలించిన ఫలమే. కాని యిందలి విశేష మేమనగా నిది యమృతఫలము. విషవృక్షము పండిన అమృతఫలము. యమ నియమధ్యానధారణాదిక్లేశము లేక సులభముగా నమృతము నందిచ్చు ఫలము. ఈ ఫలరసాస్వాదనాధికారమునకు వలసిన సుకృతమును అసామాన్యము. అందఱకు ప్రసాదింపఁబడునది కాదు. ధన్యులైన కతిపయులకు మాత్రమే. వారే సహృదయులు. శబ్దార్థమాత్ర పరిజ్ఞాత లెల్లరును కావ్యానుశీలనమున కధికారులని కాని సహృదయులని కాని చెప్పుటకు వలనుపడదు. నిజమైన కవులకన్న నిజమైన సహృదయులు మిక్కిలి యరుదు. "కర్తార స్సులభా లోకే విజ్ఞాతర స్తు దుర్లభాః" అతివిచిత్రమైన కావ్య సంసారమునందు కాళిదాసాదు లిరువురు ముగ్గురు మాత్రమే కవులని పేర్కొనఁదగినవా రున్నట్లు పర్యాప్తసహృదయలక్షణులును మిక్కిలి విరళముగా నుందురు. అట్టి శ్రేణికి చెందిన సహృదయశేఖరుడని ప్రకృత కాళిదాసకావ్యానుశీలనవిషయమునందలి రవీంద్రకవీంద్రుని ఆనందఘనమైన భావుకతాలక్షణమునుపట్టి గోచరించును. సహృదయుఁ డనఁగా కవితో సమానమైన హృదయము కలవాఁడని యర్థము. కవిహృదయము నందలి ఏ నిరతిశయానందము భారతీరూపమున నిస్సృత మగుచున్నదో అది తుల్యవేదనావేదితమై సహృదయహృదయమునందు మరల నిరతిశయానందస్వరూపమున పర్యవసించుచున్నది. ఆనందనిస్సృతమైనసృష్టికి ఆనందపర్యవసానమే చరితార్థత. ఔపనిషదమైన ఆద్యసుపర్ణమువలె

కవి కేవలము సాక్షి. ఫలరసభోక్తయైన ద్వితీయసుపర్ణము సహృదయుఁడు. జీవేశ్వరుల సంబంధ మెట్టిదో నాయికానాయకుల సంబంధ మెట్టిదో సహృదయుని యొక్క కవి యొక్క సంబంధ మట్టిది. సహృదయుని విడిచి సరస్వతీతత్త్వ మసంపూర్ణమును, అకృతార్థమును నగుచున్నది.

"సరస్వత్యా స్తత్త్వం. కవిసహృదయాఖ్యం విజయతే."

అట్టి సహృదయుడు కవియై కావ్యానుశీలనము చేయుట సంభవించినపుడు వాని యనుశీలనముకూడ నవశ్యముగా కావ్యస్వరూపమును ధరించుచున్నది. ఇది కావ్యధర్మవివేచకమైన శాస్త్రచర్చ కాదు. అనుభూతిపరవశమైన ఆనందగుంజనము. ఇది అపూర్వమైన విలక్షణమైన సన్నివేశము. ఈ ప్రక్రియలో మూలకావ్యశోభ ద్విగుణితమై పాఠకహృదయములను ముగ్ధమొనర్చుచున్నది. ప్రశాంతసరఃప్రతిబింబితశారదజ్యోత్స్నవలె కవికులగురువు యొక్క భావనాశోభ రవీంద్రకృతానుశీలనమునందు మనోనయనోత్సవముగా నున్నది. నిజముగా కవికులగురువు యొక్క వాణి మంత్రమయాహ్వానము! దేశకాలావరణములను దాటి పరస్సహస్రవర్షముల దూరమున నున్న భారతవర్షమునందలి అలనాటి ఉదయనకథాకోవిదులైన గ్రామవృద్ధుల గోష్ఠిలో పోయి కూర్చుందుము! ఇట్టి భావోన్మత్తత లేనివారికి కావ్యమునం దధికార మెట్లు సిద్ధించును? "ఆ గ్రామవృద్ధులు నేఁ డెచ్చటికి పోయి" రని రవీంద్రుడు పర్యుత్సుకుడైనాడు. ఎవ్వరివలన నిన్ని చరిత్ర సంక్షోభముల నడుమ, నిన్ని పరిణామముల నడుమ, నీ కావ్యవ్యవస్థ నేటికి నిట్లు నిలిచియున్నదో పరస్సహస్రవర్షములనుండి వచ్చుచున్న ఆ సారస్వతసిద్ధులైన కాళిదాసకావ్యభావుక పరంపర, అవిదితనామమై నేటి కెచ్చట నిర్వాసితమైనదో యను పర్యుత్సుకత మనకు జనించును.

కవి యొక్క వాణి స్వయంభువు. అది యెట్టి వేదనమునుండి నిస్సృతమో సృష్టియందలి ప్రత్యణువును అట్టి సమానవేదనముతో కదలి ఆనందఘనముగ పరిణమించు శాశ్వతసమలవఅకును ఆ వాణిని సహృదయు డావర్తించుచుండును. కవినుండి నిస్సృతమైన వేళ వాణి కేవలమైన ఆవిష్కృతి. ఆ యావిష్కృతి సహృదయహృదయముఖరితమై కావ్యత్వము నందుచున్నది. వాల్మీకి యొక్క ప్రథమసరస్వతీనిష్యందము శ్రుతిగోచరమైన ముహూర్తమున భరద్వాజునియందు సహృదయధర్మము ప్రప్రథమమున

నుద్బుద్ధమై ఆ నిష్యందము నావర్తించెను. ఆశ్రమమునందలి మునిశిష్యు లందఱును పౌనఃపున్యముగ దాని నావర్తించిరి.

శ్లో॥ తస్య శిష్యా స్తత స్సర్వే జగు శ్శ్లోక మిమం పునః ।
ముహుర్ముహుః ప్రీయమాణాః ప్రాహుశ్చ భృశవిస్మితాః ॥

ముహుర్ముహుః ప్రీతియును, నిరతిశయవిస్మయమును, మననశీలిరైన సహృదయుని కావ్యానుభవమునందలి విశిష్టలక్షణములు. ఈ అనువ్యాహరణమువలననే వాల్మీకియొక్క శ్లోకము శ్లోకత్వసిద్ధి నందినది. కావ్యత్వసిద్ధి నందినదని యర్థము.

సోఽనువ్యాహరణా ద్భూయ శ్శ్లోక శ్శ్లోకత్వ మాగతః ।

సహృదయుని వ్యాపార మిట్లు నిరంతరమును, శాశ్వతమును, కల్యాణాభిముఖమునై లోకమునందు ప్రతిష్ఠితమై యున్నది. వాల్మీకికి భరద్వాజాదులవలె కాళిదాసునకును ప్రథమసహృదయు లుండియుందురు. సరస్వతీ తత్త్వమును పరిపూర్ణమును, చరితార్థము నొనర్చిన ఆ సహృదయశ్రేణి నేఁ డెచ్చటికి నిర్వాసితమైపోయినదో! వీరికి ఋణగ్రస్తుఁడైన కాళిదాసు తన మేఘసందేశమునందు పరోక్షముగ వీరి నిట్లు కీర్తించియున్నాడు.

దృష్టోత్సాహః చకితచకితం ముగ్ధసిద్ధాంగనాభిః ।

ఈ సహృదయులు దేవతలవలె పరోక్షకీర్తనప్రియులు. తమ నామములు నిలువవలెనను క్షుద్రమైన కాంక్ష వీరికి లేదు. లోకమునందు కావ్యమహిమ నుపబృంహితమును, సుప్రతిష్ఠితము నొనర్చుటయందే వీరి అస్తిత్వము చరితార్థ మగుచున్నది. వీరి నామములకై మన యాక్రోశము వ్యర్థము. వీరు నిర్మించిన కావ్యవ్యవస్థయొక్క ఫలోపభోగమునకు మనము దాయాదులము. శాశ్వతకాలమునందు వీరి సంప్రదాయ మవిచ్ఛిన్నమై కొనసాగుచుండు ననుటకు కావ్యామృతరసోన్మత్తుఁడై యిట్టి యనుశీలన మొనర్చిన రవీంద్రుడే ప్రబలనిదర్శనము.

పరపరిపాలనద్వారమున నొరసికొని వచ్చిన విజాతీయసంస్కారము వార్షుకనదివలె వర్తమానభారతవర్షమును ముంచివైచినది. ఈ ప్రవాహవేగమునకు చిరంతనవ్యవస్థాకూలములు నిపన్నములై భగ్నప్రాయములైనవి. ప్రేయోలక్ష్యమైన పరధర్మమునందలి వ్యామోహముచే స్వధర్మ

భ్రష్టమై ఆత్మవిస్మృతి నంది జాతి ప్రళయాభిముఖమైన యాత్రను సాగించుచున్నది. జాతికి ప్రాణధాతువులైన తత్త్వమతసారస్వతాది సర్వవిషయములు బహుసిద్ధాంతవిదూషితములై విచారమార్గమున అవ్యవస్థ యేర్పడినది. పరధర్మవ్యామోహమువలని ఆత్మవిస్మృతి, స్వధర్మభ్రంశము, అవిశ్వాసము, సంశయము, స్వప్రవృత్తివిరుద్ధలక్ష్యాభిముఖమైన యీ యాత్రను భయానకమొనర్చుచున్నవి. మన సంస్కారమునుండి మనము నిర్వాసితులమై పోయినాము. మన మేలిమిని మనము గమనించుటకు వైదేశికానుమోదము పరమప్రమాణము కావలసినంత దుస్థితికి వచ్చినాము. కవికులగురువు "ఇండియను షేక్స్పియరు" అనిపించుకొని కాని మన పరిగణనమునకు రాఁజాలఁడు. జర్మనీ కవియొక్క "సిఫారసును" పట్టి కాక అతని కావ్యముపై మన దృష్టి ప్రసరించదు. సనాతనమైన భారతవర్షసంస్కృతి నేఁడు స్వభూమిపై అశోకవనమధ్యమునందలి సీతాదేవివలె నున్నది. ఆసన్నప్రళయమైన యీ యాత్రను శ్రేయోలక్ష్యాభిముఖముగ మరలించి, యుద్ధరింపఁగల మనీషులు నేడు మనకుఁ గావలసియున్నారు. వైదేశికానుమోదమును పట్టిగాక రవీంద్రుని సంస్కారపరిణతిని, ప్రాణనాడీస్పందమును అవగాహనమొనర్చికొనఁగలిగినవారు నేటి విద్యాధికులలో నెందఱున్నా రన్నది ధీరమైన సంప్రశ్నము. ఆయన సంస్కారము నూటికి నూఱుపాళ్లు భారతవర్షీయమైనది. దైవికముగా ఆయనకు లభించిన వైదేశికానుమోదము ఆయన వచనమునందు మనకు ప్రామాణ్యభావ మేర్పడుటకుఁ దోడ్పడుచున్నది. ఇదియును గొంత మేలే. ఒకరి వచనమునందలి యర్థగౌరవమును మననరూఢ మొనర్చికొని, స్వసంవేదనము నందిన పిమ్మట ఆ వచనమునందును తద్వక్తయందును సహజముగా ప్రమాణబుద్ధి యేర్పడును. ప్రామాణ్యమేర్పడిన కాని విననేరని స్థితిలో నున్నవారికి రవీంద్రుని విశ్వవిఖ్యాతి తోడ్పడఁగలదు. ఎట్లైనను సద్విషయశ్రవణము, తదర్థమననము ప్రకృతము మనకుఁ గర్తవ్యములు. మనకుఁ గావలసినది ఆభ్యాసికసుఖము కాని, ఆభిమానికసుఖము కాదు.

భారతవర్షసంబంధి సంస్కారసర్వస్వావగాహిగా రవీంద్రకవి చేసిన యీ పూర్వకావ్యానుశీలనము, తత్కృతకావ్యసృష్టికంటె సమధికముగా శ్రేయోలక్ష్యమునందు పర్యవసించుచున్న దని నిస్సంశయముగాఁ జెప్ప వచ్చును.

వాల్మీకి కాళిదాసుల మహోదారదర్శనమును వారి కావ్యసృష్టిప్రయోజనమును, ఆ ప్రయోజనముయొక్క త్రైకాలికస్థితియు శ్రేయోలక్ష్యమునందలి పరమోదాత్తతయును ఈయన విచారధారాతీర్థమునందు మనకు ప్రసన్నపుణ్యదర్శనము నొసఁగుచున్నవి. ప్రాచీనభారతవర్షముయొక్క సాక్షాత్కృతి నందఁగోరువారు వైదేశికభావమాలిన్యక్షాళనమున కీ తీర్థమునందు నిమగ్నులు కావలయును. ఉదారలలితమైన కావ్యఫణితిలో ఈ కావ్యానుశీలనము ప్రాణమున కమృతహ్రదావగాహసౌఖ్యమును కల్పించుచున్నది. నేటి యువసమాజమునకు రవీంద్రునివంటి కావ్యజ్ఞుని శిక్ష యెంత పరమావశ్యకమో చెప్పలేము. ఈ శిక్షానుసరణమున మన కావ్యముల నెట్లు సమీపింపవలెనో, మననపద్ధతి యెట్టిదియో, ఏది సారస్వతపరమప్రయోజనమో ఒక విస్పష్టదర్శన మేర్పడఁగలదు.

వంగమాతృకనుండి యనూదితమయ్యును నిది మూలకర్తయే తెనుఁగున వ్రాసిన నిట్లుండు ననిపించుచున్నది. ఇం దతిశయోక్తి యేమియును లేదు. గ్రంథమును చదువుచున్నంతసేపు మూలకర్త సాన్నిధ్యమును ప్రతిపదము ననుభవింతుము. అనువాదముయొక్క కృతార్థత కింతకన్న నిదర్శన మక్కఱలేదు.

ఈ గ్రంథమును ప్రకటించిన విశ్వసాహిత్యమాలయొక్క కల్యాణారంభము శ్రేయమునందు పర్యవసించుగాత మని ఆశంసించుచున్నాను.

కార్తిక బహుళైకాదశి
రాజమహేంద్రవరం

మల్లంపల్లి శరభయ్య.

రామాయణము

కావ్యమును స్థూలముగ రెండు విధములుగ నూహింప వచ్చును. ఒకటి, కావ్య మొక కవియొక్క ఉక్తి. వేఱొకటి, సంప్రదాయమునకుఁ జెందిన ఉక్తి. ఒక కవియొక్క ఉక్తి అని నంతనే యది మఱి యితరుని కెవ్వనికి నధిగమ్యము కాని దని కాదు. అట్లగుచో దాని నున్మాద మనవలసియుండును. దాని యర్థ మేమన, కవియం దొక సామర్థ్యమున్నది. ఆ సామర్థ్య ముచే తనవైన సుఖదుఃఖములను స్వీయకల్పనచే, స్వీయజీవనము నందలి యభిజ్ఞతనుండి విశ్వమానవుని చిరంతనమైన హృదయా వేగమును, మర్మవృత్తాంతమును, తానై ధ్వనించును.

ఇట్టి యొక శ్రేణి కవు లున్నట్లే వేఱొక శ్రేణికిఁ జెందిన కవు లున్నారు. వారి రచనలనుండి యొక సమగ్రదేశము, ఒక సమగ్రయుగము, తన హృదయమును, తన యభిజ్ఞతను వ్యక్త మొనర్చి, దానిని మానవుని చిరంతనసామగ్రిగ నొనర్చివేయును.

ఈ ద్వితీయశ్రేణికిఁ జెందిన కవిని మహాకవి యనఁ జెల్లును. సమగ్రదేశముయొక్క, సమగ్రజాతియొక్క సరస్వతి వీరి నాశ్రయింపఁగలదు. వీ రేది రచింతురో యది యొక వ్యక్తి విశేషసంబంధియైన రచనగా తోఁచదు. అది యొక మహావనస్పతి వలె దేశముయొక్క భూతలజఠరమునుండి యుద్భూతమై యా దేశమునకే యాశ్రయచ్ఛాయాదాన మొసఁగును. కాళిదాసు

శాకుంతలకుమారసంభవములయం దాతని హస్తనైపుణ్యము యొక్క పరిచయమును పొందుదుము. కాని రామాయణమహా భారతములు జాహ్నవీహిమాచలములవలె భారతజాతికిఁ జెందినవి. వ్యాసవాల్మీకు లుపలక్షకమాత్రు లని అనిపించును.

వస్తుతః వ్యాసుఁడు, వాల్మీకి, వ్యక్తినామమాత్రములై యుండలేదు. అవి యొక యుద్దేశముతోనైన నామకరణములు మాత్రమై యున్నవి. ఇంతటి మహాగ్రంథద్వితయము, మన సమస్తభారతవర్షము నాక్రమించిన రెండు మహేతిహాసములు. అవి రచయితల నామములను పోగొట్టుకొని కూర్చుండినవి. కవి తన కావ్యమున కెంతో యంతరాళమున పడిపోయినాఁడు.

మన దేశమునందు రామాయణమహాభారతము లెట్లో ప్రాచీన గ్రీస్‌దేశమున నట్లే ఇలియడ్, ఒడిస్సే లుండెను. అవి సమస్త గ్రీస్‌దేశముయొక్క హృత్పద్మసంభవములును హృత్పద్మవాసులునై వెలసినవి. హోమర్ మహాకవి తన దేశకాలముల కంఠమునందు భాషాదాన మొనర్చియుండెను. ఈ కావ్యము ప్రవాహమువలె స్వస్వదేశమునందలి నిగూఢాంతఃస్థలమునుండి యుత్సారితమై, చిరకాలమునుండి దానిని ప్లావిత మొనర్చినది.

ఆధునికమైన యే కావ్యమునందు నిట్టి వ్యాపకత కనిపించుటలేదు. మిల్టన్‌యొక్క పారడైజ్ లాస్ట్ నందు భాషాగాంభీర్యము, ఛందోమాహాత్మ్యము, రసగభీరత యెంతయైన నుండుఁగాక, అది దేశముయొక్క ధనము కాఁజాలదు. అది గ్రంథాలయము లాదరించవలసిన సామగ్రిమాత్రమే.

అందుచే నత్యల్పసంఖ్యాకములైన ప్రాచీనకావ్యముల నే కొన్నిటినో యొకే శ్రేణిలో చేర్చి యొకే నామమున వ్యవహరింపవలె ననినచో "మహాకావ్యము" లని కాక వానికి మఱే నామ ముంచగలము? ఇవి ప్రాచీనకాలమునందలి దేవదానవుల వలె మహాకాయములై యుండెను. వీని జాతి యిప్పుడు లుప్తమైపోయినది.

ప్రాచీనార్యసభ్యతయొక్క యొక ధార యూరోపు నందును, వేఱొక ధార భారతవర్షమునందును ప్రవాహితమైనది. యూరోపునందలి ధార రెండు మహాకావ్యములందును, భారతవర్షముయొక్క ధార రెండు మహాకావ్యములందును తమ యుదంతమును, సంగీతమును రక్షించుకొనెను.

మనము విదేశీయుల మగుటచే గ్రీస్ తన సమస్తప్రకృతిని తన రెండు కావ్యములందును ప్రకాశ మొనర్పఁగలిగినదో లేదో నిశ్చయముగఁ జెప్పఁజాలము. కాని భారతవర్షము రామాయణ మహాభారతములందు తన్ను తాను నిరవశేషముగ ప్రకాశింపఁ జేసికొనె ననునది మాత్రము నిశ్చయము.

శతాబ్దములపై శతాబ్దములు జరిగిపోవుచున్నవి. కాని రామాయణమహాభారతముల స్రోతస్సులు భారతవర్షమున లేశ మాత్రమైనను శోషితములగుట లేదు. ప్రతిదినము గ్రామగ్రామమున, నింటింట పఠింపఁబడుచున్నవి. పచారీవర్తకుని దుకాణము నుండి రాజప్రాసాదమువఱకు సర్వత్ర వానికి సమానాదరము. ఆ కవియుగళమునకు ధన్యవాదములు. కాలమహాప్రాంతరమునందు

వారి నామములు అనన్వేషణీయములై పోయినవి. కాని వారి వాణి యనేకకోట్ల స్త్రీపురుషుల ద్వారద్వారములయందు నేటి కిని అజస్రధారగా శక్తిని, శాంతిని ప్రవహింపఁజేయుచున్నది. శతశతాబ్దముల ప్రవాహపు టొండ్రును, అహరహముఁ గొని తెచ్చుచు భారతవర్షముయొక్క చిత్తభూమిని నేడును ఉర్వరగా నొనర్చియుంచు చున్నది.

రామాయణమహాభారతములను కేవలము మహాకావ్య ము లనిన్ఁ జాలదు. అవి యితిహాసములుకూడ నై యున్నవి. కాని యవి ఘటనాసమూహేతిహాసములు కావు. కారణ మేమన నట్టి యితిహాసములు సమయవిశేషము నవలంబిన మొనర్చి కొని యుండును. రామాయణమహాభారతములు భారతవర్షము యొక్క చిరంతనేతిహాసములు. ఇతరేతరేతిహాసములు కాల వాహినిలో నెన్ని విధములుగ పరివర్తితములైనవో కాని యీ యితిహాసములకు పరివర్తన జరుగలేదు. భారతవర్షముయొక్క సాధన, ఆరాధన, సంకల్పములయొక్క యితిహాసమే యీ విపుల కావ్యహర్మ్యద్వితయమునందును చిరస్థాయియైన సింహాసనము నందు విరాజమానమైనది.

ఈ కారణమున రామాయణమహాభారతములయొక్క సమాలోచన మన్యకావ్యసమాలోచనాదర్శమునుండి స్వతంత్ర మైనది. శ్రీరాముని చరిత్ర ముచ్చమో, నీచమో, లక్ష్మణుని చరిత్రము మనకు బాగుగనుండునో, ఓగుగనుండునో యీ యాలోచనయే యిందు నభీష్టము కాదు. సమస్తభారతవర్షము

సహస్రసహస్రవత్సరములు వీని నే రూపభావమున గ్రహించుచు వచ్చినదో ఆ విషయమును నిష్పక్షబుద్ధులమై, శ్రద్ధాన్వితులమై విచారింపవలయును.

రామాయణమునందు భారతవర్ష మేమి చెప్పుచున్నది? రామాయణమునందు భారతవర్ష మే యాదర్శమును మహత్తుగ స్వీకరించినది? ఇదియే ప్రకృతమున మనము సవినయముగ విచారించఁదగిన విషయము.

వీరరసప్రధానమైన కావ్యమునే 'ఎపిక్' అందురు. ఇది సాధారణుల యభిప్రాయము. దీనికి హేతు వేమన, ఏ దేశమునందే కాలమున వీరరసముయొక్క గౌరవము ప్రాధాన్యము నొందినదో, ఆ దేశమునం దా కాలమున స్వభావముగనే 'ఎపిక్' వీరరసప్రధానమై తల యెత్తినది. రామాయణమునందును యుద్ధవ్యాపారము కావలసినంత యున్నది. రాముని బాహుబలమును సామాన్యము కాదు. ఐనను రామాయణమునందే రస మన్నింటిని మించి ప్రాధాన్యము వహించినదో యది వీరరసము కాదు. దానియందు బాహుబలగౌరవమే ఘోషితము కాలేదు. యుద్ధఘటనయే దానికి ముఖ్యముగ వర్ణనీయవిషయము కాలేదు.

భగవానుని యవతారలీలలను తీసుకొని యీ కావ్యము రచితమైన దనిన నదియు కాదు. వాల్మీకి దృష్టియందు రాముఁడవతారమే మైయుండలేదు. ఆయన మానవుఁడే మైయుండెను. పండితులే దీనిని ప్రమాణీకరింతురు. ఈ భూమికయందు పాండిత్యమున కవకాశము లేదు. ఇచ్చట సంక్షేపముగ చెప్పఁదలచిన

దేమనిన, కవి రామాయణమునందు మానవచరిత్రమును వర్ణించక యుండ దేవచరిత్రను వర్ణించియుండెనేని రామాయణముయొక్క గౌరవము హ్రాస మయ్యెడిది. అందువలన నది కావ్యాంశమున క్షతిగ్రస్త మయ్యెడిది. మానవుఁడగుటచేతనే రామునిచరిత్రము మహిమాన్వితము.

ఆదికాండమునందలి ప్రథమసర్గమునందు వాల్మీకి తన కావ్యోపయుక్తుఁడగు నాయకుని సంధాన మొనర్చి, బహుగుణముల నుల్లేఖించి, నారదు నడిగెను.—

'సమగ్రా రూపిణీ లక్ష్మీః క మేకం సంశ్రితా నరమ్'

'సమగ్రమైన లక్ష్మి రూపగ్రహణ మొనర్చి ఏ యొక్క మానవు నాశ్రయించెను ?'

అప్పుడు నారదుఁ డనినాడు.

'దేవేష్వపి న పశ్యామి కంచి దేభి ర్గుణైర్యుతమ్
శ్రూయతాం తు గుణై రేభి ర్యో యుక్తో నరచన్ద్రమాః'

'ఇన్ని గుణములతోఁగూడిన పురుషుఁడు దేవతలయందు సైతము కానరాఁడు. ఏ నరచంద్రమునియం దీ గుణము లన్నియు నున్నవో ఆయన కథను వినుము.'

రామాయణ మీ నరచన్ద్రముని కథ, దేవతాకథ కాదు. రామాయణమునందు దైవము తన్ను తాను ప్రహస్వీకరించుకొని మనుష్యుఁడు కాలేదు. మానవుఁడే స్వీయోత్తమగుణములచే దేవతయై ప్రకాశించినాఁడు.

మానవుని చరమాదర్శమును స్థాపించుటకై భారతవర్ష కవి మహాకావ్యమును రచించినాఁడు. నాటినుండి నేటివఱకు మానవుని యీ యాదర్శచరిత్రవర్ణనమును భారతీయపాఠక మండలి యత్యుత్సాహముతో పఠించుచునే వచ్చుచున్నారు.

రామాయణమునందలి ప్రధానమైన విశేష మేమనిన అది గృహవృత్తాంతమునే మహోదాత్తముగఁ జూపించినది. పితాపుత్రులందు, అగ్రజానుజులయందు, భార్యాభర్తలందుఁ గల ధర్మబంధనమును, ప్రీతిభక్తిసంబంధములను రామాయణ మెంత మహోదాత్త మొనర్చివేసినది! అది యతిసహజముగనే మహా కావ్యమున కుపయుక్తమైపోయినది. దేశజయము, శత్రువినా శము, రెండు ప్రబలవిరోధిపక్షముల ప్రచండాఘాతసంఘాతములు, యీ సమస్తవ్యాపారములును సాధారణముగ మహాకావ్యము నందు ఆందోళనను, యుద్దీపనమును సంచార మొనర్చుచుండును. కాని రామాయణముయొక్క మహిమ రామరావణయుద్ధము నాశ్రయించుకొని కాదు. ఆ యుద్ధసంఘటనము సీతారాముల దాంపత్యప్రీతి నుజ్జ్వల మొనర్చి చూపుట కుపలక్ష్యముమాత్రమే. తండ్రియెడల పుత్రుని వశ్యత, సోదరునికై సోదరుని యాత్మ త్యాగము, భార్యాభర్తలందు పరస్పరమైన నిష్ఠ, ప్రజలయెడల రాజు కర్తవ్యము ఎంతదూరము పోఁజాలునో రామాయణము దానినే ప్రదర్శించినది. ఈ రీతిగ వ్యక్తిసంబంధమైన, ప్రధానముగ గృహసంబంధమైన సంపర్కము లే దేశపు మహాకావ్యమునం దును నింతటి వర్ణనీయవిషయముగ గణ్యత నొందలేదు.

దీనియందు కేవలము కవియొక్క పరిచయము మాత్రమే కాదు, భారతవర్షముయొక్క పరిచయము లభించును. గృహాముసు, గృహధర్మమును భారతవర్షము విషయమున నెంతటివో దీనినుండి తెలిసికొననగును. మన దేశమునందు గృహస్థాశ్రమమున కెంతటి యుచ్చస్థాన ముండెనో యీ కావ్యము దానిని ప్రమాణీకరించు చున్నది. గృహస్థాశ్రమము మన స్వీయసుఖమునకును, సౌకర్యముకొఱకును మాత్రమై యుండలేదు. ఈ యాశ్రమము సమస్తసమాజమును ధరించి యుంచెడిది. మానవుని నిజమైన మానవునిగ నొనర్చెడిది. గార్హస్థ్యము భారతవర్షీయార్యసమాజమునకు మూలము. రామాయణ మహాగృహస్థాశ్రమమునకు జెందిన కావ్యము. ఈ గార్హస్థ్యధర్మమునే రామాయణము విసదృశావస్థలయందు పడవేసి వనవాసక్లేశములయందు విశేషగౌరవదాన మొనర్చినది. మంథరయొక్క కూటనీతియందలి కఠినాఘాతమున, కైకేయిచే నయోధ్యయందలి రాజగృహమును విశ్లిష్ట మొనర్చికూడ నీ గృహధర్మముయొక్క దుర్భేదమైన దృఢతను రామాయణము చాటఁగలిగినది. బాహుబలము కాదు, జిగీష కాదు, దేశగౌరవము కాదు, శాంతరసాస్పదగృహధర్మమునే రామాయణము కరుణాశ్రుజలమునం దభిషిక్త మొనర్చి దృఢతరముగ ప్రతిష్ఠించెను.

ఇట్టి స్థితియందు చరిత్రవర్ణన మతిశయోక్తియందు పరిణతమైపోవు నని శ్రద్ధావిహీనులైన పాఠకు లనఁజాలుదురు. యథాయథమైన సరిహద్దెచ్చట, కల్పనయొక్క యే సీమ నుల్లం

ఘించినచో కావ్యకళ యాతిశయ్యమునకుఁ దావలమగునో, ఒకే మాటలో దానిని మీమాంసింపఁజాలము. విదేశీయులైన సమాలోచకులు రామాయణమునందు చరిత్రవర్ణనము ప్రకృత్యతీతమైన దనినారు. వారికి నే నిచ్చు సమాధాన మిది. ప్రకృతి భేదము ననుసరించి యొకని కేది ప్రకృత్యతీతమో వేఱొకని కదియే ప్రాకృతికము. భారతవర్షము రామాయణమునందు ప్రకృత్యతీతముయొక్క యాతిశయ్యమును దర్శించలేదు.

ఎచ్చట నే యాదర్శము ప్రచలితమో నచ్చట దాని నతిరిక్తముగ వెదఁజల్లుచు పోయినచో నచ్చటి జనులు దానిని గ్రహించనే గ్రహించరు. మన శ్రుతియంత్రమునందు మన మెన్ని శబ్దతరంగముల యాఘాతము నుపలబ్ధ మొనర్చుకొనఁగలమో దాని కొక పరిమితి యున్నది. ఆ పరిమితిని మించి పై సప్తకమును స్వరారోహణ మొనర్చినచో మన కర్ణములు దానిని గ్రహించనేఁ గ్రహించవు. కావ్యమునందు చరిత్ర, భావపరికల్పన సంబంధమునను నిదియే వర్తించును.

ఇది సత్య మగుచో నిఁక రామాయణగాథ భారతవర్షమునందు, ఏ యంశమునను నతిమాత్రము గాక సహస్ర సహస్రవత్సరములనుండియు ప్రమాణితమై వచ్చుచున్న దనుట నిర్వివాదాంశము. ఈ రామాయణగాథనుండి భారతవర్షమునందలి యాబాలవృద్ధవనితలును, సామాన్యులైన పామరజనులును కేవల మధ్యయన మొనర్చినారని కాదు, ఆనందమును పొందినారు. కేవలము దీనిని శిరోధార్య మొనర్చుకొనినా రని

కాదు, దీనిని హృదయమునందు నిక్షిప్త మొనర్చుకొనినారు. ఇది వారికి కేవలము ధర్మశాస్త్ర మనికాదు, ఇది వారి కావ్యము.

రాముఁ డేకకాలమున మనకు దేవతయుమానవుఁడును నై, రామాయణ మేకకాలమున మన భక్తిని, ప్రీతిని పొందుట యను నది, యీ మహాగ్రంథమునందలి కవిత్వము భారతవర్షము విషయమున కేవలము సుదూరకల్పనాలోకసామగ్రియై, యది మన సాంసారికజీవనపరిమితులలో నొదిగిపోయియుండని-చో, నెన్న టికిని సంభవించెడిది కాదు.

ఇట్టి గ్రంథము నన్యదేశీయులైన విమర్శకులు వారి వారి కావ్యపరిశీలనాపద్ధతుల ననుసరించి ప్రకృత్యతీత మని నిర్ణయించి న-చో, ఆ దేశముతో సరిపోల్చి నప్పుడు భారతవర్షముయొక్క యొకానొక వైశిష్ట్య మింకను పరిస్ఫుటమై విరాజిల్లును. రామాయణమునందు భారతవర్షము దేనిని వాంఛించినదో దానిని పొందినది.

రామాయణమును, మహాభారతమును కూడ నేను విశే షించి యీ భావముననే చూచెదను. దీని సరళమైన యనుష్టుప్ ఛందమునందు భారతవర్షముయొక్క పరస్సహస్రవత్సరముల హృత్పిండము స్పందితమగుచు వచ్చినది.

సుహృద్వరులైన దినేశచంద్ర మహాశయులు 'రామా యణచరిత్రసమాలోచన' యను గ్రంథమున కొక భూమికను వ్రాసి యిమ్మని న న్ననురోధించినారు. అప్పటి నా యస్వాస్థ్య-

అనవకాశస్థితినిఁగూడ పాటింపక వారి మాటను కాదనఁజాలక పోయితిని. కవివిషయమును భక్తుని భాషయం దావృత్తి యొనర్చి, ఆయన తన భక్తిని చారితార్థ్య మొనరించుకొనినారు. ఈ రూపమైన పూజావేగ మిశ్రిత వ్యాఖ్యానమే నా బుద్ధికి సహజమైన సమాలోచన యనిపించును. ఈ యుపాయముననే యొక హృదయమునందలి భక్తి వేఱొక హృదయమున సంచారిత మగును. నేటి మన సమాలోచనాసంబంధమైన బజారుధర యిష్టమువచ్చిన రీతిని నిర్ణయించుట యైయున్నది. కారణ మేమన ఈ దినములలో సాహిత్యము దుకాణమునందలి వస్తువై పోయినది. వెనుకఁబడిపోవలసివచ్చు నని చాతుర్యముతో నచ్చిన రీతిని సమాలోచన యొనర్చు వ్యక్తి నాశ్రయించుట కెల్లరు నభిలషించుచున్నారు. ఈ రూపమైన యిచ్చవచ్చిన రీతి కనుకూలమైన యిట్టి వ్యాపారమున కవశ్యము ప్రయోజన మున్నది. ఐనను యథార్థమైన సమాలోచనము పూజ యనియు, సమాలోచకుఁడు పురోహితుఁ డనియు, అతఁడు స్వీయమైన, లేక సర్వసామాన్యుని భక్తివిగళితవిస్మయమునుమాత్రమే వ్యక్త మొనర్చు ననియు చెప్పవలసియున్నది.

భక్త దినేశచంద్రు లా పూజామందిరప్రాంగణమున నిలిచి హారతి నీయ నారంభించినారు. నా కాకస్మికముగ గంటను మ్రోయించు భారము నొసఁగినారు. ఒక పార్శ్వమునందు నిలిచి నే నా కార్యమునందు ప్రవృత్తుఁడనై నాను. నే నధికాడంబరముతో వారి పూజ నాచ్ఛాదించుటకు సంకోచించుచున్నాను.

నే నింతమాత్రమే తెలియఁజేయఁ దలచుకొన్నాను. ఏమన వాల్మీకిరామాయణమును పాఠకులు కేవలము కవియొక్క కావ్యముగనే చూడకుఁడు. దానిని భారతవర్షముయొక్క రామాయణముగఁ దెలిసికొనుఁడు. అట్లగుచో రామాయణముద్వారా భారతవర్షమును, భారతవర్షముద్వారా రామాయణమును యథార్థభావమునఁ దెలియఁజాలుదురు. దీనిని జ్ఞప్తియం దుంచుకొనుఁడు. రామాయణ మేదో యైతిహాసికమైన వృత్తాంతము కాదు. పరిపూర్ణమైన మానవాదర్శచరిత్రమును భారతవర్ష మాలకింపఁగోరి యుండెను. ఈ రోజువరకు దాని నశ్రాంతముగ నానందముతో నాలకించుచునే యున్నది. ఇది యతిమాత్ర మగుచున్న దని యనలేదు. ఇది కావ్యముమాత్రమే నని భారతవర్ష మేనాఁడు ననలేదు. భారతీయులకు సీతారామలక్ష్మణు లెంత సత్యమో తమతమ గృహములందలి వ్యక్తులుగూడ నంత సత్యము కాదు.

పరిపూర్ణతయెడల భారతవర్షమున కొక ప్రాణతుల్యమైన యాకాంక్ష యున్నది. దీని నది వాస్తవసత్యమున కతీత మని యవజ్ఞ చేయలేదు, అవిశ్వాసమును ప్రకటింప లేదు. దీనినికూడ భారతవర్షము యథార్థసత్య మని స్వీకరించినది. దీనియందే యది యానందమును పొందినది. ఆ పరిపూర్ణతయందలి యాకాంక్షనే యుద్భావిత మొనర్చి, తృప్తిని కలుగజేసి, రామాయణ కవి భారతవర్షమునందలి భక్తహృదయములను శాశ్వతముగ కొనివేసి యుంచికొనెను.

ఏ జాతి ఖండసత్యమునకు ప్రాధాన్యము నిచ్చునో, ఎవరు వాస్తవసత్యానుసరణమునందు క్లాంతిని జెందరో, కావ్యము నెవరు ప్రకృతికి దర్పణముగమాత్ర మూహింతురో, వారు జగత్తునం దనేకకార్యములను సాధించుచున్నారు. వారు విశేష భావమున ధన్యులైనారు. మానవజాతి వారికి ఋణపడి యున్నది. వేఱొకవైపున నెవరు 'భూమైవ సుఖమ్, భూమా త్వేవ విజిజ్ఞాసితవ్యః' అని చెప్పినారో, అనఁగా పరిపూర్ణపరి ణామమునందే సమస్తఖండత్వముయొక్క పరమశోభను, సమస్త విరోధములయొక్క శాంతిని యుపలబ్ధమొనర్చుకొనుటకు సాధన యొనర్చినారో, వారి ఋణ మెన్నటికిని తీరునది కాదు. వారి పరిచయము విలుప్తమగుచో, వారి యుపదేశములు విస్మృతము లగుచో మానవసభ్యత తనంత తానే, ధూమధూమసమాకీర్ణ కర్మాగారమందలి జనసమూహమునందు నిశ్వాసకలుషితబద్ధా కాశమున క్షణక్షణము పీడితమగుచు కృశించి నశించును. రామా యణ మహా యఖండామృతపిపాసువులైన వారి చిరపరిచయమును వహించికొనుచు వచ్చుచున్నది. దీనియందే సౌభ్రాత్రము సత్య పరత, పాతివ్రత్యము, ప్రభుభక్తి వర్ణితములైనవో, వాని యెడల సరళమైన శ్రద్ధను, అంతరమైన భక్తిని రక్షించికొనఁ జాలితిమేని మన కర్మాగారవాతాయనములందు మహాసముద్ర సంబంధి యగు నిర్మలవాయువు ప్రవేశమార్గమును పొందును.

మేఘదూత

రామగిరినుండి హిమాలయమునఱకు ప్రాచీనభారతవర్షముయొక్క యే దీర్ఘమైన యేకఖండముమధ్యనుండి మేఘదూతయందలి మందాక్రాంతఛందమున జీవనస్రోతస్సు ప్రవాహితమైపోయినదో యచ్చటినుండి కేవలము వర్షాకాలముననే కాదు, శాశ్వతముగ - మనము నిర్వాసితులమై పోయినాము. ఆ యే ౹ యుపవనములకు కేతక్యావరణ ముండెనో, వర్షాప్రాక్కాలమున గ్రామచైత్యములందు బలిభుక్కులు గూళ్లు కట్టుకొనుట కారంభించుటలో సమారోహపూర్ణములై యుండెడివో, గ్రామప్రాంతములందు జంబూవనములయందు పండ్లు పండి మేఘములవలె నలుపై యుండెడివో, ఆ దశార్ణ మెచ్చటి కేగినది? ఇకఁనే యవంతిలో గ్రామవృద్ధు లుదయనవాసవదత్తుల కథలను చెప్పెడివారో వారైన నెచ్చట? ఆ శిప్రాతటవర్తినియైన యుజ్జయిని? దాని విస్తృతమైన సంపద, ఆ బహుళమైన యైశ్వర్యము నెచ్చట? కాని దాని విస్తారితమైన వివరణమునందు మన స్మృతి భారాక్రాంతము కాలేదు. మనము కేవలము హర్మ్యవాతాయనములనుండి పురవధూజనసమూహముయొక్క యే కేశసంస్కారధూపమదృశ్యముగ నెగిరి వచ్చుచుండెడిదో దానినైన అల్పాల్ప పరిమళము ననుభవించుచున్నాము. అంధకారమయమైన రాత్రియందు భవనశిఖరములపై పారావతములు తిరుగుచుండెడి సమయమున విశాలజనసంకులమైన నగరమునందలి పరిత్యక్తపథమును

మేఘదూత

రామగిరినుండి హిమాలయమువఱకు ప్రాచీనభారత వర్షముయొక్క యే దీర్ఘమైన యేకఖండముమధ్యనుండి మేఘదూతయందలి మందాక్రాంతఛందమున జీవనస్రోతస్సు ప్రవాహితమైపోయినదో యచ్చటినుండి కేవలము వర్షాకాలముననే కాదు, శాశ్వతముగ - మనము నిర్వాసితులమై పోయినాము. ఆ యే యుపవనములకు కేతక్యావరణ ముండెనో, వర్షాప్రాక్కాలమున గ్రామచైత్యములందు బలిభుక్కులు గూళ్లు కట్టుకొనుట కారంభించుటలో సమారోహపూర్ణములై యుండెడివో, గ్రామప్రాంతములందు జంబూవనములయందు పండ్లు పండి మేఘములవలె నలుపై యుండెడివో, ఆ దశార్ణ మెచ్చటి కేగినది? ఇకఁనే యవంతిలో గ్రామవృద్ధు లుదయనవాసవదత్తల కథలను చెప్పెడివారో వారైన నెచ్చట? ఆ శిప్రాతటవర్తినియైన యుజ్జయిని? దాని విస్తృతమైన సంపద, ఆ బహుళమైన యైశ్వర్యము నెచ్చట? కాని దాని విస్తారితమైన వివరణమునందు మన స్మృతి భారాక్రాంతము కాలేదు. మనము కేవలము హర్మ్యవాతాయనములనుండి పురవధూజనసమూహముయొక్క యే కేశసంస్కారధూపమదృశ్యముగ నెగిరి వచ్చుచుండెడిదో దానిదైన అల్పాల్ప పరిమళము ననుభవించుచున్నాము. అంధకారమయమైన రాత్రియందు భవనశిఖరములపై పారావతములు తిరుగుచుండెడి సమయమున విశాలజనసంకులమైన నగరమునందలి పరిత్యక్తపథమును

జనపదవధువుల ప్రీతిస్నిగ్ధలోచనములు భ్రూవికారము నభ్యసించ లేదో, పురవధువుల భ్రూలతావిభ్రమముతో పరిచితములైన నిబిడపక్ష్మకృష్ణనేత్రములనుండి కౌతూహలదృష్టి మధుకరశ్రేణివలె నూర్ధ్వమున నుత్క్షిప్త మగుచున్నదో యచ్చటినుండి మనము విచ్యుతులమైనాము. ఇప్పుడు కవియొక్క మేఘమునుకాక నచ్చటి కెవరిని దూతగ పంపఁజాలకున్నాము.

ఒకానొక యాంగ్లకవి వ్రాసిన విషయము జ్ఞప్తికి వచ్చు చున్నది. మానవు లొక్కొక్క రొక్కొక్క విచ్ఛిన్నద్వీపము వంటివారు. ఒకరొక్కరి మధ్య నపరిమేయ మగు నశ్రులవణాక్తమైన సముద్రము. దూరమునుండి పరస్పరము చూచుకొన్నచో మన మొక కాలమునం దొక మహాదేశమున నుంటిమి. ఇప్పు డెవరి యభిశాపముననో మనమధ్య విచ్ఛేదసంబంధమైన విలాప జలరాశి నురుగులై యెగయుచున్న ట్లనిపించును. మన యీ సముద్రవేష్టితమై క్షుద్రమైన వర్తమానకాలమునుండి కావ్య వర్ణితమైన యా యతీతభూఖండతటమువైపునకు ఆతురతతో చూచినప్పుడు, ఆ శిప్రాతీరమునందలి యూథికావనమున నే పుష్ప లావికలైన రమణులు పుష్పాపచయ మొనర్చెడివారో, అవంతీ నగర చత్వరములందు వృద్ధు లుదయనమహారాజు కథలను చెప్పెడివారో, ఆషాఢమునందలి ప్రథమమేఘమును దర్శించి యే పథికప్రవాసులు తమ తమ స్త్రీలకొఱకు విరహవ్యాకులితు లయ్యెడివారో, వారికిని మనకును మధ్య సంయోగ ముండితీర వలసిన దనిపించును. మనయందు మానవత్వముయొక్క నిబిడ

మైన వైక్ల్యత యున్నది. ఐనను కాలముయొక్క నిష్ఠురమైన వ్యవధానము ! కవియొక్క సౌభాగ్యవశమున నిప్పుడా యతీత కాలము మఱల సౌందర్యోపమమైన యలకాపురియందు పరిణత మైనది. మనము మన విరహావిచ్ఛిన్నమైన యీ వర్తమాన మర్త్యలోకమునుండి యచ్చటికి కల్పనాసంబంధమైన మేఘ దూతను పంపించినాము.

కాని కేవల మతీతవర్తమానములే కాదు. ప్రతి మానవునియందును నతలస్పర్శియైన విరహ మున్నది. మన మెవరితో మిళితము కాఁగోరుదుమో యామె తన మానససరోవరము యొక్క యగమ్యతీరమున నివసించుచున్నది. అచ్చటికి కేవలము కల్పననే పంపఁజాలుదుము. అచ్చట సశరీరముగ నుపనీతమగుట కెట్టి మార్గమును లేదు. నే నెచ్చట, నీ వెచ్చట ! మధ్య నితాంత మనంతము. ఎవరు దానిని తరింపఁ జాలుదురు ? నేఁడు కేవలము భాషలో, భావములో, అభ్యాసములో, యింగితములో, భ్రమ భ్రాంతులలో, వెలుఁగుచీకట్లలో, దేహమనస్సులలో, జననమరణ ముల ద్రుతతరస్రోతోవేగమున నా వ్యక్తియొక్క యించుకైన స్పర్శవాయువును మాత్రము పడయఁజాలుదుము. నీనుండి దక్షిణానిలము నా కడకు వచ్చి చేరెన దన నది నా సౌభాగ్యము. అంతకు మించి యీ విరహాలోకమున నెవరు నెక్కువ యాశింపఁజాలరు.

శ్లో॥ భిత్త్వా సద్యః కిసలయపుటాన్ దేవదారుద్రుమాణామ్
యే తత్ క్షీరస్రుతిసురభయో దక్షిణేన ప్రవృత్తాః
[4]

ఆలింగ్యంతే గుణవతి! మయా తే తుషారాద్రివాతాః
పూర్వం స్పృష్టం యది కిల భవే దంగమేభి స్త్వవేతి.

ఈ చిరవిరహగాథ నుల్లేఖించి వైష్ణవకవి గాన మొనర్చి నాఁడు.

'దుఁహు క్రోలే దుఁహు కాఁదే విచ్ఛేద భావియా'

మనము ప్రత్యేకముగ నిర్జనగిరిశృంగమున నేకాకిగ నిలిచి యుత్తరాభిముఖముగ చూచుచున్నాము. మధ్య నాకాశము, మేఘము, సుందరమైన పృథ్వీసంబంధమైన రేవా, శిప్రా, అవంతి, ఉజ్జయినీ. సుఖసౌందర్యభోగైశ్వర్యముల చిత్రలేఖ, మనస్సు నందు భావింపనిచ్చును గాని సమీపించనీయదు. ఆకాంక్ష నుద్రేకింపఁజేయును కాని నివృత్తి నీయదు. ఇరువురు వ్యక్తులమధ్య నింతటి యంతరము!

కాని మన మొకప్పు డొకే చోట మానసలోకమునం దుంటిమనియు, అచ్చటినుండి నిర్వాసితులమైనట్లును, మనస్సునం దనిపించును. అందుకే వైష్ణవకవి యనినాఁడు.

'తోమార్ హియార్ భితర్ హారాయితే కే కొయిలో బాహిరే'

ఏమైనది? నా మనోరాజ్యమునందలి వ్యక్తియే నేఁడు బయటికి వచ్చిన దెందులకు? అచ్చట నీకు స్థానము లేదు. బలరామదా సనుచున్నాఁడు.

'తేఁ ఇ బలరామేర్ పహు, చిత నహే స్థిర్'

ఆలింగ్యంతే గుణవతి! మయా తే తుషారాద్రివాతాః
పూర్వం స్పృష్టం యది కిల భవే దంగమేభి స్త్వవేతి.

ఈ చిరవిరహగాథ నుల్లేఖించి వైష్ణవకవి గాన మొనర్చి నాడు.

'దుఁహు క్రోలే దుఁహు కాఁదే విచ్ఛేద భావియా'

మనము ప్రత్యేకముగ నిర్జనగిరిశృంగమున నేకాకిగ నిలిచి యుత్తరాభిముఖముగ చూచుచున్నాము. మధ్య నాకాశము, మేఘము, సుందరమైన పృథ్వీసంబంధమైన రేవా, శిప్రా, అవంతి, ఉజ్జయినీ. సుఖసౌందర్యభోగైశ్వర్యముల చిత్రలేఖ, మనస్సు నందు భావింపనిచ్చును గాని సమీపించనీయదు. ఆకాంక్ష నుద్రే కింపఁజేయును కాని నివృత్తి నీయదు. ఇరువురు వ్యక్తులమధ్య నింతటి యంతరము !

కాని మన మొకప్పు డొకే చోట మానసలోకమునం దుంటిమనియు, అచ్చటినుండి నిర్వాసితులమైనట్లును, మనస్సునం దనిపించును. అందుకే వైష్ణవకవి యనినాఁడు.

'తోమార్ హియార్ భితర్ హాయితే కే కోయిలో బాహిరే'

ఏమైనది ? నా మనోరాజ్యమునందలి వ్యక్తియే నేఁడు బయటికి వచ్చిన దెందులకు ? అచ్చట నీకు స్థానము లేదు. బల రామదా సనుచున్నాఁడు.

'తేఁ ఇ బలరామేర్ పహు, చిత నహే స్థిర్'

కుమారసంభవము - శాకుంతల.

కాళిదాసు ముఖ్యముగ సుఖసౌందర్యాభిలాషియైన కవి యను భావము లోకమునందు ప్రసిద్ధమై యున్నది. అందుచే లౌకికమైన కథలయందును, జనశ్రుతియందును కాళిదాసుచరిత్రమునందు కళంక మేర్పడినది. సాధారణజనులచే చేయబడు కాళిదాసుయొక్క కావ్యసమాలోచనలే ఈ గాథలైనవి. దీని నుండి గ్రహింపఁదగిన దేమన సామాన్యజనులయెడల నింక నే యితరవిషయములందైన నాస్థ యుంచవచ్చును గాని సాహిత్య విచారము సంబంధమున అంధులపై నంధులు ఆధారపడుట చెల్లదు. శతాంధాః కూపం ప్రవిశంతి యన్నట్లగును.

మహాభారతమున నొక విపులమును కర్మసంబంధియు నగు నాందోళన కాననగును. దానియం దొకానొక మహావైరాగ్యము స్థిరమై యనిమేషభావమున నొప్పియున్నది. మహాభారతమునందు కర్మయందే కర్మకు సమాప్తి కాదు. దాని సమస్త శౌర్య, వీర్య, రాగద్వేష, హింసాప్రతిహింస, ప్రయాససిద్ధుల మధ్య స్మశానమునుండి మహాప్రస్థానముయొక్క భైరవసంగీతము నినదితమై యొప్పుచున్నది. రామాయణమునందును నట్లే. పరిపూర్ణమైన యత్నము వ్యర్థమై పోవును. కరాయత్తమైన సిద్ధి స్ఖలితమై పోవును. అంతకును పరిణామమున పరిత్యాగము. ఐనను ఈ త్యాగమున దుఃఖముయొక్క నిష్ఫలత్వమునందే కర్మమహా

త్వమును, పౌరుషప్రభావమును, రజతగిరివలె నుజ్జ్వలమై, యభ్ర భేదియై నిలిచినవి.

అదే విధమున కాళిదాసుని సౌందర్యచాంచల్యముల మధ్య భోగవైరాగ్యములు స్థిరములై యున్నవి. మహాభారతము నేకవాక్యమున కర్మవైరాగ్యములకు సంబంధించిన కావ్య మని నట్లే, కాళిదాసునికూడ సౌందర్యభోగమునకును, భోగవిరతికిని సంబంధించిన కవి యని చెప్పవచ్చును. ఆయన కావ్యములు సౌందర్యవిలాసములందే పూర్తి కాలేదు. వాని నతిక్రమించిన మీఁదటనే కవి తృప్తుఁడైనాఁడు.

కాళిదా సెచ్చట ఆగినాఁడు? ఎచ్చట నాగలే దనునదే యిప్పటి యాదర్శముతో పోల్చి యాలోచింపఁదగిన విషయము. మార్గమునం దేదో యొక యంశమున ఆగి, ఆయనను విచారించుట తగనిది. ఆయన గమ్యస్థాన మెచ్చట యనునది చూడ వలసియున్నది.

నా దృఢవిశ్వాస మేమన, పల్లెవాని చేతినుండి యంగుళీయకమును గ్రహించి దుష్యంతుఁ డెచ్చట తన భ్రమను తెలియఁ జాలినాఁడో, అచ్చటనే ఆ వ్యర్థమైన పరితాపమునందు యూరోపీయ కవి శకుంతలానాటకమునకు యవనికాపాత మొనర్చియుండును. శేషాంకమునందు స్వర్గమునుండి తిరిగివచ్చు మార్గమునందు దైవవశమునవైన శకుంతలాదుష్యంతుల కలయిక యూరోపీయనాట్యరీతి ననుసరించి యవశ్యఘటనీయము కాదు. కారణ మేమన, శకుంతలానాటకారంభమునందే బీజావాపము జరిగి

నదో, యీ విచ్ఛేదమే దానికి చరమఫలము. శకుంతలాదుష్యం తుల పునర్మిళన మిక బాహ్యోపాయమున, దైవానుగ్రహమున ఘటింపఁజేయవలసి వచ్చినది. నాటకాంతర్గతమైన యే ఘటనా సూత్రముననను, శకుంతలాదుష్యంతుల యే వ్యవహారముననను, నీ సమాగమమును సంఘటింపఁజేయుట కెట్టి మార్గమును లేకుండెను.

అట్లే నేటి కవి, కుమారసంభవమునందును హతమనోరథ యైన పార్వతియొక్క లజ్జాదుఃఖములయందు కావ్యమును సమాప్త మొనర్చును. అకాలవసంతముయొక్క రక్తవర్ణమైన యశోక కుంజమున మదనదహనమునం దుద్దీప్తమైన శివరోషాగ్నిచ్ఛటలో నతముఖియు లజ్జారుణయునైన గిరిరాజకన్య తన సమస్తమైన పుష్పాభరణములను వహించి పాఠకుని వ్యథితహృదయమునందలి కరుణారక్తపద్మముపై వచ్చి నిలిచెడిది. నేటి విమర్శకుల యభిప్రాయమున నిచ్చటనే కావ్యముయొక్క యుజ్జ్వలతరమైన అస్తమయము. తరువాతనైన వివాహరాత్రి యత్యంతము వర్ణచ్ఛటాహీనము.

వివాహము ప్రాత్యాహ్నికసంసారమునకు భూమిక. అది నియమబద్ధసమాజమున కంగము. వివాహలక్ష్యము కేవలము సరళమైన యొకానొక పథమును నిర్దేశించును. దీనియందు విశృంఖలప్రవృత్తికిఁ జెందిన స్త్రీయభావమునకు ప్రబలనిషేధము ప్రాప్తించును. అందుచే నేటి కవులు వివాహవ్యాపారమును వారి కావ్యములందు పెద్దఁజేసి చూపించుట కిచ్చగింపరు. ఏ ప్రేమ యుద్దామ వేగమున స్త్రీపురుషులను వారి చుట్టునున్న సహస్రబంధనల

నదో, యీ విచ్ఛేదమే దానికి చరమఫలము. శకుంతలాదుష్యం తుల పునర్మీళన మిక బాహ్యోపాయమున, దైవానుగ్రహమున ఘటింపఁజేయవలసి వచ్చినది. నాటకాంతర్గతమైన యే ఘటనా సూత్రముననను, శకుంతలాదుష్యంతుల యే వ్యవహారముననను, నీ సమాగమమును సంఘటింపఁజేయుట కెట్టి మార్గమును లేకుండెను.

అట్లే నేటి కవి, కుమారసంభవమునందును హతమనోరథ యైన పార్వతియొక్క లజ్జాదుఃఖములయందు కావ్యమును సమాప్త మొనర్చును. అకాలవసంతముయొక్క రక్తవర్ణమైన యశోక కుంజమున మదనదహనమునం దుద్దీప్తమైన శివరోషాగ్నిచ్ఛటలలో నతముఖియు లజ్జారుణయునైన గిరిరాజకన్య తన సమస్తమైన పుష్పాభరణములను వహించి పాఠకుని వ్యథితహృదయమునందలి కరుణారక్తపద్మముపై వచ్చి నిలిచెడిది. నేటి విమర్శకుల యభిప్రాయమున నిచ్చటనే కావ్యముయొక్క యుజ్జ్వలతరమైన అస్తమయము. తరువాతనైన వివాహరాత్రి యత్యంతము వర్ణచ్ఛటాహీనము.

వివాహము ప్రాత్యాహ్నికసంసారమునకు భూమిక. అది నియమబద్ధసమాజమున కంగము. వివాహలక్ష్యము కేవలము సరళమైన యొకానొక పథమును నిర్దేశించును. దీనియందు విశృంఖలప్రవృత్తికిఁ జెందిన స్త్రీయభావమునకు ప్రబలనిషేధము ప్రాప్తిం చును. అందుచే నేటి కవులు వివాహవ్యాపారమును వారి కావ్యములందు పెద్దఁజేసి చూపించుట కిచ్చగింపరు. ఏ ప్రేమ యుద్దామ వేగమున స్త్రీపురుషులను వారి చుట్టునున్న సహస్రబంధన

దైవశాపము తగులొక్కొనినది. ఆ సమాగమ మసంపూర్ణమును, ననంపన్నమును నై విచిత్రశిల్పఖచితపరమసుందరమగు శయ్యాలందు దైవోపహతమై యవసాన మొందినది. తదుపరి కఠిన, దుఃఖ మయ, దుస్సహ విరహవ్రతద్వారమున ఏ మిళనము సంపన్న మైనదో దాని సహజరూపమే వేఱు. అది సౌందర్యముయొక్క సమస్తబాహ్యావరణములను పరిత్యజించి విశదనిర్మలవేషమున కల్యాణశుభ్రదీప్తియందు కమనీయమై విరాజిల్లినది.

స్పర్థితమదనుఁ డే సమాగమమునకు కర్తృత్వభారమును వహించియుండెనో దాని ప్రయత్న మతిప్రచురము. సమాజవేష్ట నమునకు వెలుపల రెండు తపోవనములమధ్య అహేతుకమును నాకస్మికమును నైన నవప్రేమకు కవి యెట్టి కౌశలముతో, సమా రోహముతో సుందరమైన యవకాశమును కల్పించినాడు!

యతీశ్వరుఁడైన కృత్తివాసుఁ డప్పుడు హిమాలయప్రాం తమున కూర్చుండి తపస్సు చేయుచుండెను. శీతలవాయువు మృగ నాభిసౌరభమును, కిన్నరుల గీతికాధ్వనిని మోసుకొని, గంగా ప్రవాహసించితదేవదారుశ్రేణి నాందోళిత మొనర్చుచుండెను. అచ్చట హఠాత్తుగ నకాలవసంతసమాగమము కాగా, సద్యః పుష్పితాశోకనవపల్లవజాలము మర్మరితమై, దక్షిణదిగ్వధువు, యాతప్తదీర్ఘనిశ్వాస మొనర్చెను. భ్రమరయుగళ మొకే కుసుమ పాత్రమునందు మధువును గ్రోలఁదొడఁగెను. కృష్ణసారమృగము స్పర్శనిమీలితాక్షియైన హరిణిని శృంగముతో కండూయన మొనర్చెను.

దైవశాపము తగుల్కొనినది. ఆ సమాగమ మసంపూర్ణమును, నసంపన్నమునునై విచిత్రశిల్పఖచితపరమసుందరమగు శయ్యలందు దైవోపహతమై యవసాన మొందినది. తదుపరి కఠిన, దుఃఖ మయ, దుస్సహ విరహవ్రతద్వారమున ఏ మిళనము సంపన్న మైనదో దాని సహజరూపమే వేఱు. అది సౌందర్యముయొక్క సమస్తబాహ్యావరణములను పరిత్యజించి విశదనిర్మలవేషమున కల్యాణశుభ్రదీప్తియందు కమనీయమై విరాజిల్లినది.

స్పర్ధితమదనుఁ డే సమాగమమునకు కర్తృత్వభారమును వహించియుండెనో దాని ప్రయత్న మతిప్రచురము. సమాజవేష్ట నమునకు వెలుపల రెండు తపోవనములమధ్య అహేతుకమును నాకస్మికమును నైన నవప్రేమకు కవి యెట్టి కౌశలముతో, సమా రోహముతో సుందరమైన యవకాశమును కల్పించినాడు!

యతీశ్వరుఁడైన కృత్తివాసుఁ డప్పుడు హిమాలయప్రాం తమున కూర్చుండి తపస్సు చేయుచుండెను. శీతలవాయువు మృగ నాభిసౌరభమును, కిన్నరుల గీతికాధ్వనిని మోసుకొని, గంగా ప్రవాహసించితదేవదారుశ్రేణి నాందోళిత మొనర్చుచుండెను. అచ్చట హఠాత్తుగ నకాలవసంతసమాగమము కాగా, సద్యః పుష్పితాశోకనవపల్లవజాలము మర్మరితమై, దక్షిణదిగ్వధువు, యాతప్తదీర్ఘనిశ్వాస మొనర్చెను. భ్రమరయుగళ మొకే కుసుమ పాత్రమునందు మధువును గ్రోలఁదొడఁగెను. కృష్ణసారమృగము స్పర్శనిమీలితాక్షియైన హరిణిని శృంగముతో కండూయన

చంచలలోచనములతో క్షణక్షణము లీలాపద్మసంచాలన మొనర్చి తృష్ణాకృష్టభ్రమరమును నివారించుచుండెను.

వేఱొక దెసయందు దేవదారుద్రుమవేదికపై శార్దూల చర్మాసనమున ధూర్జటి భుజంగపాశబద్ధమైన జటాకలాపమును, గ్రంథియుక్తకృష్ణమృగచర్మమును ధరించి ధ్యానస్తిమితలోచనములతో నిస్తరంగసముద్రమువలె నాత్మనిరీక్షణ మొనర్చికొనుచుండెను.

అట్టి తాపునం దకాలవసంతమున మదనుఁడీ విసదృశులైన స్త్రీపురుషులమధ్య సమాగమసాధనకొఱకై యుద్యతుఁడై యుండెను.

కణ్వాశ్రమమునందును నిట్లే. వల్కలవసనయైన తాపస కన్య యెక్కడ? సాగరవేష్టితధరణీచక్రమున కధీశ్వరుఁడైన మహారా జెక్కడ? దేశకాలపాత్రములను ముహూర్తకాలములో నిట్లవలీలగ విపర్యస్త మొనర్చెడి యా మీనకేతనుని శక్తి యెంతటిదో కాళిదాసు దానిని దర్శింపఁజేసినాఁడు.

కాని కవి యచ్చటనే యాగిపో లేదు. ఈ శక్తిసమ్ముఖమునసే ఆయన తన కావ్యముయొక్క సమస్తసంపదను నిశ్శేష మొనర్చుకొన లేదు. ఆయన హఠాత్తుగ నెట్లీ జయసంవాదమును తెచ్చిపెట్టినాఁడో అట్లే అనన్యమును దుర్జయమునైన శక్తిద్వారమున పూర్ణతరమైన చరమసమాగమమును ఘటింపఁజేసి యప్పుడు తన కావ్యమును ముగించినాఁడు.

చంచలలోచనములతో క్షణక్షణము లీలాపద్మసంచాలన మొనర్చి తృష్ణాకృష్టభ్రమరమును నివారించుచుండెను.

వేఱొక దెసయందు దేవదారుద్రుమవేదికపై శార్దూల చర్మాసనమున ధూర్జటి భుజంగపాశబద్ధమైన జటాకలాపమును, గ్రంధియుక్తకృష్ణమృగచర్మమును ధరించి ధ్యానస్తిమితలోచనములతో నిస్తరంగసముద్రమువలె నాత్మనిరీక్షణ మొనర్చుకొను చుండెను.

అట్టి తావునం దకాలవసంతమున మదనుఁ డీ విసదృశులైన స్త్రీపురుషులమధ్య సమాగమసాధనకొఱకై యుద్యతుఁడై యుండెను.

కణ్వాశ్రమమునందును నిట్లే. వల్కలవసనయైన తాపస కన్య యెక్కడ? సాగరవేష్టితధరణీచక్రమున కధీశ్వరుఁడైన మహా రా జెక్కడ? దేశకాలపాత్రములను ముహూర్తకాలములో నిట్లవలీలగ విపర్యస్త మొనర్చెడి యా మీనకేతనుని శక్తి యెంతటిదో కాళిదాసు దానిని దర్శింపఁజేసినాఁడు.

కాని కవి యచ్చటనే యాగిపో లేదు. ఈ శక్తిసమ్ముఖముననే ఆయన తన కావ్యముయొక్క సమస్తసంపదను నిశ్శేష మొనర్చుకొన లేదు. ఆయన హఠాత్తుగ నెట్లీ జయసంవాదమును తెచ్చిపెట్టినాఁడో అట్లే అనన్యమును దుర్జయమునైన శక్తిద్వారమున పూర్ణతరమైన చరమసమాగమమును ఘటింపఁజేసి యప్పుడు తన కావ్యమును ముగించినాఁడు.

ములందు దేనినికూడ విస్మరించదో, ఏది ప్రియజనుని కేంద్రము నం దుంచి విశ్వపరిధిమధ్యమున స్వీయమంగళమాధుర్యమును వికీర్ణ మొనర్చునో, దాని ధ్రువత్వమునందు, దేవతలు గాని మానవులు గాని, ఎవ్వరు నాఘాతము కలుగఁజేయరు. ఆఘాత మొదవఁజేసినను నది దానివలన విచలితము కాదు. కాని యేది యతులతపోవనమున తపోభంగరూపమున, గృహస్థుయొక్క గృహాంగణమున సంసారధర్మమున కకస్మాత్పరాభవస్వరూపముగ నావిర్భూతమగునో యది ఝంఝువలె నితరుని నష్టపరచుటయే కాదు, స్వీయవినాశమును తానే మోసికొని తెచ్చును.

పర్యాప్తయౌవనపుంజమున నవనమితయైన యుమ సంచరించు పల్లవితమైన లతవలె వచ్చి గిరిశుని పదప్రాంతమున ప్రణమిల్లినది. ఆమె కర్ణమునుండి పల్లవమును, అలకలనుండి కర్ణికారమును విచ్యుతములై పడిపోయినవి. మందాకినీజలములందు స్ఫుటితములైన పద్మబీజములను సూర్యకిరణముల శుష్కమొనర్చి, స్వహస్తముతో గ్రుచ్చిన జపమాలను ఆమె తన తామ్రవర్ణకరపల్లవమునుండి శివహస్తమునందు సమర్పించెను. సమ్మోహనాస్త్రవిచలితచిత్తుఁడైన యోగి యొకమారు ఆమె బింబాధరమునందు తన త్రినేత్రములను వ్యాపృత మొనర్చెను. అప్పుడుమాశరీరము పులకాకులము నయనములు సాధ్వస పర్యస్తములు నైనవి. ఆమె ముఖము సాచీకృత మయ్యెను.

కాని భర్గుఁ డీ యపూర్వసౌందర్యమున నకస్మాత్తుగ నుదాభసమానమైన మాన్మథాహ్వానమును మన్నించలేదు. కామ

ములందు దేనినికూడ విస్మరించదో, ఏది ప్రియజనుని కేంద్రము నం దుంచి విశ్వపరిధిమధ్యమున స్వీయమంగళమాధుర్యమును వికీర్ణ మొనర్చునో, దాని ధ్రువత్వమునందు, దేవతలు గాని మానవులు గాని, ఎవ్వరు నాఘాతము కలుగఁజేయరు. ఆఘాత మొదవఁజేసినను నది దానివలన విచలితము కాదు. కాని యేది యతులతపోవనమున తపోభంగరూపమున, గృహస్థుయొక్క గృహాంగణమున సంసారధర్మమున కకస్మాత్పరాభవస్వరూపముగ నావిర్భూతమగునో యది ఝంఝువలె నితరుని నష్టపరచుటయే కాదు, స్వీయవినాశమును తానే మోసికొని తెచ్చును.

పర్యాప్తయౌవనపుంజమున నవనమితయైన యుమ సంచరించు పల్లవితమైన లతవలె వచ్చి గిరిశుని పదప్రాంతమున ప్రణమిల్లినది. ఆమె కర్ణమునుండి పల్లవమును, అలకలనుండి కర్ణికారమును విచ్యుతములై పడిపోయినవి. మందాకినీజలములందు స్ఫుటితములైన పద్మబీజములను సూర్యకిరణముల శుష్క మొనర్చి, స్వహస్తముతో గ్రుచ్చిన జపమాలను ఆమె తన తామ్రవర్ణకరపల్లవమునుండి శివహస్తమునందు సమర్పించెను. సమ్మోహనాస్త్రవిచలితచిత్తుఁడైన యోగి యొకమారు ఆమె బింబాధరమునందు తన త్రినేత్రములను వ్యాపృత మొనర్చెను. అప్పు డుమాశరీరము పులకాకులము నయనములు సాధ్వస పర్యస్తములు నైనవి. ఆమె ముఖము సాచీకృత మయ్యెను.

కాని భర్గుఁ డీ యపూర్వసౌందర్యమున నకస్మాత్తుగ నుద్భాసమానమైన మాన్మథాహ్వానమును మన్నించలేదు. కామ

కెట్లు? వేషభూషాలంకరణములతోనా? ఆ పరీక్ష వ్యర్థమై పోయినది.

'సమాధి మాస్థాయ తపోభి రాత్మనః' ఆమె తపస్సుచే స్వీయరూపము నవంధ్య మొనర్చికొన నెంచెను. ఈ పర్యాయము గౌరి తరుణార్కరక్తవసనమున శరీరమును మండిత మొనర్చు కొన లేదు. కర్ణమునందు చూతపల్లవమును, అలకలయందు నవ కర్ణికారమును ధరించలేదు. ఆమె కఠోరమైన మౌంజీమేఖలతో సంగమున బభ్రువల్కలమును బంధించుకొనెను. ధ్యానాసనమున నుపవిష్టయై దీర్ఘాపాంగమును కజ్జలశూన్య మొనర్చెను. వసంత సఖుఁడును, పంచశరుఁడునైన మదనుని సాహాయ్య మిచ్చుట లేదు. కఠినసమాధినే యామె ప్రేమకు సహాయముగ నొనర్చి కొనెను.

శకుంతలయు దివ్యాశ్రమమున మదనుని మాదకతాసం బంధమైన గ్లానిని దుఃఖతాపమునందు దగ్ధ మొనర్చి కల్యాణకర మైన తపస్వినీవేషమున సార్థకమైన ప్రేమకై ప్రతీక్షించుచుండెను.

వసంతకుసుమాభరణయైన గౌరి నొక క్షణములో ప్రత్యా ఖ్యాన మొనర్చిన త్రిలోచనుఁడు దివసమునందలి శశిరేఖవలె కర్శితయు, శ్లథలంబితపింగళజటాధారిణియు నైన తపస్విని ప్రేమాల సంశయరహితమైన సంపూర్ణహృదయముతో స్వయంసమర్పణ మొనర్చికొనెను. లావణ్యాపరాక్రాంతమైన యౌవనమును పరా కృత మొనర్చి, పార్వతియొక్క నిరాభరణమును, మనోమయియు నైన కాంతి, అమలమైన జ్యోతిర్లేఖవలె నుదితమైనది. ప్రార్థితుని

కెట్లు ? వేషభూషాలంకరణములతోనా ? ఆ పరీక్ష వ్యర్థమై పోయినది.

'సమాధి మాస్థాయ తపోభి రాత్మనః' ఆమె తపస్సుచే స్వీయరూపము నవంధ్య మొనర్చికొన నెంచెను. ఈ పర్యాయము గౌరి తరుణార్కరక్తవసనమున శరీరమును మండిత మొనర్చు కొన లేదు. కర్ణమునందు చూతపల్లవమును, అలకలయందు నవ కర్ణికారమును ధరించలేదు. ఆమె కఠోరమైన మౌంజీమేఖలతో నంగమున బభ్రువల్కలమును బంధించుకొనెను. ధ్యానాసనమున నుపవిష్టయై దీర్ఘాపాంగమును కజ్జలశూన్య మొనర్చెను. వసంత సఖుఁడును, పంచశరుఁడునైన మదనుని సాహాయ్య మిచ్చుట లేదు. కఠినసమాధినే యామె ప్రేమకు సహాయముగ నొనర్చి కొనెను.

శకుంతలయు దివ్యాశ్రమమున మదనుని మాదకతాసం బంధమైన గ్లానిని దుఃఖతాపమునందు దగ్ధ మొనర్చి కల్యాణకర మైన తపస్వినీవేషమున సార్థకమైన ప్రేమకై ప్రతీక్షించుచుండెను.

వసంతకుసుమాభరణయైన గౌరి నొక క్షణములో ప్రత్యా ఖ్యాన మొనర్చిన త్రిలోచనుఁడు దివసమునందలి శశిరేఖవలె కర్శితయు, శ్లథలంబితపింగళజటాధారిణియు నైన తపస్విని ప్రమోల సంశయరహితమైన సంపూర్ణహృదయముతో స్వయంసమర్పణ మొనర్చికొనెను. లావణ్యపరాక్రాంతమైన యౌవనమును పరా కృత మొనర్చి, పార్వతియొక్క నిరాభరణమును, మనోమయియు నైన కాంతి, అమలమైన జ్యోతిర్లేఖవలె నుదితమైనది. ప్రార్థితుని

బాహ్యసౌందర్యమునకు తావు లేదు. దాని కేఁక భూషణముల ప్రయోజన మేమున్నది? ప్రేమ, మంత్రబలమున నే మనస్సౌం దర్యమును సృష్టించునో దానిని బాహ్యసౌందర్యనియమమున విచారించుటయే కూడనిది. శివునివంటి తపస్వికి గౌరివంటి తరుణి బాహ్యసౌందర్యముయొక్క నియమము యుక్త రీతిని సంగతము కాఁజాలదు. శివుఁడు తానై ఛద్మవేషమున నీ విషయమును తపస్యారతయైన యుమ కెఱింగించియే యుండెను. ఉమ సమా ధాన మొసఁగినది.

"మమాత్ర భావై కరసం మన స్థ్సితమ్" అని.

నా మన స్సతనియందే భావై కరసమై యవస్థిత మైనది. ఈ రసము భావముయొక్క రసము. అందుచేత దీని యం దేఁక మాటలు సాగవు. మన స్సిచ్చట బహిర్విషయములను జయించి నది. అది స్వీయానందమును తానే సృష్టించుచున్నది. శంభుఁడును నొక దినమున బాహ్యసౌందర్యమును ప్రత్యాఖ్యాన మొనర్చి యుండెను. కాని ప్రేమదృష్టి, మంగళసృష్టి, ధర్మదృష్టి ద్వారా నే సౌందర్యమును దర్శించినదో యది తపస్యాకృశమును, నాభ రణహీనము నైనను, ఆయనను జయించినది. కారణ మేమన నా విజయమునం దాయనకు స్వీయమైన మనస్సే సహాకరించినది. మనస్సుయొక్క కర్తృత్వము దానియందు నష్టము కాలేదు.

ధర్మ మెప్పుడు తాపసతపస్వినుల సమాగమసాధన మొనర్చి నదో, అప్పుడు స్వర్గమర్త్యము లీ ప్రేమకు సాక్షులై సహాయ రూపమున నవతీర్ణములై నవి. ఈ ప్రేమాహ్వానము సప్తర్షి బృంద

బాహ్యసౌందర్యమునకు తావు లేదు. దాని కేఁక భూషణముల ప్రయోజన మేమున్నది? ప్రేమ, మంత్రబలమున నే మనస్సౌందర్యమును సృష్టించునో దానిని బాహ్యసౌందర్యనియమమున విచారించుటయే కూడనిది. శివునివంటి తపస్వికి గౌరివంటి తరుణి బాహ్యసౌందర్యముయొక్క నియమము యుక్త రీతిని సంగతము కాఁజాలదు. శివుఁడు తానై ఛద్మవేషమున నీ విషయమును తపస్యారతయైన యుమ కెఱింగించియే యుండెను. ఉమ సమాధాన మొసఁగినది.

"మమాత్ర భావైకరసం మన స్థ్సితమ్" అని.

నా మన స్సాతనియందే భావైకరసమై యవస్థిత మైనది. ఈ రసము భావముయొక్క రసము. అందుచేత దీని యం దేఁక మాటలు సాగవు. మన స్స్వచ్ఛట బహిర్విషయములను జయించినది. అది స్వీయానందమును తానే సృష్టించుచున్నది. శంభుఁడును నొక దినమున బాహ్యసౌందర్యమును ప్రత్యాఖ్యాన మొనర్చి యుండెను. కాని ప్రేమదృష్టి, మంగళసృష్టి, ధర్మదృష్టి ద్వారానే సౌందర్యమును దర్శించినదో యది తపస్యాకృశమును, నాభరణహీనము నైనను, ఆయనను జయించినది. కారణ మేమన నా విజయమునం దాయనకు స్వీయమైన మనస్సే సహకరించినది. మనస్సుయొక్క కర్తృత్వము దానియందు నష్టము కాలేదు.

ధర్మ మెప్పుడు తాపసతపస్వినుల సమాగమసాధన మొనర్చినదో, అప్పుడు స్వర్గమర్త్యము లీ ప్రేమకు సాక్షులై సహాయరూపమున నవతీర్ణములై నవి. ఈ ప్రేమాహ్వానము సప్తర్షి బృంద

శ్లో॥ తద్దర్శనా దభూత్ శమ్భో ర్భూయాన్ దారార్థ మాదరః ।
క్రియాణాం ఖలు ధర్మ్యాణాం సత్పత్న్యో మూలకారణమ్ ॥

'ఆమెను చూచిన శంభునికి దారగ్రహణముకొఱకత్యంతమైన యాదర మొదవెను. సత్పత్నియే సమస్తధర్మకార్యములకును మూలకారణము.'

ప్రతివ్రతయొక్క ముఖకాంతియందు ఏ గౌరవశ్రీ యంకితమైనదో యది నియతాచరితకల్యాణకర్మయొక్క స్థిరసౌందర్యము. శంభుని కల్పనానేత్రమునం దా సౌందర్య మెప్పు డరుంధతి సౌమ్యమూర్తినుండి ప్రతిఫలితమై నవవధూమూర్తియైన గౌరీలలాటమును స్పృశించినదో అప్పుడు శైలసుత పొందిన లావణ్యమును, అకాలవసంతసంబంధమైన సమస్తపుష్పసంభారముకూడ నామెకు నొసంగఁజాలక పోయెను.

వివాహదినమునందు గౌరి,-

శ్లో॥ సా మంగళస్నానవిశుద్ధగాత్రీ గృహీతప్రత్యుద్గమనీయవస్త్రా ।
నిర్వృత్తపర్జన్యజలాభిషేకా ప్రఫుల్లకాశా వసుధేవ రేజే ॥

గౌరి, మంగళస్నానమున నిర్మలగాత్రియై, ధవళవసనపరిధాన మొనర్చి నప్పుడు వర్షాజలాభిషేకావసానమున కాశసుమములతో ప్రఫుల్లమైన వసుంధరవలె ప్రకాశింపసాగెను. ఈ మంగళకాంతి, నిర్మలశోభ, వీనియం దేమి శ్రీ, ఏమి సంపూర్ణత! దీనియందు సమస్తక్రియలకు నవసానము, సమస్తాలంకరణములకు శేషపరిణతి. దీనియందు నింద్రసభ కెట్టి ప్రయాసమును లేదు, మదనుని మోహమున కెట్టి స్థానమును లేదు. వసంతుని యెట్టి

శ్లో॥ తద్దర్శనా దభూత్ శమ్భో ర్భూయాన్ దారార్థ మాదరః ।
క్రియాణాం ఖలు ధర్మ్యాణాం సత్పత్న్యో మూలకారణమ్ ॥

'ఆమెను చూచిన శంభునికి దారగ్రహణముకొఱ కత్యంతమైన యాదర మొదవెను. సత్పత్నియే సమస్తధర్మకార్యములకును మూలకారణము.'

ప్రతివ్రతయొక్క ముఖకాంతియందు ఏ గౌరవశ్రీ యంకితమైనదో యది నియతాచరితకల్యాణకర్మయొక్క స్థిరసౌందర్యము. శంభుని కల్పనానేత్రమునం దా సౌందర్య మెప్పు డరుంధతి సౌమ్యమూర్తినుండి ప్రతిఫలితమై నవవధూమూర్తియైన గౌరీలలాటమును స్పృశించినదో అప్పుడు శైలసుత పొందిన లావణ్యమును, అకాలవసంతసంబంధమైన సమస్తపుష్పసంభారముకూడ నామెకు నొసంగఁజాలక పోయెను.

వివాహదినమునందు గౌరి,—

శ్లో॥ సా మంగళస్నానవిశుద్ధగాత్రీ గృహీతప్రత్యుద్గమనీయవస్త్రా ।
నిర్వృత్తపర్జన్యజలాభిషేకా ప్రఫుల్లకాశా వసుధేవ రేజే ॥

గౌరి, మంగళస్నానమున నిర్మలగాత్రియై, ధవళవసనపరిధాన మొనర్చి నప్పుడు వర్షాజలాభిషేకావసానమున కాశసుమములతో ప్రఫుల్లమైన వసుంధరవలె ప్రకాశింపసాగెను. ఈ మంగళకాంతి, నిర్మలశోభ, వీనియం దేమి శ్రీ, ఏమి సంపూర్ణత! దీనియందు సమస్తక్రియలకు నవసానము, సమస్తాలంకరణములకు శేషపరిణతి. దీనియందు నింద్రసభ కెట్టి ప్రయాసమును లేదు, మదనుని మోహమున కెట్టి స్థానమును లేదు. వసంతుని యెట్టి

శాకుంతలమునందును ప్రథమాంకమున ప్రేయసితో దుష్యంతుని వ్యర్థప్రణయమును, శేషాంకమున భరతజననితో ఆయనకు సార్థకసమాగమమును కవి యంకిత మొనర్చెను.

ప్రథమాంకము చాంచల్యముచే, నౌజ్జ్వల్యముచే పూర్ణమైనది. దానియం దుద్వేలయౌవనయైన ఋషికన్య, కౌతుకోచ్ఛలితలైన సఖీద్వయము, నవపుష్పితమైన వనజ్యోత్స్న, సౌరభభ్రాంతమైన మూఢభ్రమరము, తర్వాంతరాళవర్తియైన ముగ్ధరాజు, తపోవనమునందలి యొక్క నిభృతప్రాంతము నాశ్రయించుకొని సౌందర్యమదమోదితమైన యొక యపురూపదృశ్యము నుద్ఘాటిత మొనర్చెను. ఈ ప్రమోదస్వర్గమునుండి దుష్యంతప్రేయసి అవమానమున నిర్వాసితయై పోయెను. కాని కల్యాణరూపిణి, భరత జనయిత్రి యే దివ్యతపోభూమియం దాశ్రయమును పొందెనో యచ్చటి దృశ్యము వేఱొకరూప మైనది. అచ్చట తాపసకన్య లాలవాలములందు జలసేచన మొనర్చుట లేదు. కృతకపుత్రుండైన మృగశిశువును నీవారముష్టిప్రదానము ద్వారా పాలన మొనర్చుట లేదు. లతాభగినిని స్నేహదృష్టితో నభిషిక్త మొనర్చుట లేదు. అచ్చట తరులతాపుష్పపల్లవముల సముదయచాంచల్యమున కొకానొక బాలకుఁ డధికారము వహించి కూర్చుండి యుండెను. సమస్తవనభూమియొక్క యంకము నతఁ డాక్రమించుకొనినాఁడు. అచ్చట సహకారశాఖలు మొగ్గ తొడుగునా లేదా, నవమాలికయందు పుష్పమంజరులు వికసించునా లేదా, యను విషయ మెవరి కంటను బడదు. స్నేహవ్యాకులలైన తపస్వినీ మాతలు దుర్వినీతబాలకునితో నస్థిరలై యుండిరి.

శాకుంతలమునందును ప్రథమాంకమున ప్రేయసితో దుష్యంతుని వ్యర్థప్రణయమును, శేషాంకమున భరతజననితో ఆయనకు సార్థకసమాగమమును కవి యంకిత మొనర్చెను.

ప్రథమాంకము చాంచల్యముచే, ఔజ్జ్వల్యముచే పూర్ణమైనది. దానియం దుద్వేలయౌవనయైన ఋషికన్య, కౌతుకోచ్ఛలితలైన సఖీద్వయము, నవపుష్పితయైన వనజ్యోత్స్న, సౌరభభ్రాంతమైన మూఢభ్రమరము, తర్వంతరావర్తియైన ముగ్ధరాజు, తపోవనమునందలి యొక్క నిభృతప్రాంతము నాశ్రయించుకొని సౌందర్యమదమోదితమైన యొక యపురూపదృశ్యము నుద్ఘాటిత మొనర్చెను. ఈ ప్రమోదస్వర్గమునుండి దుష్యంతప్రేయసి అవమానమున నిర్వాసితయై పోయెను. కాని కల్యాణరూపిణి, భరతజనయిత్రి యే దివ్యతపోభూమియం దాశ్రయమును పొందెనో యచ్చటి దృశ్యము వేఱొకరూప మైనది. అచ్చట తాపసకన్యలాలవాలములందు జలసేచన మొనర్చుట లేదు. కృతకపుత్రుండైన మృగశిశువును నీవారముష్టిప్రదానము ద్వారా పాలన మొనర్చుట లేదు. లతాభగినిని స్నేహదృష్టితో నభిషిక్త మొనర్చుట లేదు. అచ్చట తరులతాపుష్పపల్లవముల సముదయచాంచల్యమున కొకానొక బాలకుం డధికారము వహించి కూర్చుండి యుండెను. సమస్తవనభూమియొక్క యంకము నతం డాక్రమించుకొనినాఁడు. అచ్చట సహకారశాఖలు మొగ్గ తొడుగునా లేదా, నవమాలికయందు పుష్పమంజరులు వికసించునా లేదా, యను విషయ మెవరి కంటను బడదు. స్నేహవ్యాకులలైన తపస్వినీమాతలు దుర్వినీతబాలకునితో నస్థిరలై యుండిరి.

ప్రేమ లేని చోట నభావమునకు, దైన్యమునకు, కురూపమునకు నంత ముండదు. ప్రేమ లేని చోట నడుగడుగునను నపరాధమే. గౌరియొక్క ప్రేమ స్వీయసౌందర్యమునందు, సంపదయందు సన్యాసిని సుందరునిగ, నీశ్వరునిగ నొనర్చి దర్శించినది. శకుంతల ప్రేమయు నట్లే స్వీయమంగళదృష్టియందు దుష్యంతుని సమస్తాప రాధముల దూరీకృత మొనర్చి దర్శించెను. యువతీయువకుల మోహముగ్ధమైన ప్రేమయం దింత క్షమ యెక్కడ? భరతజనని పుత్రకు నెట్లు గర్భమున ధరించియుండెనో సహిష్ణుతామయ మైన క్షమనుకూడ నట్లే తపోవనమున నుపవిష్టయై స్వీయాంతర్య మునందు పరిపూర్ణ మొనర్చుకొనెను. బాలుఁడైన భరతుఁడు దుష్యంతుని చూపి యడిగినాఁడు.– 'తల్లీ! నన్ను పుత్రుఁ డను చున్న యీాయన యెవరు?' అని. శకుంతల సమాధాన మిచ్చినది: 'బిడ్డా! నీ భాగ్యము నడుగుము' అని. దీనియం దెట్టి యభి మానమును లేదు. దీని యర్థ మేమన, భాగ్యము ప్రసన్న మగుచో దీనికి సమాధానమును పొందుదువు! అని చెప్పి, రాజు యొక్క ప్రసన్నత నపేక్షించియుండెను. దుష్యంతుఁ డామెను ప్రత్యాఖ్యాన మొనర్చుట లేదని తెలిసినంతనే నిరభిమానిని యైన స్త్రీ విగళితచిత్తమున దుష్యంతచరణతలమున పుష్పాంజ లిగ సమర్పించెను. తన దురదృష్టము వినా మఱి యెవరి దే యప రాధము నామె చూడలేదు. ఆత్మాభిమానముతో నితరుని విశ్లే షించి చూచినచో నతని దోషము, నపరాధము పెద్దదై కను పట్టును. భావముద్వారా, ప్రేమద్వారా సంపూర్ణ మొనర్చి చూచినచో నది యంతయు నెచ్చటికో యదృశ్యమై పోవును.

ప్రేమ లేని చోట సభావమునకు, దైన్యమునకు, కురూపమునకు నంత ముండదు. ప్రేమ లేని చోట నడుగడుగునను నపరాధమే. గౌరియొక్క ప్రేమ స్వీయసౌందర్యమునందు, సంపదయందు సన్న్యాసిని సుందరునిగ, నీశ్వరునిగ నొనర్చి దర్శించినది. శకుంతల ప్రేమయు నట్లే స్వీయమంగళదృష్టియందు దుష్యంతుని సమస్తాప రాధముల దూరీకృత మొనర్చి దర్శించెను. యువతీయువకుల మోహముగ్ధమైన ప్రేమయం దింత క్షమ యెక్కడ? భరతజనని పుత్రకు నెట్లు గర్భమున ధరించియుండెనో సహిష్ణుతామయ మైన క్షమనుకూడ నట్లే తపోవనమున నుపవిష్టయై స్వీయాంతర్య మునందు పరిపూర్ణ మొనర్చుకొనెను. బాలుఁడైన భరతుఁడు దుష్యంతుని చూపి యడిగినాఁడు.– 'తల్లీ! నన్ను పుత్రుఁ డను చున్న యీాయన యెవరు?' అని. శకుంతల సమాధాన మిచ్చినది: 'బిడ్డా! నీ భాగ్యము నడుగుము' అని. దీనియం దెట్టి యభి మానమును లేదు. దీని యర్థ మేమన, భాగ్యము ప్రసన్న మగుచో దీనికి సమాధానమును పొందుదువు! అని చెప్పి, రాజు యొక్క ప్రసన్నత నపేక్షించియుండెను. దుష్యంతుఁ డామెను ప్రత్యాఖ్యాన మొనర్చుట లేదని తెలిసినంతనే నిరభిమానిని యైన స్త్రీ విగళితచిత్తమున దుష్యంతచరణతలమున పుష్పాంజ లిగ సమర్పించెను. తన దురదృష్టము వినా మఱె యెవరి దే యప రాధము నామె చూడలేదు. ఆత్మాభిమానముతో నితరుని విశ్లే షించి చూచినచో నతని దోషము, నపరాధము పెద్దదై కను పట్టును. భావముద్వారా, ప్రేమద్వారా సంపూర్ణ మొనర్చి చూచినచో నది యంతయు నెచ్చటికో యదృశ్యమై పోవును.

ఇరుగుపొరుగు మొదలైన వారలయందు విచిత్రసౌభాగ్యరూప మున వ్యాప్తము కానిచో నది సుందరమును కాదు, దానికి స్థాయిత్వమును లేదు.

ఒకవైపున గృహధర్మముయొక్క కల్యాణబంధనము, వేఱొకవైపున నిర్లిప్తమైన యాత్మబంధనమోచనము, నీ రెండును భారతవర్షమునందలి విశేషభావములు. ప్రపంచమునందు భారత వర్షము బహుజనులతో, ననేకసంబంధములలో వ్యాపృతమై యున్నది. ఎవ్వరి నది పరిత్యజింపఁజాలదు. తపస్సుయొక్క యాస నమునందు భారతవర్షము ఏకాకి. రెంటియందును సమన్వయ భావ మున్న దని, రెండిటి మధ్యను గమనాగమనమార్గము, ఆదానప్రదానసంపర్క మున్న దనియు కాళిదాసు తన శాకుంతల కుమారసంభవములందు స్పష్ట మొనర్చినాఁడు. ఆయన తపో వనమునందు సింహశాబకములు మానవశిశువులతో నెట్లు ఖేలన మొనర్చుచున్నవో యట్లే ఆయన కావ్యతపోవనమునందు యోగి యొక్క భావము, గృహస్థునియొక్క భావము సంశ్లిష్ట ములై యున్నవి. మన్మథుఁ డేతెంచి యీ సంబంధములను విచ్ఛిన్న మొనర్ప యత్నించియుండుటచే కవి యాతనిపై వజ్ర నిపాత మొనర్చి, తపస్సుద్వారా కల్యాణమయమైన గృహముతో ననాసక్తతపోవనముయొక్క పవిత్రసంబంధమును పునః స్థాపించి నాఁడు. ఋష్యాశ్రమకుడ్యములపై నాయన గృహస్థుల పట్టణము లను నిర్మించినాఁడు. స్త్రీపురుషసంబంధమును కాముని హఠా దాక్రమణమునుండి యుద్ధరించి తపఃపూతమై నిర్మలమైన యోగా

ఇరుగుపొరుగు మొదలైన వారలయందు విచిత్రసౌభాగ్యరూప మున వ్యాప్తము కానిచో నది సుందరమును కాదు, దానికి స్థాయిత్వమును లేదు.

ఒకవైపున గృహధర్మముయొక్క కల్యాణబంధనము, వేఱొకవైపున నిర్లిప్తమైన యాత్మబంధనమోచనము, నీ రెండును భారతవర్షమునందలి విశేషభావములు. ప్రపంచమునందు భారత వర్షము బహుజనులతో, ననేకసంబంధములలో వ్యాపృతమై యున్నది. ఎవ్వరి నది పరిత్యజింపఁజాలదు. తపస్సుయొక్క యాస నమునందు భారతవర్షము ఏకాకి. రెంటియందును సమన్వయ భావ మున్న దని, రెండిటి మధ్యను గమనాగమనమార్గము, ఆదానప్రదానసంపర్క మున్న దనియు కాళిదాసు తన శాకుంతల కుమారసంభవములందు స్పష్ట మొనర్చినాఁడు. ఆయన తపో వనమునందు సింహశాబకములు మానవశిశువులతో నెట్లు ఖేలన మొనర్చుచున్నవో యట్లే ఆయన కావ్యతపోవనమునందు యోగి యొక్క భావము, గృహస్థునియొక్క భావము సంశ్లిష్ట ములై యున్నవి. మన్మథుఁ డేతెంచి యీ సంబంధములను విచ్ఛిన్న మొనర్ప యత్నించియుండుటచే కవి యాతనిపై వజ్ర నిపాత మొనర్చి, తపస్సుద్వారా కల్యాణమయమైన గృహముతో ననాసక్తతపోవనముయొక్క పవిత్రసంబంధమును పునః స్థాపించి నాడు. ఋష్యాశ్రమకుడ్యములపై నాయన గృహస్థుల పట్టణము లను నిర్మించినాఁడు. స్త్రీపురుషసంబంధమును కాముని హఠా దాక్రమణమునుండి యుద్ధరించి తపఃపూతమై నిర్మలమైన యోగా

శాకుంతలము

ఆంగ్లకవి షేక్స్పియర్ రచించిన టెంపెస్ట్ నాటకముతో మహాకవి కాళిదాస విరచితమైన శాకుంతలమునకు గల సాదృశ్యము సహజముగనే మనస్సునకు తలుగును. వీనియందలి బాహ్యసాదృశ్యమును, ఆంతరమైన యనైక్యమును యనుశీలన మొనర్చి చూడఁదగి యున్నది.

నిర్జనప్రదేశమున లాలితయైన మిరాండాతో రాజకుమారుడైన ఫెర్డినాండ్ యొక్క ప్రణయము, తాపసకన్యయైన శకుంతలతో దుష్యంతుని ప్రణయమున కనురూపమైనది. ఘటనాస్థల సాదృశ్యముకూడ నున్నది. ఒక పక్షమున సముద్రవేష్టిత ద్వీపము, వేఱొక పక్షమున మహారణ్యమధ్యమందలి తపోవనము.

ఈ రీతిగ నీ రెండు ఆఖ్యానముల మూలమునందును యైక్యమును దర్శింతుము. కాని కావ్యరసాస్వాదమున విభిన్నములని చదివినంత మాత్రముననే మనస్సునకు స్ఫురించును. ఐరోపీయ కవికులగురువైన గోథే యొకే యొక్క గీతమునందు శకుంతలా నాటకమును సమాలోచన మొనర్చియుండెను. ఆయన కావ్యమును ఖండఖండములుగ విచ్ఛిన్న మొనర్చి యుండలేదు. ఆయన గీత మొకే దీపవర్తికయొక్క శిఖవలె నున్నది. కాని యది దీపశిఖవలెనే సమగ్ర శాకుంతలనాటకము నొకే ముహూర్తమున నుద్భాసిత మొనర్చి చూపించు నుపాయము. 'తరుణ

వత్సరమునందలి పుష్పమును, పరిణతవత్సరమునందలి ఫలమును నొక్కచో నెవరేని దర్శింప నెంచుచో, స్వర్గమర్త్యముల నొక్కచో దర్శింప నెంచినచో శాకుంతలనాటకమునందు మాత్రమే యది సాధ్య' మని ఆయన యొక్క వాక్యములో తెలియఁ జేసియుండెను.

అనేకు లీ మాటను కవియొక్క భావావేగముగ భావించి, లఘుభావమునఁ జూతురు. అతిస్థూలభావమున నట్టివారు గోథే మహాకవి యభిప్రాయమున శాకుంతల పరమోపాదేయ మని మాత్రమే భావింతురు. కాని యథార్థమున నంతియే కాదు. గోథే దృష్టియం దీ గీత మానందమున కత్యుక్తిమాత్రమే కాదు. ఇది రసజ్ఞుని యనుశీలనము. దీనియందు విశేష మున్నది. శకుంతలమునం దొకానొక గభీరమైన పరిణతికి సంబంధించిన భావమున్నదని కవి విశేషభావమునే తెల్పియున్నాఁడు. ఆ పరిణతి పూవునుండి ఫలమునకైన పరిణతి. మర్త్యమునుండి స్వర్గమునకైన పరిణతి. మేఘదూతమునందు పూర్వమేఘము, ఉత్తరమేఘము వలెనే- పూర్వమేఘమున విచిత్రసౌందర్యమున పర్యటించి, ఉత్తరమేఘమున నలకాపురియొక్క నిత్యసౌందర్యమునందుత్తీర్ణము కావలసియున్నట్లే, శాకుంతలమునం దొకటి పూర్వసమాగమమును, వేఱొకటి యుత్తరసమాగమమును నై యున్నవి. ప్రథమాంకనిష్ఠితమైన యా మర్త్యసంబంధియగు చంచలసౌందర్యమయవిచిత్ర పూర్వమిళనమునుండి స్వర్గతపోవనమునందలి శాశ్వతానందమయ ఉత్తరమిళనమునకైన యాత్రయే యభి

జ్ఞానశాకుంతల నాటకము. ఇది విశేషించి కేవల మెట్టి భావావతరణమును కాదు. ఎట్టి చారిత్రకవికాసమును కాదు. ఇది సమగ్రకావ్యము నొక లోకమునుండి వేఱొక లోకమునకు తీసికొనిపోవును. ప్రేమను స్వాభావసౌందర్యసీమనుండి కల్యాణమయ సౌందర్యముయొక్క అక్షయస్వర్గధామమునం దుత్తీర్ణ మొనర్చివేయును.

స్వర్గమర్త్యముల యీ సమ్మేళనమును, కాళిదా సత్యంత సహజముగ నిర్వహించినాఁడు. పుష్పము నాయన అతిస్వాభావికముగ ఫలములోనికిఁ బరిణమింపఁ జేసినాఁడు. మర్త్యసీమ నాయన యిట్టె స్వర్గధామముతో కలిపివేసినాఁడు. రెండిఁటిమధ్య నెట్టి వ్యవధానము నెవరి కన్నులకును పొడఁగట్టదు. ప్రథమాంకమున శకుంతలా దుష్యంతమునందు కవి మర్త్యలోకసంబంధియైన మృత్తికను గుప్తముగ నుంచలేదు. దానియందు వాసనాప్రభావ మెంతదూరము విద్యమానమో దానిని శకుంతలాదుష్యంతుల యుభయుల వ్యవహారమునందును కవి స్పష్టముగ ప్రదర్శించి యున్నాఁడు. యౌవనమత్తతయందలి హావభావలీలాచాంచల్యములు, పరమమైన లజ్జతో ప్రబలమగు నాత్మప్రకాశమునకైన సంగ్రామమునంతను కవి సువిదిత మొనర్చెను. ఇది శకుంతల సరళతకు నిదర్శనము. అనుకూలపరిస్థితులయం దీ భావావేశము యొక్క యాకస్మికావిర్భావముకొఱకు నామె మొదటినుండియు సిద్ధముగ లేదు. ఆమె తన్ను తాను నిగ్రహించుకొనుటకు, గోపన మొనర్చుకొనుటకు నుపాయమును పన్ని యుంచికొన

జ్ఞానశాకుంతల నాటకము. ఇది విశేషించి కేవల మెట్టి భావావతరణమును కాదు. ఎట్టి చారిత్రకవికాసమును కాదు. ఇది సమగ్రకావ్యము నొక లోకమునుండి వేఱొక లోకమునకు తీసికొనిపోవును. ప్రేమను స్వభావసౌందర్యసీమనుండి కల్యాణమయసౌందర్యముయొక్క అక్షయస్వర్గధామమునం దుత్తీర్ణ మొనర్చివేయును.

స్వర్గమర్త్యముల యీ సమ్మేళనమును, కాళిదాసత్యంత సహజముగ నిర్వహించినాఁడు. పుష్పము నాయన అతిస్వాభావికముగ ఫలములోనికిఁ బరిణమింపఁ జేసినాఁడు. మర్త్యసీమ నాయన యిట్టె స్వర్గధామముతో కలిపివేసినాఁడు. రెండిఁటిమధ్య నెట్టి వ్యవధానము నెవరి కన్నులకును పొడఁగట్టదు. ప్రథమాంకమున శకుంతలా దుష్యంతమునందు కవి మర్త్యలోకసంబంధియైన మృత్తికను గుప్తముగ నుంచలేదు. దానియందు వాసనాప్రభావ మెంతదూరము విద్యమానమో దానిని శకుంతలాదుష్యంతుల యుభయుల వ్యవహారమునందును కవి స్పష్టముగ ప్రదర్శించి యున్నాఁడు. యౌవనమత్తతయందలి హావభావలీలాచాంచల్యములు, పరమమైన లజ్జతో ప్రబలమగు నాత్మప్రకాశమునకైన సంగ్రామమునంతను కవి సువిదిత మొనర్చెను. ఇది శకుంతల సరళతకు నిదర్శనము. అనుకూలపరిస్థితులయం దీ భావావేశముయొక్క యాకస్మికావిర్భావముకొఱకు కామె మొదటినుండియు సిద్ధముగ లేదు. ఆమె తన్ను తాను నిగ్రహించుకొనుటకు, గోపన మొనర్చుకొనుటకు నుపాయమును పన్ని యుంచికొన

యుండెను. దాని నామె తెలిసికొనఁజాలకయే యుండెను. ఆమె యరణ్యమునందలి సరళమైన మృగివలె, నిర్ఝరజలధారవలె మలినతాసంసర్గమునందును నశ్రమముగనే నిర్మల మైనది.

కాళిదాసు తన యీ యాశ్రమపాలితయు, యుద్భిన్న యౌవనయునైన శకుంతలను సంశయవిరహితస్వభావపథమునందు వదలివేసెను. తుదిదాఁక నెచ్చటను నామె కాటంక మొదవించ లేదు. వేఱొక దెస నామె నప్రగల్భగను, దుఃఖశీలగను, నియమ చారిణినిగను, సతీధర్మములకు నిదర్శనరూపిణిగను నిలిపి వికసింపఁ జేసెను. ఒకవైపున తరులతాఫలపుష్పములవలె నామె యాత్మ విస్మృతస్వభావధర్మానుగత. వేఱొకవైపున నామె యంతరతర మైన నారీప్రకృతి సంయతము, సహిష్ణువును. ఆమె యేకాగ్రతపః పరాయణ. కల్యాణధర్మశాసనమున నేకాంతనియంత్రిత. కాళి దాసు అపురూపకౌశలమున తన నాయికను లీలాధైర్యముల యొక్కయు, స్వభావనియమములయొక్కయు, నదీసముద్రముల యొక్కయు మనోహరత్వముపై స్థాపించి చూపించినాడు. ఆమె తండ్రి ఋషి, తల్లి యప్సరస. వ్రతభంగమునం దామె జననము, తపోవనమున నామె పాలనము. తపోవనస్థానమున నిఁక స్వభా వము, తపస్సు, సౌందర్యము, సంయమము నేకత్ర మిళితమైనవి. అచ్చట సమాజముయొక్క కృత్రిమవిధానము లేదు, ఐనను ధర్మముయొక్క కఠోరనియమము విరాజమానమై యున్నది. గాంధర్వవివాహవిషయము నట్టిదే. దానియందు స్వభావము నందలి యుద్దామత యున్నది. ఐనను వివాహమునందలి సామా

యుండెను. దాని నామె తెలిసికొనఁజాలకయే యుండెను. ఆమె యరణ్యామునందలి సరళమైన మృగివలె, నిర్ఝరజలధారవలె మలినతాసంసర్గమునందును నశ్రమముగనే నిర్మల మైనది.

కాళిదాసు తన యీ యాశ్రమపాలితయు, యుద్భిన్న యౌవనయునైన శకుంతలను సంశయవిరహితస్వభావపథమునందు వదలివేసెను. తుదిదాఁక నెచ్చటను నామె కాటంక మొదవించ లేదు. వేఱొక డెస నామె నప్రగల్భగను, దుఃఖశీలగను, నియమ చారిణినిగను, సతీధర్మములకు నిదర్శనరూపిణిగను నిలిపి వికసింపఁ జేసెను. ఒకవైపున తరులతాఫలపుష్పములవలె నామె యాత్మ విస్మృతస్వభావధర్మానుగత. వేఱొకవైపున నామె యంతరతర మైన నారీప్రకృతి సంయతము, సహిష్ణువును. ఆమె యేకాగ్రతపః పరాయణ. కల్యాణధర్మశాసనమున నేకాంతనియంత్రిత. కాళి దాసు అపురూపకౌశలమున తన నాయికను లీలాధైర్యముల యొక్కయు, స్వభావనియమములయొక్కయు, నదీసముద్రముల యొక్కయు మనోహరత్వముపై స్థాపించి చూపించినాడు. ఆమె తండ్రి ఋషి, తల్లి యప్సరస. వ్రతభంగమునం దామె జననము, తపోవనమున నామె పాలనము. తపోవనస్థానమున నీక స్వభా వము, తపస్సు, సౌందర్యము, సంయమము నేకత్ర మిళితమైనవి. అచ్చట సమాజముయొక్క కృత్రిమవిధానము లేదు, ఐనను ధర్మముయొక్క కఠోరనియమము విరాజమానమై యున్నది. గాంధర్వవివాహవిషయము నట్టిదే. దానియందు స్వభావము నందలి యుద్దామత యున్నది. ఐనను వివాహమునందలి సామా

మొదవియుండెడిది. అప్పు డామె సరళత యజ్ఞతకు నామాంత రమై, యామెను స్త్రీరూప ఋష్యశృంగునిగ నొనర్పజాలి యుండె డిది. వస్తుతః శకుంతలయొక్క సరళత స్వాభావగతము, మిరాండా సరళత బహిర్ఘటనాసంబంధి. ఉభయులమధ్య గల యవస్థాప్రభే దముననే యిది సంగతమైనది. మిరాండా యందువలె శకుంతల యందలి సరళత యజ్ఞానముద్వారా నలుదెసలందును పరిరక్షి తము కాదు. శకుంతల యౌవనము సద్యోవికసిత మైనది. కౌతు కాన్వితలైన సఖీమణు లా సంబంధమున నామె నజ్ఞాతయౌవ ననుగ నుండనీయ లేదు. దీనిని మనము ప్రథమాంకముననే చూడ జాలుదుము. ఆమె లజ్జించుటను గూడ నేర్చికొనెను. కాని యిది యంతయు బహిర్విషయము. ఆమె సరళత గభీరతరము, ఆమె పవిత్రత తలస్పర్శి. బాహిరమైన యెట్టి యభిజ్ఞతయు నామెను స్పృశింపఁజాలక పోయెను. కవి యీ విషయమును తుదిదాఁక చూపించినాఁడు. శకుంతలా సరళత యాభ్యంతరము. ఆమె ప్రపంచమునం దేమియు తెలియనిది కాదు. కారణ మేమన తపో వనము సమాజమునకు పూర్తిగ బహిర్వర్తి కాదు. తపోవనము నందును గృహధర్మము పాలింపఁబడెడిది. బహిస్సంబంధమున శకుంతల యనభిజ్ఞయే కాని యజ్ఞ కాదు. కాని యామె యంత రమునందు విశ్వాసముయొక్క సింహాసనము ప్రతిష్ఠితము. ఆ విశ్వాసనిష్ఠాసంబంధమైన సరళత యామెను క్షణకాలముకొఱకు చ్యుత నొనర్చెను, కాని చిరకాలముకొఱకు నుద్ధరించెను. దారు ణతమమైన విశ్వాసఘాతుకతయొక్క యాఘాతమునందు సైత

మొదవియుండెడిది. అప్పు డామె సరళత యజ్ఞతకు నాభ్యంత రమై, యామెను స్త్రీరూప ఋష్యశృంగునిగ నొనర్పజాలి యుండె డిది. వస్తుతః శకుంతలయొక్క సరళత స్వాభావగతము, మిరాండా సరళత బహిర్ఘటనాసంబంధి. ఉభయులమధ్య గల యవస్థాప్రభే దమునసే యిది సంగతమైనది. మిరాండా యందువలె శకుంతల యందలి సరళత యజ్ఞానముద్వారా నలుదెసలందును పరిరక్షి తము కాదు. శకుంతల యౌవనము సద్యోవికసిత మైనది. కౌతు కాన్వితలైన సఖీమణు లాసంబంధమున నామె నజ్ఞాతయౌవ ననుగ నుండనీయ లేదు. దీనిని మనము ప్రథమాంకముననే చూడ జాలుదుము. ఆమె లజ్జించుటను గూడ నేర్చికొనెను. కాని యిది యంతయు బహిర్విషయము. ఆమె సరళత గభీరతరము, ఆమె పవిత్రత తలస్పర్శి. బాహిరమైన యెట్టి యభిజ్ఞతయు నామెను స్పృశింపఁజాలక పోయెను. కవి యీ విషయమును తుదిదాఁక చూపించినాఁడు. శకుంతలా సరళత యాభ్యంతరము. ఆమె ప్రపంచమునం దేమియు తెలియనిది కాదు. కారణ మేమన తపో వనము సమాజమునకు పూర్తిగ బహిర్వర్తి కాదు. తపోవనము నందును గృహధర్మము పాలింపఁబడెడిది. బహిస్సంబంధమున శకుంతల యనభిజ్ఞయే కాని యజ్ఞ కాదు. కాని యామె యంత రమునందు విశ్వాసముయొక్క సింహాసనము ప్రతిష్ఠితము. ఆ విశ్వాసనిష్ఠాసంబంధమైన సరళత యామెను క్షణకాలముకొఱకు చ్యుత నొనర్చెను, కాని చిరకాలముకొఱకు నుద్ధరించెను. దారు ణతమమైన విశ్వాసఘాతుకతయొక్క యాఘాతమునందు సైత

డాలోనుండి చూడలేము. ఈ ద్వీపము కేవలము కావ్యమునందలి యాఖ్యానసంబంధముగనే యావశ్యకము, కథాసంబంధముగ నంత యావశ్యకము కాదు.

శకుంతల విషయమున నిట్లు చెప్పఁజాలము. శకుంతల తపోవనమున కంగీభూతమై యున్నది. తపోవనమును దూరమున నుంచినచో కేవలము నాటకమునందలి యాఖ్యానభాగము మాత్రమే కాదు, స్వయముగ శకుంతలయే యసంపూర్ణ యగును. శకుంతల మిరాండావలె స్వతంత్ర కాదు. ఆమె తన పరిసరములతో నేకాత్మ్యభావమున సంశ్లిష్టమైనది. ఆమె మధురచరిత్ర మరణ్యచ్ఛాయయందును, మాధవీలతాపుష్పమంజరులలోను వ్యాప్తమై వికసనముఁ జెందినది. పశుపక్షుల యకృత్రిమసౌహార్దముతో ఘనిష్ఠభావమున నాకృష్టమైనది. కాళిదాసు తన నాటకమునందు వర్ణించిన బహిఃప్రకృతి నచ్చటనే పడవేసి యుంచలేదు. దానిని శకుంతలాచరిత్రమునం దున్మేషిత మొనర్చెను. శకుంతలను కావ్యగత పరివేష్టనమునుండి బయటికి తీసుకొనివచ్చుట యసంభవమైన విషయము.

ఫెర్డినాండ్‌తో ప్రణయవ్యాపారమునందే మిరాండా యొక్క ప్రధానపరిచయము. ఇఁక తుపానులో నౌకాభంగమున హతభాగ్యులైన వారికొఱకు వ్యాకులతఁ జెందుటయందామె వ్యథితహృదయముయొక్క కారుణ్యము ప్రకటమైనది. శకుంతలా పరిచయ మింకను నెక్కువ వ్యాపకమైనది. దుష్యంతుఁడు కనఁబడకుండినను నామె మాధుర్యము విచిత్రభావమున ప్రకాశితమై

కన్నులకు గట్టెడిదే. ఆమె హృదయలతిక చేతనాచేతనముల నన్నిం టిని స్నేహాలలితమైన వేష్టనమునందు సుందరముగ నొనర్చి బంధించినది. ఆమె తపోవనతరుసమూహామునకు జలసేచన మొనర్చుట పితృనిర్దేశమునసనే కాదు. వానియం దామెకు సోదర స్నేహము గలదు. ఆమె నవకుసుమయౌవన యగు వనజ్యోత్స్నను స్నిగ్ధదృష్టితో తన కోమలహృదయమున నెలకొల్పుకొనెను. శకుంతల తపోవనమును వీడి పతిగృహమున కేగునప్పు డడుగడుగు నను నామె యాకర్షణమే, అడుగడుగునను నామె వేదనయే. వనముతో మానవవిశ్లేష మింతటి కరుణాజనకమైన విషయము కాగల దనునది జగత్తునందలి సమస్తసాహిత్యమునం దొక్క యభిజ్ఞానశాకుంతలమునందలి చతుర్థాంకమునందే కన్పట్టును. ఈ నాటకమునందు స్వభావధర్మనియమముల కెట్టి కలయిక యొద వినదో, మనుష్యునకుని ప్రకృతికిని యట్టి కలయికయే యొదవినది. విసదృశమునం దిట్టి యైక్యము భారతవర్షమునందు కాక నితర దేశములం దెచ్చటను సంభవింపని దని తోఁచును.

టెంపెస్ట్ నందు బహిఃప్రకృతి 'ఏరియల్'నందు మానవా కారమును ధరించినది. కాని అప్పటికిని మానవుని యాత్మీయత నుండి దూరమునసనే నిలిచిపోయినది. మానవునితో నతనికి యని చ్ఛాపూర్వకమైన భృత్యునియొక్క సంబంధము. అతడు స్వతం త్రుఁడు కాగోరును. కాని మానవ శక్తి ద్వారా పీడితుఁడును, ఆబద్ధుఁడునునై దాసునివలె పనిచేయును. అతని హృదయము నందు స్నేహము లేదు. కన్నులం దశ్రులు లేవు. మిరాండా

యొక్క నారీహృదయము సైతమాతని యెడ స్నేహమును విస్తరింపఁజేయ లేదు. ద్వీపమును వీడి వెడలు నప్పుడు 'ప్రాస్పెరో' 'మిరాండా' లతో ఏరియల్‌నకు స్నిగ్ధమైన వియోగసంభాషణ జరుగలేదు. టెంపెస్ట్‌నందు పీడనము, శాసనము, దమనము; శాకుంతలమునందు ప్రీతి, శాంతి, సద్భావము నున్నవి. టెంపెస్ట్ నందు ప్రకృతి మానవాకారమును ధరించికూడ అతనితో హృదయసంబంధమున ఆబద్ధము కాలేదు. శాకుంతలమునందు చెట్టుచేమలు పశుపక్ష్యాదులు నాత్మభావమును రక్షించుకొని కూడ మానవునితో మధురమైన యాత్మీయభావమున మిళితమై పోయినవి.

శాకుంతలమునం దారంభముననే, ధనుర్బాణధారియైన రాజు నుద్దేశించి 'భో! భో! రాజన్! ఆశ్రమమృగోఽయం న హంతవ్యో న హంతవ్యః' అను కరుణాజనకమైన నిషేధ ముత్థితమైనప్పుడే కావ్యమున నొక మూలస్వరము ధ్వనితమై యొసఁగినది. ఈ నిషేధ మాశ్రమమృగముతో పాటు తాపసకన్యయైన శకుంతలనుకూడ కరుణాచ్ఛాదనమున నావృత మొనర్చుచున్నది. ఋషి యనుచున్నాఁడు.

శ్లో॥ నఖలు నఖలు బాణ స్సన్నిపాత్యోఽయ మస్మిన్ ।
మృదుని మృగశరీరే పుష్పరాశా వివాగ్నిః ।
క్వ బత! హరిణకానాం జీవితం చాతిలోలమ్ ।
క్వ చ! నిశితనిపాతా వజ్రిసారా శ్శరాస్తే॥

ఈ మాట శకుంతలయెడలను వర్తించును. శకుంతలయెడలను రాజుయొక్క ప్రణయశరనిక్షేపము దారుణము. ప్రణయవ్యాపారమునందు రాజు పరిపాకము నొందినవాఁడును, కఠినుఁడును. ఎంత కఠినుఁడో యన్యత్ర దానికి వివరణ మున్నది. ఇక నీ యాశ్రమపాలితమైన బాలికయొక్క యనభిజ్ఞతయు, సరళతయు నతిసుకుమారమును, సకరుణమును. కాతరవాక్యమునందు మృగ మెట్లు రక్షణీయమైనదో శకుంతలయు నట్లే రక్షణీయ– 'ద్వా అపి ఆరణ్యకౌ.'

మృగము నుద్దేశించిన యీ కరుణవాక్యముయొక్క ప్రతిధ్వని విలీనమైనదో లేదో అంతలోనే వల్కలవసనమైన తాపసకన్య సఖులతో నాలవాలమున జలపూరణ మొనర్చుటయందు నియుక్తయై కనుపట్టును. తరుసోదరలతాసోదరీమణులం దామె ప్రత్యాహ్నికస్నేహమయమైన సేవాకర్మయందు ప్రవృత్త. కేవలము వల్కలవసనమునందే కాదు, భావభంగిమమందును, శకుంతల తరులతలయం దొక్కతెవలె తోఁచును. అందుకే దుష్యంతుఁడనినాఁడు:

శ్లో॥ అధరః కిసలయరాగః కోమలవిటపానుకారిణౌ బాహూ ।
కుసుమ మివ లోభనీయం యౌవన మంగేషు సన్నద్ధమ్ ॥

నాటకారంభమునందే శాంతిసౌందర్యసంవలితమైన యొకానొక సంపూర్ణజీవనము, నిభృతపుష్పపల్లవముల మధ్య ప్రాత్యాహ్నికాశ్రమధర్మము, అతిథిసేవ, సఖీస్నేహము, విశ్వవాత్సల్యములను గ్రహించి, మన సమ్ముఖమున కన్నులకుఁ గట్టిన

ట్లగుపడును. అది యెంత యఖండమో, ఎంత యానందకరమో గాని యాఘాత మొదవుచో నిట్టె పగిలిపోవు నేమో యను శంక మనకు కలిగితీరును. దుష్యంతుని, యుద్యతబాహుద్వయ ముతో ప్రతిరోధించి చెప్పుట కిచ్ఛ జనించును. 'బాణము వేయ కుము, వేయకుము! ఈ పరిపూర్ణసౌందర్యమును భంగించకుము!'

చూచుచుండగనే శకుంతలాదుష్యంతుల ప్రణయము ప్రగాఢమైపోవును. ప్రథమాంకమునందు తుదిభాగమున నప్పుడు నేపథ్యమున నకస్మాత్తుగ నార్తారావ మగును.

'భో భో స్తపస్వినసన్నిహితా స్తపోవనసత్త్వరక్షాయై భవత ప్రత్యాసన్నః కిల మృగయావిహారీ పార్థివో దుష్యంతః.'

ఇది సమస్త తపోవనభూమియొక్క యాక్రందనము. ఆ తపోవనప్రాణులందు శకుంతలయు నొకతె. కాని ఆమె నెవరును రక్షింపఁజాలక పోయిరి.

ఆ తపోవనమునుండి శకుంతల వెడలిపోవుచున్నప్పుడు కణ్వుఁ డెలుగెత్తి యనినాఁడు.- భోభోః సన్నిహితా స్తరవః.

శ్లో॥ పాతుం నః ప్రథమం వ్యవస్యతి జలం యుష్మా ష్వపీతేషు యా
నాదత్తే ప్రియమండనాపి భవతాం స్నేహేన యా పల్లవమ్
ఆద్యే వః కుసుమప్రసూతిసమయే యస్యా భవత్యుత్సవః
సేయం యాతి శకుంతలా పతిగృహం సర్వై రనుజ్ఞాయతాం ॥

చేతనాచేతనము లన్నింటితో నింతటి యంతరంగాత్మీయత, యింత ప్రీతి, యింత కల్యాణమయబంధనము !

శకుంతల యనినది,– 'హలా ప్రియంవదే! నన్వార్యపుత్ర దర్శనోత్సుకాయా అప్యాశ్రమం పరిత్యజంత్యా దుఃఖేన మే చరణౌ పురతః ప్రవర్తేతే!

ప్రియంవద చెప్పినది:'నీవే కేవలము తపోవనవిరహాకాతరవు కావు, నీ యాసన్నవియోగమున తపోవనమునకును నట్టిదేయైన దశ!'

శ్లో॥ 'ఉద్గళితదర్భకబళా మృగాః పరిత్యక్తనర్తనా మయూరాః ।
అపసృతపాండుపత్రా ముంచన్త్యశ్రూణీవ లతాః॥

శకుంతల కణ్వునితో ననును. 'తాత! ఈ కుటీరప్రాంత చారిణి, గర్భమంథరయైన మృగవధువు నిర్విఘ్నముగ ప్రసవించి నప్పు డా ప్రియవార్తను నివేదించుటకు నావద్ద కెవరినైన పంపుము.'

'ఏషా ఉటజపర్యంతచారిణీ గర్భమంథరా మృగవధూ ర్యదానఘప్రసవా భవతి తదా ఏకమపి ప్రియనివేదయితారం విసర్జయిష్యథ!'

కణ్వు డనినాఁడు– 'వత్సే!

శ్లో॥ 'యస్య త్వయా వ్రణవిరోపణ మింగుదీనాం
తైలం న్యషిచ్యత ముఖే కుశసూచివిద్ధే ।
శ్యామాకముష్టిపరివర్ధితకో జహాతి
సోఽయం న పుత్రకృతకః పదవీం మృగస్తే ॥

శకుంతల మృగముతో ననును. 'ఓసీ బిడ్డా! సహవాస పరిత్యాగినినైన నన్ను ఇంకను ఏల యనుసరించెదవు? ప్రసవించి

నీ తల్లి చనిపోయి నప్పటినుండి నేనే నిన్ను పెంచి పెద్దఁజేసితిని. ఇప్పు డిఁక నేను వెళ్ళిపోవుచున్నాను. నిన్ను జనకులు చూచెదరు. నీవు వెనుకకు మరలుము.'

ఈ రీతిగ సమస్తతరులతామృగవిహంగములయొద్దనుండి సెలవు తీసుకొని యేడ్చుచు నేడ్చుచు శకుంతల తపోవనమును విడిచిపెట్టెను. లతతో పూవున కెట్టి సంబంధమో, తపోవనముతో శకుంతల కట్టి సంబంధము.

అభిజ్ఞానశాకుంతలమునందు, అనసూయాప్రియంవద లెట్లో, కణ్వుఁ డెట్లో, దుష్యంతుఁ డెట్లో, తపోవనప్రకృతియు నట్లే యొకానొక విశేషమైన పాత్రమై విలసిల్లినది. ఈ మూక ప్రకృతి కే నాటకమునందును నింత ప్రధానమైన, యావశ్యకమైన స్థాన మీయఁజాలు టనునది సంస్కృతసాహిత్యమునందు వినా వే ఱెచ్చటను కనుపించదు. ప్రకృతిని మనుష్యునిగా నొనర్చి వైచి, దాని ముఖమున సంభాషణను నిలిపి, రూపకము రచితము కావచ్చును. కాని ప్రకృతిని ప్రకృతిగానే యుంచి దాని నింత సజీవముగ నింత ప్రత్యక్షముగ నింత వ్యాపకముగ నింత యాంతరంగికముగ నొనర్చి మించుట, దానిద్వారా నాటకమునం దింత కార్యసాధన యొనర్చికొనుట, యన్యత్ర నెచ్చటను చూడలేదు. ఎచ్చట బహిఃప్రకృతిని దూర మొనర్చి శత్రువునిగ భావించునో, ఎచ్చట మానవుఁడు తన చుట్టును కుడ్యమును నిర్మించుకొని జగత్తునందు సర్వత్ర కేవలము వ్యవధానమును రచించుచుండునో యచ్చటి సాహిత్యమునం దీరూపమైన సృష్టి యసంభవము.

నీ తల్లి చనిపోయి నప్పటినుండి నేనే నిన్ను పెంచి పెద్దఁజేసితిని. ఇప్పు డిఁక నేను వెళ్ళిపోవుచున్నాను. నిన్ను జనకులు చూచెదరు. నీవు వెనుకకు మరలుము.'

ఈ రీతిగ సమస్తతరులతామృగవిహంగములయొద్దనుండి సెలవు తీసుకొని యేడ్చుచు నేడ్చుచు శకుంతల తపోవనమును విడిచిపెట్టెను. లతతో పూవున కెట్టి సంబంధమో, తపోవనముతో శకుంతల కట్టి సంబంధము.

అభిజ్ఞానశాకుంతలమునందు, అనసూయాప్రియంవద లెట్లో, కణ్వుఁ డెట్లో, దుష్యంతుఁ డెట్లో, తపోవనప్రకృతియు నట్లే యొకానొక విశేషమైన పాత్రమై విలసిల్లినది. ఈ మూక ప్రకృతి కే నాటకమునందును నింత ప్రధానమైన, యావశ్యకమైన స్థాన మీయఁజాలు టనునది సంస్కృతసాహిత్యమునందు వినా వే తెచ్చటను కనుపించదు. ప్రకృతిని మనుష్యునిగా నొనర్చి వైచి, దాని ముఖమున సంభాషణను నిలిపి, రూపకము రచితము కావచ్చును. కాని ప్రకృతిని ప్రకృతిగానే-యుంచి దాని నింత సజీవముగ నింత ప్రత్యక్షముగ నింత వ్యాపకముగ నింత యాంతరంగికముగ నొనర్చి మించుట, దానిద్వారా నాటకమునం దింత కార్యసాధన యొనర్చికొనుట, యన్యత్ర నెచ్చటను చూడలేదు. ఎచ్చట బహిఃప్రకృతిని దూర మొనర్చి శత్రువునిగ భావించునో, ఎచ్చట మానవుఁడు తన చుట్టును కుడ్యమును నిర్మించుకొని జగత్తునందు సర్వత్ర కేవలము వ్యవధానమును రచించుచుండునో యచ్చటి సాహిత్యమునం దీరూపమైన సృష్టి యసంభవము.

విషము మిగిలియే యుండెను. ఎవని కేది ప్రాప్తసంపత్తియో వాఁడు దానినే పొందెను. కాని సంపల్లాభ మీఁక బాహ్యలాభమే కద! అది వైషయికప్రవృత్తులకు లక్ష్యము కావచ్చును, కావ్యము నకుమాత్ర మది చరమపరిణామము కాదు.

టెంపెస్ట్ నాటకముయొక్క నామమువలెనే విషయము నట్టిద. మానవునికి ప్రకృతికిని విరోధము, మానవునికి మానవునికిని విరోధము. ఆ విరోధమునకు మూలమునందు క్షమతాలాభమున కైన ప్రయాసము. దీనికి మొదలుచివరలందుకూడ విక్షోభమే!

మానవుని దుర్దమప్రవృత్తి యిట్టి తుపానులను లేవఁదీయు చుండును. శాసనదమనపీడనములద్వారా నీ సకలప్రవృత్తులను హింస్రపశువునువలె సంయత మొనర్చి యుంచవలయును. కాని యీ రూపమైన బలముతో బలమును త్రోసియుంచుట కేవలము సామయికమైన పద్ధతిని కార్యమును చక్కఁబెట్టుకొనుట కైన ప్రణాళికమాత్రమే యగును. మన యాధ్యాత్మిక ప్రకృతి దీని నే పరిమాణమునను స్వీకరింపఁజాలదు. సౌందర్యముద్వారా, ప్రేమద్వారా, మంగళముద్వారా పాపము పూర్తిగ లోపలినుండి విలుప్తమై విలీనమైపోవును. ఇదియే మన యాధ్యాత్మికప్రకృతి యొక్క యాకాంక్ష. ప్రపంచమునందు దీనికి సహస్రమైన యవరోధములు, వ్యతిక్రమము లుండినను దీనియందు మానవుని కంతరతరమైన లక్ష్య మొకఁ డున్నది. సాహిత్య మా లక్ష్యసాధన యొక్క నిగూఢప్రకాశమును వ్యక్త మొనర్చుచుండును. అది ప్రేయమును సుందరముగను, శ్రేయమును ప్రియముగను, పుణ్యా

విషము మిగిలియే యుండెను. ఎవని కేది ప్రాప్తసంపత్తియో వాఁడు దానినే పొందెను. కాని సంపల్లాభ మింక బాహ్యాలాభమే కద! అది వైషయికప్రవృత్తులకు లక్ష్యము కావచ్చును, కావ్యము నకుమాత్ర మది చరమపరిణామము కాదు.

టెంపెస్ట్ నాటకముయొక్క నామమువలెనే విషయము నట్టిద. మానవునికి ప్రకృతికిని విరోధము, మానవునికి మానవునికిని విరోధము. ఆ విరోధమునకు మూలమునందు క్షమతాలాభమున కైన ప్రయాసము. దీనికి మొదలుచివరలందుకూడ విక్షోభమే!

మానవుని దుర్దమప్రవృత్తి యిట్టి తుపానులను లేవఁదీయు చుండును. శాసనదమనపీడనములద్వారా నీ సకలప్రవృత్తులను హింస్రపశువునువలె సంయత మొనర్చి యుంచవలయును. కాని యీ రూపమైన బలముతో బలమును త్రోసియుంచుట కేవలము సామయికమైన పద్ధతిని కార్యమును చక్కఁబెట్టుకొనుట కైన ప్రణాళికమాత్రమే యగును. మన యాధ్యాత్మిక ప్రకృతి దీని నే పరిమాణమునను స్వీకరింపఁజాలదు. సౌందర్యముద్వారా, ప్రేమద్వారా, మంగళముద్వారా పాపము పూర్తిగ లోపలినుండి విలుప్తమై విలీనమైపోవును. ఇదియే మన యాధ్యాత్మికప్రకృతి యొక్క యాకాంక్ష. ప్రపంచమునందు దీనికి సహస్రమైన యవరోధములు, వ్యతిక్రమము లుండినను దీనియందు మానవుని కంతరతరమైన లక్ష్య మొకఁ డున్నది. సాహిత్య మా లక్ష్యసాధన యొక్క నిగూఢప్రకాశమును వ్యక్త మొనర్చుచుండును. అది ప్రేయమును సుందరముగను, శ్రేయమును ప్రియముగను, పుణ్యా

కాని కాళిదాసా యావరణయం దుంచిన చిన్ని ఛిద్రమున పాపముయొక్క యాభాసమును మనము దర్శింపఁగలము. పంచమాంకమునందు శకుంతలాప్రత్యాఖ్యానము, ఆ యంక ప్రారంభమునందే కవి, రాజుయొక్క ప్రణయరంగభూమియందు యవనికను, ఒక్కపరి యించుక యపసరించి చూపించెను. రాజప్రేయసియైన హంసపదిక నేపథ్యమునందు సంగీతశాలలో కూర్చుండి స్వేచ్ఛగా గాన మొనర్చుచుండెను.

శ్లో॥ అభినవమధులోలుప స్త్వం తథా పరిచుంబ్య చూతమంజరీమ్।
కమలవసతిమాత్రనిర్వృతో మధుకర విస్మృతో౽స్యేనాం కథమ్ ॥

రాజాంతఃపురమునుండి వ్యథితహృదయోద్గతమైన యీ యశ్రుసిక్తగానము మన మనస్సుల కెంతో యాఘాతము నిచ్చును. ఏలయన, అంతకు కొంచెముపూర్వమే శకుంతలతో దుష్యంతునిదైన ప్రేమలీల మన మనస్సుపై నధికారము వహించియున్నది. దీనికిఁ బూర్వాంకమునందే శకుంతల ఋషివృద్ధుఁడైన కణ్వుని యాశీర్వాదమును, యరణ్యానియొక్క మంగళాచరణమును గ్రహించి స్నిగ్ధమైన కరుణతో, పవిత్రమైన మధురభావములతో పతిగృహమునకు యాత్ర సల్పెను. ఆమెయొక్క ప్రేమసంబంధియైన గృహచిత్రము మన యాశాపటమునం దంకితమైయుండెను. పరవర్తి యంకమునందే యా చిత్రమున కళంక మేర్పడును.

'ఈ గానముయొక్క యక్షరార్థమును తెలిసికొంటివా?' యని విదూషకుఁడు రాజు నడిగి నప్పుడు, ఆయన యించుక

కాని కాళిదాసా యావరణయం దుంచిన చిన్ని ఛిద్రమున పాపముయొక్క యాభాసమును మనము దర్శింపఁగలము. పంచమాంకమునందు శకుంతలాప్రత్యాఖ్యానము, ఆ యంక ప్రారంభమునందే కవి, రాజుయొక్క ప్రణయరంగభూమియందు యవనికను, ఒక్కపరి యించుక యపసరించి చూపించెను. రాజప్రేయసియైన హంసపదిక నేపథ్యమునందు సంగీతశాలలో కూర్చుండి స్వేచ్ఛగా గాన మొనర్చుచుండెను.

శ్లో॥ అభినవమధులోలుప స్త్వం తథా పరిచుంబ్య చూతమంజరీమ్।
కమలవసతిమాత్రనిర్వృతో మధుకర విస్మృతో౽స్యేనాం
కథమ్ ॥

రాజాంతఃపురమునుండి వ్యథితహృదయోద్గతమైన యీ యశ్రుసిక్తగానము మన మనస్సుల కెంతో యాఘాతము నిచ్చును. ఏలయన, అంతకు కొంచెముపూర్వమే శకుంతలతో దుష్యంతునిదైన ప్రేమలీల మన మనస్సుపై నధికారము వహించియున్నది. దీనికిఁ బూర్వాంకమునందే శకుంతల ఋషివృద్ధుఁడైన కణ్వుని యాశీర్వాదమును, యరణ్యానియొక్క మంగళాచరణమును గ్రహించి స్నిగ్ధమైన కరుణతో, పవిత్రమైన మధురభావములతో పతిగృహమునకు యాత్ర సల్పెను. ఆమెయొక్క ప్రేమసంబంధియైన గృహచిత్రము మన యాశాపటమునం దంకితమైయుండెను. పరవర్తియంకమునందే యా చిత్రమున కళంక మేర్పడును.

'ఈ గానముయొక్క యక్షరార్థమును తెలిసికొంటివా?' యని విదూషకుఁడు రాజు నడిగి నప్పుడు, ఆయన యించుక

లము, మిళనమార్గము సహజము కాదు' అని మనము గ్రహించి నప్పుడు, మన యీ వనమునందలి సౌందర్యస్వప్నము భగ్నమై పోవు నన్నమైనది. ఋషిశిష్యుడు శార్ఙ్గరవుడు రాజభవనమునఁ బ్రవేశించి 'అగ్నివేష్టితగృహమునందు వచ్చిపడినట్లున్నాము' అని చెప్పగా, శారద్వతుఁడు 'నూనె పూసికొనిన వానినిఁ జూచిన సుస్నాతునికిని, అశుచినిఁ జూచిన శుచికిని, నిద్రితునిఁ జూచిన జాగ్రత్తయందున్న వ్యక్తికిని, బద్ధునిఁ జూచిన స్వాధీనపురుషునికిని నెట్టి భావము మనస్సునందు వొడమునో, యీ విషయలంపటు లను జూచిన నా మనస్సునం దదియే భావము తోఁచుచున్నది' యనినాడు-- ఒకానొక ప్రత్యేకమైన సంపూర్ణస్వేచ్ఛాలోకమున వచ్చిపడితి మని ఋషికుమారులు సహజముగనే తెలిసికొనఁ జాలిరి. పంచమాంకప్రారంభమునందు కవి యనేకయాభాసముల మూలమున మనకు శకుంతలాప్రత్యాఖ్యానవిషయ మాకస్మికా ఘాత మీయకుండునట్లు మనలను సిద్ధముచేసి యుంచెను.

ప్రత్యాఖ్యాన మకస్మాత్తుగ వజ్రపాతమువలె శకుంతల మస్తకముపై విఱిగిపడి నప్పు డీ తపోవనదుహిత విశ్వసించిన హస్తమునుండి బాణాహతమైన హరిణివలె విస్మయముతో, భయముతో, వేదనతో విహ్వలమై, వ్యాకులనేత్రములతో చూచుచుండెను. తపోవనపుష్పరాశిపై నగ్ని వచ్చిపడినది. శకుం తల యంతరమునను బాహిరమునను ఛాయలో సౌందర్యములో నాచ్ఛన్న మొనర్చిన యే యొకానొక తపోవనము లక్ష్యమునను, అలక్ష్యమునను విరాజిల్లుచుండెనో, యీ వజ్రాఘాతమున నది

లము, నిశ్శనమార్గము సహజము కాదు' అని మనము గ్రహించి నప్పుడు, మన యీ వనమునందలి సౌందర్యస్వప్నము భగ్నమై పోవు నన్నట్లైనది. ఋషిశిష్యుడు శార్ఙ్గరవుడు రాజభవనమునఁ బ్రవేశించి 'అగ్ని వేష్టితగృహమునందు వచ్చిపడినట్లున్నాము' అని చెప్పగా, శారద్వతుఁడు 'నూనె పూసికొనిన వానినిఁ జూచిన సుస్నాతునికిని, అశుచినిఁ జూచిన శుచికిని, నిద్రితునిఁ జూచిన జాగ్రత్తయందున్న వ్యక్తికిని, బద్ధునిఁ జూచిన స్వాధీనపురుషునికిని నెట్టి భావము మనస్సునందు వొడమునో, యీ విషయలంపటు లను జూచిన నా మనస్సునం దదియే భావము తోఁచుచున్నది' యనినాడు-- ఒకానొక ప్రత్యేకమైన సంపూర్ణస్వేచ్ఛాలోకమున వచ్చిపడితి మని ఋషికుమారులు సహజముగనే తెలిసికొనఁ జాలిరి. పంచమాంకప్రారంభమునందు కవి యనేకయాభాసముల మూలమున మనకు శకుంతలాప్రత్యాఖ్యానవిషయ మాకస్మికాఘాత మీయకుండునట్లు మనలను సిద్ధముచేసి యుంచెను.

ప్రత్యాఖ్యాన మకస్మాత్తుగ వజ్రపాతమువలె శకుంతల మస్తకముపై విఱిగిపడి నప్పు డీ తపోవనదుహిత విశ్వసించిన హస్తమునుండి బాణాహతమైన హరిణివలె విస్మయముతో, భయముతో, వేదనతో విహ్వలమై, వ్యాకులనేత్రములతో చూచుచుండెను. తపోవనపుష్పరాశిపై నగ్ని వచ్చిపడినది. శకుంతల యంతరమునను బాహిరమునను ఛాయలో సౌందర్యములో నాచ్ఛన్న మొనర్చిన యే యొకానొక తపోవనము లక్ష్యమునను, అలక్ష్యమునను విరాజిల్లుచుండెనో, యీ వజ్రాఘాతమున నది

శకుంతల యిఁక లేదు. ఇప్పు డిఁక విశ్వముతో నామెకుఁగల పరి చయము పరివర్తిత మైపోయినది. ఇప్పు నామె నామె పురాతన సంబంధమునందు స్థాపించినచో నసమంజసమైన యుత్కటనిష్ఠుర భావమునఁ బ్రకాశిత మయ్యెడిది. ఇప్పు డీ దుఃఖిని కామె దుఃఖై కాంతికతయే యావశ్యకము. సఖీవిహీనమైన నూతనతపోవన మున కాళిదాసు శకుంతలావిరహదుఃఖమునకు ప్రత్యక్షావతరణ మొనర్చలేదు. కవి నీరవముగ నుండి శకుంతలయొక్క నలుదెసల యందలి నీరవతను, శూన్యతను మన చిత్తములందు ఘనీభూత మొనర్చి యొసఁగెను. కవి యొకవేళ శకుంతలను కణ్వాశ్రమము నకు తీసుకొనిపోయి యిట్లు నీరవముగ నుండిపోయినను నా యాశ్రమ మశ్రుజలపూర్ణ మయ్యెడిది. అచ్చటి తరులతాక్రంద నము, సఖీజనవిలాపము, తామై మన యంతరమునందు ధ్వనితమై యుండెడివి. కాని యపరిచితుఁడైన మారీచుని తపోవనమునందు సమస్తమును మనకు స్తబ్ధము, నీరవము. కేవలము విశ్వవిరహిత మైన శకుంతలయొక్క నియమసంయతధైర్యగంభీరమైన యపరి మేయదుఃఖము మన మనోనేత్రసమ్ముఖమున ధ్యానాసనమున విరాజమానమై యున్నది. ఈ ధ్యానమగ్నమైన దుఃఖము సమ్ము ఖమున కవి యేకాకిగ నిలిచి తన యధరోష్ఠముపై తర్జనీనిక్షేప మొనర్చుకొనెను. ఆ నిషేధసంకేతమున సమస్తప్రశ్నలకును మౌనమే సమాధానముగ సమస్తవిశ్వమును దూరముగ నపస రించియుంచెను.

శకుంతల యిఁక లేదు. ఇప్పు డీఁక విశ్వముతో నామెకుఁగల పరి
చయము పరివర్తిత మైపోయినది. ఇప్పు నామె నామె పురాతన
సంబంధమునందు స్థాపించినచో నసమంజసమైన యుత్కటనిష్ఠుర
భావమునఁ బ్రకాశిత మయ్యెడిది. ఇప్పు డీ దుఃఖని కామె దుఃఖై
కాంతికతయే యావశ్యకము. సఖీవిహీనమైన నూతనతపోవన
మున కాళిదాసు శకుంతలావిరహదుఃఖమునకు ప్రత్యక్షావతరణ
మొనర్పలేదు. కవి నీరవముగ నుండి శకుంతలయొక్క నలుదెసల
యందలి నీరవతను, శూన్యతను మన చిత్తములందు ఘనీభూత
మొనర్చి యొసఁగెను. కవి యొకవేళ శకుంతలను కణ్వాశ్రమము
నకు తీసుకొనిపోయి యిట్లు నీరవముగ నుండిపోయినను నా
యాశ్రమ మశ్రుజలపూర్ణ మయ్యెడిది. అచ్చటి తరులతాక్రంద
నము, సఖీజనవిలాపము, తామై మన యంతరమునందు ధ్వనితమై
యుండెడివి. కాని యపరిచితుఁడైన మారీచుని తపోవనమునందు
సమస్తమును మనకు స్తబ్ధము, నీరవము. కేవలము విశ్వవిరహిత
మైన శకుంతలయొక్క నియమసంయతధైర్యగంభీరమైన యపరి
మేయదుఃఖము మన మనోనేత్రసమ్ముఖమున ధ్యానాసనమున
విరాజమానమై యున్నది. ఈ ధ్యానమగ్నమైన దుఃఖము సమ్ము
ఖమున కవి యేకాకిగ నిలిచి తన యధరోష్ఠముపై తర్జనీనిక్షేప
మొనర్చుకొనెను. ఆ నిషేధసంకేతమున సమస్త ప్రశ్నలకును
మౌనమే సమాధానముగ సమస్తవిశ్వమును దూరముగ నపస
రించియుంచెను.

శకుంతలసౌభాగ్యవశముననే దుష్యంతుఁడు నిష్ఠురమైన కఠోరతతో నామెను పరిహరించియుండెను. తనపై తనదే యైన యీ నిష్ఠురప్రత్యభిఘాతమునందే దుష్యంతుని శకుంతలాసంబంధమున నచేతనుఁడుగ నుండనీయ లేదు. అహరహము పరమవేదనాకరమైన యుత్తాపమునందు శకుంతల యాయన విగళితహృదయముతో మిశ్రితము కాఁజొచ్చెను. ఆయన బహిరంతరముల నోతప్రోతముగ నొనర్చెను. ఇట్టి యభిజ్ఞత రాజు జీవితమునం దెన్నఁడును ఒదవలేదు. ఆయన యథార్థమైన ప్రేమ కుపాయమును, అవసరమును పొందనే లేదు. కనుకనే రాజీ సంబంధమున హతభాగ్యుఁడు. ఆయన యిచ్ఛ యనాయాసముగనే నెరవేరును. కనుకనే సాధనయొక్క ధన మాయనయం దాయత్తమై యుండలేదు. ఈ మారు విధాత కఠినమైన దుఃఖమునకు గుఱిచేసి రాజును ప్రకృతప్రేమ కధికారిగ నొనర్చెను. ఇప్పటినుండి యాతని నాగరికవృత్తి పూర్తిగ కట్టువడినది.

ఈ రీతిగ కాళిదాసు పాపమును హృదయాంతరాళము నుండి స్త్రీయానలమునందే దగ్ధ మొనర్చెను. వెలుపలనుండి దానిని బూదితో కప్పియుంచ లేదు. సమస్తమైన యమంగళములను నిశ్శేషముగ నగ్నిసాత్కృతి యొనర్చివైచి తదుపరి నాటకమును ముగించినాఁడు. పాఠకుని చిత్త మొకానొక సంశయహీనమైన పరిపూర్ణపరిణతియందు శాంతిలాభము నొందినది. బయటనుండి యకస్మాత్తుగ బీజము పడి విషవృక్షము జన్మించినచో, లోనుండి దానిని నిర్మూలన మొనర్చనిచో దాని యుచ్ఛేదమే కాదు. కాళి

శకుంతలసౌభాగ్యవశముననే దుష్యంతుఁడు నిష్ఠురమైన కఠోరతతో నాఘము పరిహరించియుండెను. తనపై తనదే యైన యా నిష్ఠురప్రత్యభిఘాతమునందే దుష్యంతుని శకుంతలాసంబంధ మున నచేతనుఁడుగ నుండనీయ లేదు. అహరహము పరమవేదనా కరమైన యుత్తాపమునందు శకుంతల యాయన విగళితహృదయ ముతో మిశ్రితము కాఁజొచ్చెను. ఆయన బహిరంతరముల నోత ప్రోతముగ నొనర్చెను. ఇట్టి యభిజ్ఞత రాజు జీవితమునం దెన్నఁ డును ఒదవలేదు. ఆయన యథార్థమైన ప్రేమ కుపాయమును, అవసరమును పొందనే లేదు. కనుకనే రాజే సంబంధమున హత భాగ్యుఁడు. ఆయన యిచ్ఛ యనాయాసముగనే నెరవేరును. కనుకనే సాధనయొక్క ధన మాయనయం దాయత్తమై యుండ లేదు. ఈ మారు విధాత కఠినమైన దుఃఖమునకు గుఱిచేసి రాజును ప్రకృతప్రేమ కధికారిగ నొనర్చెను. ఇప్పటినుండి యాతని నాగరికవృత్తి పూర్తిగ కట్టువడినది.

ఈ రీతిగ కాళిదాసు పాపమును హృదయాంతరాళము నుండి స్త్రీయానలమునందే దగ్ధమొనర్చెను. వెలుపలనుండి దానిని బూదితో కప్పియుంచ లేదు. సమస్తమైన యమంగళములను నిశ్శేషముగ నగ్నిసాత్కృతి యొనర్చివైచి తదుపరి నాటకమును ముగించినాఁడు. పాఠకుని చిత్త మొకానొక సంశయహీనమైన పరిపూర్ణపరిణతియందు శాంతిలాభము నొందినది. బయటనుండి యకస్మాత్తుగ బీజము పడి విషవృక్షము జన్మించినచో, లోనుండి దానిని నిర్మూలన మొనర్చనిచో దాని యుచ్ఛేదమే కాదు. కాళి

శించినది. సౌందర్యము కీటదష్టపుష్పమువలె విశీర్ణమై ప్రస్తమై పడిపోయినది. అటుపై లజ్జ, సంశయము, దుఃఖము, విచ్ఛేదము, అనుతాపము. శకుంతల నొక స్వర్గచ్యుతి [Paradize lost], మరియు [Paradize Regained] స్వర్గప్రాప్తియు నని చెప్ప నగును.

ప్రథమస్వర్గ మెంతో మృదువును నరక్షితమును. అది సుందరమును, సంపూర్ణమును. నిజమే. కాని పద్మపత్రమునందలి శిశిరబిందువువలె నది సద్యఃపాతి. ఈ సంకీర్ణసంపూర్ణతయొక్క సౌకుమార్యమునుండి ముక్తిని పొందుటయే మేలు. ఇది శాశ్వత మైనది కాదు. దీనియందు మనకు సర్వాంగీణమైన తృప్తి లేదు. అపరాధము మత్తగజమువలె నరుదెంచి యచ్చటి పద్మపత్రవేష్ట నమును విచ్ఛిన్న మొనర్చివేసినది. ఆలోడనవిక్షోభమున చిత్తము నంతను కలఁచివైచినది. సహజస్వర్గ మీ తీరున సహజముగనే నశించిపోయినది. మిగిలిన దిఁక సాధనాస్వర్గము. అనుతాపము ద్వారా, తపస్సుద్వారా, నా స్వర్గము జయింపబడి నప్పు డిఁక నెట్టి శంకయు మిగులలేదు. ఈ స్వర్గము శాశ్వతము.

మానవజీవన మిట్టిద. శిశు వే సరళమైన స్వర్గమునం దుం డునో యది సుందరమైనది, సంపూర్ణమైనది, కాని అల్పమైనది. మధ్యవయస్సునందలి సమస్తవిక్షేపమును విక్షోభమును సమస్తాప రాధములయొక్క యాఘాతమును, అనుతాపవహ్నియు, జీవిత మునందు పూర్ణవికాసము విషయమున నావశ్యకములు. శైశవ మునందలి శాంతియందుండి బయటపడి ప్రపంచమునందలి విరోధ

శించినది. సౌందర్యము కీటదష్టపుష్పమువలె విశీర్ణమై స్రస్తమై పడిపోయినది. అటుపై లజ్జ, సంశయము, దుఃఖము, విచ్ఛేదము, అనుతాపము. శకుంతల నొక స్వర్గచ్యుతి [Paradize lost], మరియు [Paradize Regained] స్వర్గప్రాప్తియు నని చెప్ప నగును.

ప్రథమస్వర్గ మెంతో మృదువును నరక్షితమును. అది సుందరమును, సంపూర్ణమును. నిజమే. కాని పద్మపత్రమునందలి శిశిరబిందువువలె నది సద్యఃపాతి. ఈ సంకీర్ణసంపూర్ణతయొక్క సౌకుమార్యమునుండి ముక్తిని పొందుటయే మేలు. ఇది శాశ్వత మైనది కాదు. దీనియందు మనకు సర్వాంగీణమైన తృప్తి లేదు. అపరాధము మత్తగజమువలె నరుదెంచి యచ్చటి పద్మపత్రవేష్ట నమును విచ్ఛిన్న మొనర్చివేసినది. ఆలోడనవిక్షోభమున చిత్తము నంతను కలఁచివైచినది. సహజస్వర్గ మీ తీరున సహజముగనే నశించిపోయినది. మిగిలిన దిఁక సాధనాస్వర్గము. అనుతాపము ద్వారా, తపస్సుద్వారా, నా స్వర్గము జయింపబడి నప్పు డిఁక నెట్టి శంకయు మిగులలేదు. ఈ స్వర్గము శాశ్వతము.

మానవజీవన మిట్టిది. శిశు వే సరళమైన స్వర్గమునం దుం డునో యది సుందరమైనది, సంపూర్ణమైనది, కాని అల్పమైనది. మధ్యవయస్సునందలి సమస్తవిక్షేపమును విక్షోభమును సమస్తాప రాధములయొక్క యాఘాతమును, అనుతాపవహ్నియు, జీవిత మునందు పూర్ణవికాసము విషయమున నావశ్యకములు. శైశవ మునందలి శాంతియందుండి బయటపడి ప్రపంచమునందలి విరోధ

అం దెక్కువ భావ మాభాసేంగితములయందు వ్యక్తమైనది. కాళిదా సెచ్చటను నీ రాశిని వెలుపరచలేదు. అన్యకవు లెచ్చట లేఖనిని పరుగెత్తించు నవసరము నన్వేషింతురో కాళిదా సచ్చట తన లేఖనిని సంయత మొనర్చెను. దుష్యంతుఁడు తపోవనము నుండి రాజధానికి తిరిగి వెళ్ళి శకుంతలనుగూర్చి విచారింపకయే యుండిపోయెను. ఈ సందర్భమున విలాపపరితాపము లెంతగనో జరిగియుండెడివి. కాని శకుంతలముఖమున కవి యొక్క మాట నైన నుంచలేదు. కేవలము దుర్వాసుని యాతిథ్యమునందైన యనవధానమును లక్షించి యా హతభాగి స్థితిని మనము యథా సంభవముగ నవగత మొనర్చుకొనఁగలము. శకుంతలయెడల కణ్వునికిఁగల యనన్యస్నేహము ప్రస్థానకాలమున నెంతటి సకరుణ గాంభీర్యసంయమములతో, నెంత తక్కువమాటలలో వ్యక్తమైనది! అనసూయాప్రియంవదల సఖీవిశ్లేషణసంబంధమైన వేదన క్షణక్షణ మొకటిరెండు మాటలలో బంధనము నతిక్రమించు యత్న మొనర్చి, వెంటనే తిరిగి యంతరముననే నిరస్తమైపోవు చున్నవి. ప్రత్యాఖ్యానదృశ్యమునందు, భయము, లజ్జ, అభి మానము, అనునయము, భర్త్సన, విలాపము నన్నియు నున్నవి. కాని యెంత యల్పమైన సంభాషణయం దిమిడిపోయినవి! ఏ శకుంతల సుఖసమయమునందు సరళమైన యసంశయస్థితిలో తన్నుతాను త్యాగ మొనర్చుకొనెనో, దుఃఖసమయమునందు దారుణావమానకరపరిస్థితులందు, ఆ శకుంతలయే తన హృదయ వృత్తికిఁ జెందిన యప్రగల్భమర్యాద నింతటి యాశ్చర్యకరమైన

అం తెక్కువ భావ మాభాసేంగితములయందు వ్యక్త మైనది. కాళిదా సెచ్చటను నీ రాణిని వేఱుపరచలేదు. అన్యకవు లెచ్చట లేఖనిని పరుగెత్తించు నవసరము నన్వేషింతురో కాళిదా సచ్చట తన లేఖనిని సంయత మొనర్చెను. దుష్యంతుఁడు తపోవనము నుండి రాజధానికి తిరిగి వెళ్ళి శకుంతలనుగూర్చి విచారింపకయే యుండిపోయెను. ఈ సందర్భమున విలాపపరితాపము లెంతగనో జరిగియుండెడివి. కాని శకుంతలముఖమున కవి యొక్క మాట నైన నుంచలేదు. కేవలము దుర్వాసుని యాతిథ్యమునందైన యనవధానమును లక్షించి యా హతభాగి స్థితిని మనము యథా సంభవముగ నవగత మొనర్చుకొనఁగలము. శకుంతలయెడల కణ్వునికిఁగల యనన్యస్నేహము ప్రస్థానకాలమున నెంతటి సకరుణ గాంభీర్యసంయమములతో, నెంత తక్కువమాటలలో వ్యక్త మైనది ! అనసూయాప్రియంవదల సఖీవిశ్లేషణసంబంధమైన వేదన క్షణక్షణ మొకటిరెండు మాటలలో బంధనము నతిక్రమించు యత్న మొనర్చి, వెంటనే తిరిగి యంతరముననే నిరస్తమైపోవు చున్నవి. ప్రత్యాఖ్యానదృశ్యమునందు, భయము, లజ్జ, అభి మానము, అనునయము, భర్త్సన, విలాపము నన్నియు నున్నవి. కాని యెంత యల్పమైన సంభాషణయం దిమిడిపోయినవి ! ఏ శకుంతల సుఖసమయమునందు సరళమైన యసంశయస్థితిలో తన్ను తాను త్యాగ మొనర్చుకొనెనో, దుఃఖసమయమునందు దారుణావమానకరపరిస్థితులందు, ఆ శకుంతలయే తన హృదయ వృత్తికిఁ జెందిన యప్రగల్భమర్యాద నింతటి యాశ్చర్యకరమైన

యొక్క, కావ్యకాననముయొక్క యీ మూర్తిమంతమైన విఘ్నమును శాపబంధమున సంయత మొనర్చెను. దీనిద్వారా, ఆయన తన పద్మవనమునందలి పంకము నాలోడిత మొనర్చుట కవకాశ మీయలేదు.

ఐరోపీయ కవి యగుచో నిచ్చట ప్రాపంచికసత్యమునకు నకలుగ నొనర్చియుండును. ప్రపంచమునం దెట్లో నాటకమునం దట్లే ఘటింపఁజేసి యుండును. శాపము లేక యలౌకికవ్యాపారము ద్వారా నించుకయు నావృత మొనర్చెడువాఁడు కాఁడు. కేవలము వారిపై నధికారము ప్రపంచమునకే యున్నట్లును, కావ్యమున కట్టి దేమియు లేనట్లును వ్యవహరించువాఁడు. కాళిదాసు ప్రపంచమునకు కావ్యమునకంటె నెక్కువ గౌరవ మీయలేదు. సర్వత్ర నేది ఘటించుచుండునో దాని ననుకరించియే తీరవలయు నను పత్రము నాయన యెరికిని వ్రాసి యీయ లేదు. కాని కావ్యశాసనమును కవి మన్నించియే తీరవలయును. కావ్యము నందలి ప్రత్యేకసంఘటనను సమస్తమైన కావ్యముతో నాయన సుసంలగ్న మొనర్పవలసియే యున్నది. ఆయన సత్యముయొక్క యాభ్యంతరికమూర్తి నక్షుణ్ణముగ నుంచి, బాహ్యమూర్తిని తన కావ్యసౌందర్యముతో సంగత మొనర్చెను. ఆయన యను తాపమును, తపస్సును సముజ్జ్వల మొనర్చి ప్రదర్శించెను. కాని పాపమును తిరస్కరణిద్వార నించుక ప్రచ్ఛన్నముగ నుంచెను. శకుంతలానాటక మారంభమునుండి యంతమువఱకును శాంతి సౌందర్యసంయమములద్వారా పరివేష్టితము. ఇట్లు కానిచో నది

విపర్యస్తమై పోయెడిది. ప్రపంచానుకరణము సమగ్రరూపమున నుండెడిది కాని కావ్యలక్ష్మికి కఠోరాఘాత మొదవెడిది. కాళిదాస మహాకవియొక్క కరుణానిపుణమైన లేఖనిద్వారా నట్టి దెన్నటికి సంభవింపదు.

కవి యీ తీరున బాహ్యమునందలి శాంతిసౌందర్యముల నెచ్చటను నతిమాత్రముగ క్షుబ్ధ మొనర్పక తన కావ్యమునందలి యాభ్యంతరికశక్తిని నిస్తబ్ధతయందు సర్వదా క్రియాన్వితమును సరళము నొనర్చియుంచెను. ఇంత యెందుకు? ఆయన తపోవనము నందలి బహిఃప్రకృతియు సర్వత్ర నాంతరకార్యములందే వ్యస్తమైయుండెను. ఒక్కొప్పుడది శకుంతల యౌవనలీలయందు తన లీలామాధుర్యము నర్పణ చేసికొనెను, ఒక్కొక్కప్పుడు మంగళాశీర్వాదములతో తన కల్యాణమర్మరమును మిశ్రిత మొనర్చెను, ఒక్కొక్కప్పుడు విచ్ఛేదకాలీనమైన వ్యాకులతతో తన మూకస్వస్తివాక్యములతో జడీభూత మొనర్చెను. అపూర్వమంత్రబలమున శకుంతలాచరిత్రమునం దొకానొక పవిత్రమైన నిర్మలతను, ఒకానొక స్నిగ్ధమాధుర్యరశ్మిని, నియతము వికీర్ణ మొనర్చియుంచెను. ఈ శకుంతలానాటకమునందు కావలసినంత నిస్తబ్ధత యున్నది. కాని అందఱికంటెను నిస్తబ్ధభావమున కవియొక్క తపోవన మీ కావ్యమునందు పని చేసినది. ఆ పని టెంపెస్ట్ నందలి 'ఏరియల్' వలె న్యాయశాసనబద్ధమైన దాసత్వమునకుం జెందిన బాహ్యవ్యవహారము కాదు; అది సౌందర్య వ్యవహారము,

ఆత్మీయవ్యవహారము, అభ్యంతరమునకుఁ జెందిన నిగూఢ వ్యాపారము.

టెంపెస్టునందు శక్తి, శాకుంతలమునందు శాంతి. టెంపెస్టునందు బలము ద్వారా జయము, శాకుంతలమునందు మంగళముద్వారా సిద్ధి. టెంపెస్టునం దర్ధమార్గమున ఛేదము, శాకుంతలమునందు సంపూర్ణతయం దవసానము. టెంపెస్టులో మిరాండా సరళమాధుర్యమున నిర్మితము, కాని యీ సరళతయొక్క ప్రతిష్ఠ యజ్ఞతానభిజ్ఞతలపై ప్రతిష్ఠితము. శకుంతల సరళత, అపరాధమునందు, దుఃఖమునందు, ధైర్యమునందు, క్షమయందు, పరిపక్వమును, గంభీరమును, స్థాయియు నై యున్నది. గోథే యొక్క సమాలోచనము ననుసరించి తిరిగి చెప్పుచున్నాను. శాకుంతలమునందు ఆరంభమునందలి తరుణసౌందర్యము మంగళాన్వితమైన పరిణతియందు సాఫల్యము నొంది, మర్త్యమును స్వర్గముతో సమ్మిళిత మొనర్చివేసినది.

కాదంబరీ చిత్రము

ప్రాచీనభారతవర్షమునం దనేకవిషయములలో నసామాన్యత యుండెడి దనుటలో సందేహము లేదు. ఇతరదేశములందు సభ్యతాసృష్టి నగరములనుండి జరిగినది. మన దేశమునం దర ణ్యములనుండి జరిగినది. వసనభూషణసౌందర్యముల గౌరవము సర్వత్ర యున్నది. కాని వివసననిర్భూషణభిక్షాచరణములయొక్క గౌరవము కేవలము భారతవర్షసంబంధి మాత్రమే. ఇతరదేశము లందు ధర్మవిశ్వాసము శాస్త్రాధీనము. ఆహారవిహారాచారములు స్వాధీనములు. భారతవర్షము విశ్వాసమునందు బంధనరహితము. ఆహారవిహారాచారములందు సర్వవిధముల శాస్త్రానుగతము. సాధారణమానవప్రకృతినుండి భారతవర్షీయమైన ప్రకృతి పలు విషయములందు స్వతంత్రమైన దని యనేకదృష్టాంతముల ద్వార మున చూపవచ్చును. ఆ యసామంజస్యమునకు వేఱొక లక్షణ మును చూపవచ్చును. పృథియందలి సమస్తజాతులవారును కథ లను వినుట కభిలషింతురు. కాని భారతవర్షమునందు మాత్రమే కథలు వినుటయం దెట్టి యౌత్సుక్యము నుండియుండ లేదు. సభ్యదేశము లన్నియు స్వీయసాహిత్యమునందు, ఇతిహాసమును, జీవితచరిత్రమును, నవలను నత్యంతాసక్తితో సంచయ మొనర్చు చుండును. భారతవర్షసాహిత్యమునందు వాని చిహ్నముకూడ కనిపించదు. భారతసాహిత్యమునం దొకవేళ నితిహాసమును నవ

లయు నున్నను వానియం దంతగా యాసక్తిమాత్రము లేదు. వర్ణనము, తత్త్వాలోచనము, అవాంతరప్రసంగములయందు, దాని కథాప్రవాహ మడుగడుగునను ఖండితమైనను, ప్రశాంత భారతవర్షమునందు సహనశక్తి కొఱవడినట్లు తోఁచదు. అవి మూలకథ కంగములా లేక ప్రక్షిప్తములా యను యాలోచనయే నిష్ఫలము. కారణ మేమన ప్రక్షేపమును సహించుకొను జనులు లేకుండినచో ప్రక్షిప్తము మనఁజాలదు కదా! పర్వత శృంగమునుండి శైవాలమును వహించి తీసికొనిరాకున్నను ప్రవాహవేగము క్షీణ మగుచో దానియందు శైవాలము జనించు నవకాశ మెుదవును. భగవద్గీతయొక్క మాహాత్మ్యము నెవరును స్వీకరింపకుండ నుండఁజాలరు. కాని కురుక్షేత్రమునందు సంకుల సమర మాసన్నమై నప్పుడు, భగవద్గీతనంతను నవహితచిత్తముతో శ్రవణ మొనర్పఁగలుగుట భారతవర్షము వినా వేఱొక దేశమునం దెచ్చటను సాధ్యము కానిది. కిష్కింధాసుందరకాండములయందు సౌందర్యాభావము లేదను విషయము నంగీకరింతును. అయినను రాక్షసుడు సీత నపహరించి తీసికొని వెళ్ళినప్పుడు కథపై నంత పెద్ద రాతిని మూసియుంచిన సహిష్ణువైన భారతవర్షముమాత్రమే కేవలము దానిని క్షమింపఁగలదు. అది యెందుకు క్షమింపఁ గలదు? కథయందలి చివరభాగ మేమో విన వలయు నను సత్వరత లేదు గావున. ఆలోచించుచు నాలోచించుచు, ప్రశ్నించుచుఁ బ్రశ్నించుచు, చుట్టుపట్ల పరిదర్శన మొనర్చుచు నొనర్చుచు, భారతవర్ష మేడు ప్రకాండమైన కాండముల

యందును, పదునెనిమిది విపులాయతనము గల్గిన పర్వములందును సహిష్ణుచిత్తమున మృదుమందగతితో పరిభ్రమించుటయం దించుకైన క్లాంతి ననుభవించ లేదు.

అదిగాక కథను వినుటయందలి యాసక్తి ననుసరించి కథాప్రకృతియు, భిన్నరూపములై యుండును. ఆరుకాండల యం దే కథ వేదనయందును, ఆనందమునందును పరిపూర్ణమై వెలసినదో యొక్క యుత్తరకాండమున దానిని అసంకోచముగ చూర్ణ మొనర్చివేయుట సహజవ్యాపారమా ? మనము యుద్ధ కాండపర్యంతము చూచుచువచ్చిన దేమన అధర్మాచారుఁడును నిష్ఠురుఁడును నైన రాక్షసుఁడు, రావణుఁడే సీతకుఁ బరమశత్రుఁ డని. అసాధారణమైన శౌర్యముతో విపులప్రయత్నమున నా భయంకరుఁడైన రావణుని హస్తములనుండి సీత పరిత్రాణమును బడసినప్పుడు, సమస్తవిచారములును దూరమైనవి. మన మానం దముకొఱకు సిద్ధమైనాము. ఇట్టి సమయమున ముహూర్తకాల ములో సీతకు చరమశత్రువు అధార్మికుఁడైన రావణుఁడు కాడు, ఆ శత్రువు ధర్మనిష్ఠుఁడైన రాముఁడే యని కవి చూపియుండెను. నిర్వాసమునం దామెకు రాజాధిరాజైన తన భర్తృగృహమున సంఘటించిన సంకట మెన్నఁడు ఘటించనేలేదు. ఏ స్వర్ణతరణి దీర్ఘకాలము ముగ్ధమై జలప్రళయము చేతులనుండి యుద్ధరింపఁ బడెనో, యది యొడ్డునందలి పాషాణమునకుఁ దగిలినంతనే యొక్క క్షణములో పగిలి రెండై పోయెను. కథపై నెవరి కించు కేని మమత యున్నదో వా రిట్టి యాకస్మికోపద్రవమును సహిం

చుకొనఁజాలుదురా ? ఏ వైరాగ్యప్రబోధమున మనము కథ యొక్క నానావిధములైన యప్రాసంగికప్రాసంగికముల బాధను సహించికొనినామో, యా వైరాగ్యమే కథ యం దాకస్మికమైన దుర్ఘటనామృత్యువునుండి మన ధైర్యమును రక్షించుచుండును.

మహాభారతమునందు నిట్లే. ఒక స్వర్గారోహణపర్వము నందే కురుక్షేత్రయుద్ధమునకు స్వర్గప్రాప్తి యైనది. కథాప్రియు లైన వ్యక్తులకు కథావసాన మెచ్చట జరిగిన నిష్టమో మహాభారత మచ్చట నాగిపోలేదు. అంత పెద్దగాథను వాలుకా నిర్మితమైన ఖేలనగృహమువలె నొక్క క్షణమునందు పడఁగొట్టి వెడలిపోయెను. ప్రపంచమువిషయములోను, కథావిషయము నందును విరాగులైనవారు దీనియందు సత్యలాభమును పొందినారు. విచలితులు కాలేదు. మహాభాతమును ఏ వ్యక్తి కేవలము కథారూపమున మాత్రమే చదువుటకు యత్నించునో యతఁ డర్జునుని శౌర్య మమోఘ మనియు, శ్లోకముపై శ్లోకమును రచించి మహాభారతకారుఁ డర్జునుని జయస్తంభము నభ్రభేదిగ నొనర్చి మించెననియు మనస్సునం దూహించును. కాని కురుక్షేత్రసంగ్రామ మంతయు ముగిసిన తదుపరి హఠాత్తుగ నొక దినమున నొకచో నత్యంతాల్పమైన మాటలలో నతిసామాన్యులైన దస్యులు శ్రీకృష్ణుని రమణుల నర్జునుని చేతులనుండి లాగుకొనిపోయిరి. ఆ నారీసమూహము శ్రీకృష్ణసఖుఁడైన పార్థు నాహ్వానించి యార్తస్వరముతో విలపింపఁ దొడఁగిరి. అర్జునుఁడు గాండీవము నెత్తఁజాలకపోయెను. అర్జునుని కట్టి యభావనీయ

మైన యనవమానము మహాభారతకారుని కల్పనయందు స్థానమును బొందఁగల దని తొలిపర్వములం దెచ్చటను నెవ్వరును నూహింపఁ జాలరు. కాని యెవరియందును కవికి మమకారము లేదు. ఎచ్చట శ్రోత విరాగియో, లౌకికమైన శౌర్యధైర్యమహాత్త్వముల యొక్క యవశ్యంభావియైన పరిణామమును స్మరించుటయం దనాసక్తుఁడో నచ్చట కవియును నిర్మముఁడు. కథయు కేవలము కౌతూహలమును చరితార్థ మొనర్చుటకొఱకు సర్వమైన భార మును త్యజించివేసి ద్రుతవేగము నవలంబించ లేదు.

తదుపరి మధ్యకాలమున నతిదీర్ఘమైన విచ్ఛేదము నతిక్ర మించి కావ్యసాహిత్యమునందు సరాసరి కాళిదాసుని వఱకు వచ్చి యాఁగిపోవలసియున్నది. ఇతఃపూర్వము భారతవర్షము చిత్తరంజనమునకై యే యుపాయము నవలంబించియుండెనో యది నిశ్చయముగఁ జెప్పఁజాలము. ఉత్సవసమయములందు మృణ్మయకర్పరములయందు సుందరమైన దీపమాలలు రచింపఁ బడి, మఱునాఁ డెవ్వరిచేతను జాగ్రతపరుపఁబడనట్లే భారతవర్ష మునందలి యానందోత్సవములో నిశ్చయముగ నిట్టి ప్రమిదల యందలి ప్రదీపము లనేకములు, అనేకక్షణికసాహిత్యములు, నిశీథమునందు తమ పనిని ముగించికొని, ప్రత్యూషమున లోక విస్మృతిని పొందిపోయినవి. కాని ప్రథమమైన తైజసప్రదీపమును కాళిదాసునందు దర్శించినాము. ఆ పైతృకప్రదీప మిప్పటికిని మన గృహములం దుజ్జ్వలముగ విరాజిల్లుచునే యున్నది. ఉజ్జ యినీవాసులైన మన పితామహుల ప్రాసాదశిఖరములం దది

ప్రథమమున జ్వలించియుండెను. ఇప్పటికిని దానియందు కళంక మేర్పడలేదు. కేవల మానందమును వితరణ మొనర్చుట కుద్దేశించిన కావ్యరచన సంస్కృతసాహిత్యమున ప్రథమమున కాళిదాసునందే మనకు కాననైనది. (ఇచ్చట ఖండకావ్యముల విషయమని తెలియవలయును. నాటకముల విషయము కాదు.) మేఘదూత మందుల కొక దృష్టాంతము. ఇట్టి దృష్టాంతము సంస్కృత సాహిత్యమున మఱిలే దనుకొందును. ఏదైన నున్నచో నది మేఘదూతమున కాధునికమైన యనుకరణము మాత్రమే. పదాంకదూత మొదలైనవి పౌరాణికములు. కుమారసంభవరఘువంశములును పౌరాణికములే యైనను యవి పురాణములు కావు, కావ్యములు. అవి ఆనందముకొఱకు వ్రాయఁబడినవి. వాని పఠనమునందు స్వర్గప్రాప్తిప్రలోభము లేదు. భారతవర్షీయమైన యార్యసాహిత్యమునందలి ధర్మప్రాణతాసంబంధమున నెవ రెట్టి యభిప్రాయమునైనఁ బ్రచార మొనర్పనిండు. ఋతుసంహారమును పఠించుటలో మోక్షప్రాప్తి యగునను నుపదేశ మెవ్వరు సీఁజాలరు.

కాని కాళిదాసుని కుమారసంభవమునందు కథ లేదు. ఏ కొంచె మున్నదో దాని సూత్ర మతిసూక్ష్మమును, ప్రచ్ఛన్నమును. అదియు నసమాప్తము. దేవతలు దైత్యుల హస్తముల నుండి పరిత్రాణము నే యుపాయముననైన పొందినారా, లేదా? ఆ సంబంధమున కవి కించుకేని యౌత్సుక్య మున్నట్లు గోచరించదు. ఆయనను నిరోధించు జనులును లేరు. కాని విక్రమాదిత్యుని కాలమున శక, హూణ వంశీయులైన శత్రువులతో

భారతవర్షమునకు గొప్పయుద్ధము జరుగుచుండెను. స్వాయముగ విక్రమాదిత్యుఁడు దానియం దొక నాయకుఁడై యుండెను. అందువలన దేవదానవయుద్ధము, స్వర్గపునరుద్ధరణమును గూర్చిన ప్రసంగ మా కాలమునందలి శ్రోతలకు మిక్కిలి యాత్మసౌఖ్య జనక మగునని యూహింపవచ్చును. కాని ఎక్కడ? రాజాస్థానము నందలి శ్రోతలు దేవతలయొక్క విపత్పాతమునం దుదాసీనులు. మదనభస్మీకరణము, రతివిలాపము, ఉమాదేవి తపస్సు, దేని యందును త్వరాన్వితుఁ డగుట కెట్టి యుపరోధమును కాన రాదు. ఎల్లరును 'కథ నట్లుంచుము, ఇప్పుడా వర్ణనమునే నడువ నిమ్ము' అనుచున్న ట్లుండును. రఘువంశమును విచిత్రవర్ణనముల కుపలక్ష్యము మాత్రమే.

రాజశ్రోతలు కథాలోలుపులై యుండినచో కాళిదాసుని లేఖనినుండి యా కాలమునందలి కొన్ని చిత్రములు లభ్యములై యుండెడివి. ఆహా! అవంతీరాజ్యమున నూత్నవత్సరదినమున నుదయనకథాకోవిదులైన గ్రామవృద్ధు లే కథలను చెప్పుచుండు వారో వారంద ఱెచ్చటి కేగినారు? అసలు విషయము గ్రామ వృద్ధులు కథలు చెప్పుచుండువా రనునది. కాని యది గ్రామ్య భాషయందు. ఆ భాషయందు కవు లే రచనస ల్పినారో వారు యథేష్టముగ నానందము నీయఁజాలిరి. కాని యటుతరువాత నమరత్వలాభము నందఁజాలకపోయిరి. వారి కవిత్వ మల్పిష్టమై యున్నందువలన వారు వినాశమునంది రని చెప్పను, వారియందు నిస్సందేహముగ ననేక మహాకవు లుద్భవించియుండిరి. కాని

గ్రామ్యభాష ప్రాదేశికముగ బద్ధమైనది. విద్వల్లోకముచే నుపే క్షితమై కాలక్రమమున, పరివర్తితమగుచు వచ్చినది. ఆ భాష యం దెవరు రచన సల్పిరో వారికి స్థిరమైన పునాది యలవడ లేదు. నిస్సందేహముగ ననేకసాహిత్యనికేతనములు చలనశీలము లైన పులినసీమలయందు నిహితములై పూర్తిగ నదృశ్యములై పోయినవి.

సంస్కృతభాష వ్యావహారికభాషగ నుండకపోవుటచే దానియందు భారతవర్షమునందలి కోటికోటి హృదయములకు సంబంధించిన విషయము సంపూర్ణముగ చెప్పఁబడలేదు. ఆంగ్ల భాషాలంకారములం దేశ్రేణికిఁ జెందిన కవిత్వమును (Lyrics) లిరిక్స్ అందురో యవి యప్రచలితభాషయందు సంభవము కాఁ జాలవు. కాళిదాసుని విక్రమోర్వశీయమునం దే సంస్కృతగాన మున్నదో, దానియందును గానముయొక్క లఘుత్వమునను సర ళతయందును, అనిర్వచనీయమాధుర్యమును పొందలేము. వంగీ యుఁడైన జయదేవుఁడు సంస్కృతభాషయందును రచన చేయఁ జాలియుండెను. కాని వంగీయవైష్ణవకవులయొక్క పదావళితో నది తుల్యము కాదు.

అప్రచలితభాషయందు కథయు నడవదు. కారణ మేమన, కథయందు లఘుత, గతివేగము నావశ్యకములు. భాష యెప్పుడు తేల్చి తీసికొనిపోదో, భాష నెప్పుడు భారమువలె మోసికొని పోవలసి యుండునో అప్పుడు దానియందు గానమును; కథయు సంభవమే కావు.

కాళిదాసుని కావ్యము స్రోతస్సువలె సర్వాంగముగ నడువదు. అందలి ప్రతి శ్లోకమును దాని కదె సమాప్తము. ఒక్కసారి యాగి నిలిచి యా శ్లోకము నాయత్త మొనర్చుకొని గ్రహించి యటుపిమ్మటనే తరువాతి శ్లోకముపై చేయి వేయవలసి యున్నది. ప్రతి శ్లోకము నొక స్వతంత్రమైన వజ్రపు తునుకవలె నుజ్జ్వలము. సమస్తకావ్యమును హీరకహారమువలె నతిసుందరము. కాని నదివలె దానియం దఖండమైన కలధ్వనియు, అవిచ్ఛిన్నమైన ధారయు లేదు.

అదిగాక సంస్కృతభాషయం దెంతయో స్వరవైచిత్ర్యము, ధ్వనిగాంభీర్యము స్వాభావికాకర్షణమును గలవు. దానిని నైపుణ్యమున నడుపఁజాలిన యెడల దానియందు నానాజంత్రములతో గూడిన మధురమైన స్వరసమ్మేళనము ధ్వనిత మగును. దానియం దంతర్నిహితములైన రాగిణులయం దెంతటి యనిర్వచనీయత గలదో విద్వత్కవులు వాఙ్నైపుణ్యముచే పండితశ్రోతలను ముగ్ధుల నొనర్చు ప్రలోభనమున దానిని సంవరణ మొనర్చుకొనఁజాలకుండిరి. అందువలన నెచ్చట కావ్యమును సంక్షిప్త మొనర్చి విషయమును వేగముగ ముందునకు నడుపుట యత్యావశ్యకమో యచ్చటను భాషాప్రలోభనమును సంవరణ మొనర్చుకొనుట దుస్సాధ మగును. వాక్యము విషయమును ప్రకాశింపఁజేయక యడుగడుగునను నాచ్ఛన్న మొనర్చి నిలుచును. విషయముకంటె వాక్యమే యెక్కువ యధికారమును తీసికొన యత్నించును. అందు సఫలత్వమును జెందును. మయూరపింఛనిర్మితములైన

యతిసుందరములగు ననేకవ్యాజనము లున్నవి. వానినుండి మంచి గాలిమాత్రము రాదు. కాని వీచుట యను నుపలక్ష్యమును మాత్రము పురస్కరించుకొని రాజసభలయందు కేవలము శోభ కొఱకై వానిని సంచాలన మొనర్చుచుందురు. రాజాస్థానము లందలి సంస్కృతకావ్యములును ఘటనావిన్యాసము కొఱ కంత యధికముగ వ్యగ్రతఁ జెందవు. వానియందలి వాగ్వైస్తృతి, ఉపమా కౌశలము, వర్ణనానైపుణ్యము, రాజసభను ప్రతి పదక్షేపమునను చమత్కృత మొనర్చుచుండును.

సంస్కృతసాహిత్యమున గద్యమునందు రెండో మూడో యాఖ్యాయిక లున్నవి. వానిలో కాదంబరి యన్నిఁటిని మించి ప్రతిష్ఠను పొందినది. రమణీకవలెనే పద్యమునకును నలంకారము లపై నాకర్షణ మెక్కువ. గద్యముయొక్క పరిచ్ఛదములు స్వాభా వముగనే కర్మక్షేత్రమున కనువైనవి. అది తర్కించవలయును. అనుసంధాన మొనర్చవలయును. ఇతిహాసమును చెప్పవలయును. అది విచిత్రవ్యవహారమునకు సిద్ధమై యుండవలయును. అందుచే దాని వేషభూష లత్యంతాల్పములు. దాని కరచరణము లనా వృతములు. దౌర్భాగ్యవశమున సంస్కృతగద్యము సర్వదా వ్యవహారముకొఱకే నియుక్తమై యుండలేదు. అందుచే బాహ్య శోభాబాహుళ్యము దానియం దల్పము కాదు. మేదస్స్ఫీతుఁడైన విలాసజనునివలె దానియందలి సమాసబహుళవిపులాయతనమును చూచినచో సర్వదా వ్యవహరించుటకొఱ కది కానే కాదని సహజముగనే తెలిసిపోవును. గొప్పగొప్ప టీకాకారులును, భాష్య

కారులును నైన పండితులు దానిని తమ శిరములపై మోసికొని పోయి యుండని యెడల దానికి గమనమే యసాధ్య మయ్యెడిది. అచలమే యగుగాక. కిరీటకుండలకంకణములతో కంఠమాలలతో అది రాజువలె విరాజిల్లుచుండును.

అందువలన బాణభట్టు స్పష్టముగ కథను చెప్పుట కుపస్థితుఁడయినను భాషయొక్క విపులగౌరవమును లాఘవ మొనర్చి కథను పరుగెత్తించలేదు. సంస్కృతభాష ననుచరపరివృతుఁడైన సమ్రాట్టువలె నడిపించివైచి కథను దానివెనుక ప్రచ్ఛన్నప్రాయ భావమున ఛత్రధారిణిగ నడిపించెను. భాషయొక్క రాజమర్యాదాభివృద్ధికై కథ కొంచెము ప్రయోజన మున్నది. గనుక నది యున్నది. కాని కథావిషయమున నెవరికిని దృష్టి లేనే లేదు.

శూద్రక రాజు కాదంబరీ చరిత్రమునందు నాయకుఁడు కాఁడు. ఆయన కథను వినుచుండె నంతియ. కనుక నతని పరిచయము సంక్షిప్త మగుచో నష్ట మేమియులేదు. ఆఖ్యాయిక యందలి బహిరంశము యథోపయుక్తముగ హ్రస్వము కానిచో మూలాఖ్యానమునందలి పరిమాణసామంజస్యము నష్ట మగును. మన దృష్టిశక్తివలె మన కల్పనాశక్తియు పరిమితము. మన మే వస్తువును సంపూర్ణముగ నొకేపరి సమానముగ చూడఁజాలము. - సమ్ముఖభాగమును పెద్దదిగ చూచెదము, పశ్చాద్భాగమును చిన్నదిగ చూచెదము. పృష్ఠదేశమును చూడఁజాలము, అనుమానమున స్వీకరింతుము. ఇందులకే శిల్పి తన సాహిత్యశిల్పమున నే యంశమును ప్రధానముగ ప్రదర్శింపనెంచునో దానిని విశేష

రూపమున గోచరించునట్లు చేసి మిగిలిన యంశములను పార్శ్వము నందు, పశ్చాద్భాగమున ననుమానక్షేత్రమునం దుంచివేయును. కాని కాదంబరీకారుఁడు ముఖ్యగౌణభావవిరహితముగ నెట్టి కథనైనను నంచిత మొనర్ప నిచ్ఛగించలేదు. దానివలన కథాభాగమునకు నష్టము కలుగును. మూలప్రసంగము దూరవర్తియైపోవును. కాని దానియం దాయన గాని యాయన శ్రోతృగణము గాని యించుకయు కుంఠితులు కాలేదు. ఐనను కథను కొంచెము తగ్గించిన నడువదు. కారణ మేమన కథ చాల నిపుణమైనది, సుశ్రావ్యమైనది. కౌశలమునందును మాధుర్యమునందును గాంభీర్యమునందును ధ్వనియందును ప్రతిధ్వనియందును పూర్ణ మైనది.

అందుచేత మేఘమంద్రమృదంగధ్వనివలె కథ యారంభమైనది. 'ఆసీ దశేషనరపతిశిరస్సమభ్యర్చితశాసనః పాకశాసన ఇవాపరః' — కాని ఆహా! మన దురాశ! కాదంబరినుండి సమగ్రపదము నుద్ధరించి కావ్యరసము నాలోచించెద మనిన మన క్షుద్రాయతనప్రబంధమున నింత శక్తి లేదు. మనము జన్మించిన కాలమతిచంచల మైనది. ఇట్టి కథాసర్వస్వమును చెప్పు ప్రలోభన మడుగడుగునను సంయత మొనర్చుకొనవలసి యున్నది. కాదంబరికాలమున కవి కథావిస్తారమునకు విచిత్రమైన కౌశలము నవలంబించినాఁడు. ఇప్పుడు మనము కథాసంక్షేపమునకు సమగ్రకౌశలము నభ్యసింపవలసియున్నది. ఆ కాలములో మనోరంజనముకొఱకు ఏ విద్య ప్రయోజనకరమై యుండెనో నేటి కాలమున మనోరంజనముకొఱకు సరిగా దానికి వ్యతిరేకమైన విద్య యావశ్యకమైనది.

కాని యొక కాలమునందలి మధులోభి యన్యకాలము నందలి మధువును సంగ్రహించుటకు వాంఛించుచో తాను తన కాలప్రాంగణమున కూర్చుండి దానిని పొందఁజాలఁడు. అన్యకాల మునం దాతఁడు ప్రవేశింపవలసి యుండును. కాదంబరి ననుభవింప నెంచిన వ్యక్తి, కార్యాలయమునకు వేళ యగుచున్న దను మాటను విస్మరింపవలసియుండును. తాను కావ్యరసవిలాసియైన రాజ్యేశ్వరుఁడని భావించికొనవలయును. రాజసభామధ్యమున సమాసీనుఁడై 'సమానవయోవిద్యాలంకారైః అఖిలకళాకలా పాలోచనకఠోరమతిభిః అతిప్రగల్భైః అగ్రామ్యపరిహాసకుశలైః కావ్యనాటకాఖ్యానాఖ్యాయికాలేఖ్యాదిక్రియానిపుణైః వినయ వ్యవహారిభిః ఆత్మనః ప్రతిబింబై రివ రాజపుత్రైః సహ రమ మాణః' ఇట్టి రసచర్చయందు రసికజనపరివృతుఁడై యుండినచో లోకమున ననుదినసుఖదుఃఖసమాకులయుధ్యమానధర్మసిక్తకర్మ నిరతసంసారమునుండి విచ్ఛిన్నుఁడై పోవును. త్రాగుబోతెట్లు ఆహారమును విస్మరించి మద్యపాన మొనర్చుచుండునో వారును నట్లే జీవితమునందు కఠినాంశములను పరిత్యజించి భావమునందలి తరళరసపానముచే విహ్వలులై యుందురు. అప్పుడు సత్యము యొక్క యాథాత్థ్యవిషయమును పరిమాణమువైపు దృష్టియు నుండవు. కేవల మాదేశ మగుచునే యుండును. 'పోయుము, పోయుము, ఇంకను పోయుము!' ఈ కాలమున మనుష్యుల విష యమున మన కాకర్షణ మెక్కువ మైనది. ఆ వ్యక్తి యెవరు? అతఁడేమి చేయుచున్నాఁడు? వీనియెడల మన కత్యంత కౌతూహల

మున్నది. ఇందుకే గృహమునందును, వెలుపలను, చుట్టుపట్లను మానవుని క్రియాకలాపజీవనవృత్తాంతమును మనము తిరిగి తిరిగి పర్యాలోచించికూడ పరితృప్తిని జెందకున్నాము. కాని యా కాలమున పండితు లనుము, రాజు లనుము, మానవు నంతగా మనస్సునం దుంచుకొనెడివారు కారు. స్మృతివిహితనిత్యనైమిత్తికక్రియాచరణమునం దేకాంతమున నివిష్టభావముననను, శాస్త్రాదుల యాలోచనమునందును నిమగ్నులై, వారు ప్రపంచవిషయములం దెక్కువభాగము నిర్లిప్తులై యుండెడివా రనిపించును. విధివిధానములందును నియమసంయమశాసనములందును వ్యక్తిగత స్వాతంత్ర్యమున కంతగా పెద్ద ప్రశ్రయ ముండెడిది కాదని తోచును. అందుచే రామాయణమహాభారతములకు తరువాత సంస్కృతసాహిత్యమునందు మానవచరిత్రసృష్టియు ప్రపంచవర్ణన ప్రాధాన్యమును గోచరించదు. భావరసములే దానికి ప్రధానావలంబములు. రఘువుయొక్క దిగ్విజయవ్యాపారమున ననేకఉపమలును సరసవర్ణనలును ప్రకాశితము లయ్యెను, కానిరఘువుయొక్క వీరత్వ సంబంధముగ నొక చరిత్రగతచిత్రము పరిస్ఫుట మొనర్చు యత్నము కానరాదు. అజఇందుమతుల విషయమున వా రిరువురును నుపలక్ష్యములు మాత్రమే. వారి వ్యక్తిగతవిశేషముల మూర్తి సుస్పష్టము కాలేదు. కాని పరిణయ, ప్రణయవిచ్ఛేద శోకములను గూర్చిన యొగానొక సాధారణభావమును రసమును ఆ సర్గమునం దుచ్చస్థానము నందుకొనుచున్నవి. కుమారసంభవమునందు హరపార్వతుల నవలంబన మొనర్చికొని ప్రేమసౌంద

రోక్షపమావర్ణనలు తరంగితములై నవి. మానవునియందును ప్రపంచ విశేషత్వమునందును ఆ నాఁ డెక్కువ యౌదాసీన్య ముండుటచే వర్ణనములు మానవుని సంఘటనలను సర్వత్ర నాచ్ఛన్న మొనర్చి రసవిస్తార మొనర్చెను. ఈ విషయమును జ్ఞప్తియం దుంచికొని యాధునికకాలమునందలి విశేషత్వమును విస్మరించి కాదంబరీ రసాస్వాదనమున ప్రవృత్తులైనచో నానందమున కేక నవధు లుండవు.

కల్పనయం దూహించి చూడుము. గాయకుఁడు గాన మొనర్చుచున్నాఁడు. 'చ. ల. త. రా. ఆ. ఆ. ఆ. ఆ.' తిరిగి మరల 'చ. ల. త. ర. ఆ. ఆ. ఆ!' సుదీర్ఘమైన తానము. శ్రోత లా తానఖేలనమునం దున్మత్తులై పోయినారు. ఇచ్చట గానము నందలి సాహిత్యము 'చలతరాజకుమారీ' యను నది. కాని తాన మునందలి యుపద్రవముచే వేర యతిక్రమించుచున్నది. రాజ కుమారి గమనమే కాలేదు. విజ్ఞుఁడైన శ్రోతను ప్రశ్నించినచో 'రాజకుమారి కదలకున్న కదలకుండెను గాక, కాని తానమును నడువనిమ్ము,' అనును అవశ్యము రాజకుమారి యేదో మార్గ మున వెడలుచుండెను. ఆ వార్తకొఱ కెవరికి విశేషోద్వేగ మున్నదో వారి విషయమున తానము దుస్సహము. కాని యుప స్థితక్షేత్రమునందు రసోపభోగము ననుభవింప నెంతువేని రాజ కుమారి గమ్యస్థాననిర్ణయముకొఱకు నిరతిశయముగ నస్థిరుఁడవు గాక తానమును వినవలసినదే. కారణ మేమన ఏ తావునందు వచ్చిపడినావో అచ్చటి కుతూహలమున నస్థిరుఁడ వగుచో ఫలము

లేదు. ఇది రసమునం దున్మత్తు లగుటకు స్థానము. అందుచే స్నిగ్ధ
జలదనిర్ఘోషమునం దాపాతతః శూద్రకరాజవర్ణన మాలకింతువు
గాక. ఆ వర్ణనమునందు మనము శూద్రకరాజుయొక్క చిత్ర
విచిత్రములను ప్రత్యాశింపము. చిత్రవిచిత్రములం దొక ప్రాంతర
రేఖ నంతకె మొనర్పవలయును. దీనియందు తుది లేదు. భాష
కల్లోలముఖరితసముద్రమువలె నెంత దూర ముద్వేలమైనదో దాని
నడ్డుపెట్టుట కెవరును లేరు. సత్యానురోధమున శూద్రకుడు విది
శానగరమునకు ప్రభు వని చెప్పవలసివచ్చినను, అప్రతిహతగామిని
యైన భాషయు, భావానురోధమున చెప్పవలసివచ్చిన దేమన,
ఆయన 'చతురుదధిమాలామేఖలాయా భువో భర్తా!' శూద్రకుని
మహిమ యెంతటిదై యుండెనో యా వ్యక్తిగతమైన స్వల్ప
సత్యాలోచనమునందు ప్రయోజనము లేదు. కాని రాజకీయ
మహిమ యెంత దూరమునకుఁ బోఁజాలునో యా విషయము
యథోచితసమారోహసహాకారమున ఘోషింపఁబడు గాక!

భావము సత్యమువలె కృపణము కాదను న దంద ఱెఱిఁ
గిన విషయమే. సత్యదృష్టియందే బాలుఁడు గ్రుడ్డివాఁడో భావము
నం దాతఁడు పద్మలోచనుఁ డగుటలో నించుకయు విచిత్రము
లేదు. భావమునం దట్టి రాజకీయాపరిమేయత కుపయోగించు
భాష కాదంబరియందు పూర్ణవర్షాస్రోతస్వినివలె నావర్తములతో
తరంగములతో గర్జనములతో నాలోకచ్ఛటలలో విచిత్రమై
వర్ధిల్లినది. కాని కాదంబరియందలి విశేషమైన మాహాత్మ్య
మేమన, భాషాభావముల విశేషవిస్తారమును రక్షించుకొనుచునే

దానియందలి చిత్రములు జాగరితములై నిలిచినవి. అన్నియు ప్లావితములై యేకాకృతిని జెందలేదు. కాదంబరియొక్క ప్రధానమైన యారంభచిత్రమే దానికిఁ బ్రమాణము.

అప్పుడు భగవానుఁడైన యాదిత్యుఁడు దూరమున నుదయించ లేదు. నూత్నపద్మపత్రపుటము లొకించుక విచ్చుకొనెను. వాని పాటలకాంతి కొంచె మున్ముక్తమైనది.

ఈ విధముగ వర్ణన మారంభమైనది. ఈ వర్ణనమునకు వేఱుద్దేశ్య మేమియు లేదు. కేవలము శ్రోతృచక్షువులం దొకానొక కోమలవర్ణమును పూసి యాతని సర్వాంగములందు నొక స్నిగ్ధసుగంధవ్యజనమును వీచుటమాత్రమే !- 'ఏకదా తు నాతిదూరోదితనవనళినదళసంపుటభిది కించిదున్ముక్తపాటలిమ్ని భగవతి మరీచిమాలిని'- మాట లెంత మోహజనకములు ! అనువాద మొనర్పఁబోవుచో కేవల మీమాత్రమే వ్యక్త మగును. 'తరుణసూర్యనివర్ణ మీషద్రక్తమము.' కాని భాషయొక్క యింద్రజాలమునందు కేవలమైన యా విశేష్యవిశేషణముల విన్యాసమునం దొకానొక సురమ్యసుగంధసువర్ణసుశీతలమైన ప్రభాతకాల మనతివిలంబముగ హృదయము నాచ్ఛన్న మొనర్చివేయును. ఈ ప్రాభాతవర్ణనమువలెనే వేఱొక కథయందు తపోవనమునందలి సంధ్యాసమాగమవర్ణనము నెత్తి చూపెదను. 'దివావసానే లోహితతారకా తపోవనధేనురివ కపిలా పరివర్తమానా సంధ్యా'-దివసావసానమున తపోవనమునందలి రక్తచక్షువైన ధేను వెట్లు గోష్ఠమునకు తిరిగివచ్చునో కపిలవర్ణయై సంధ్య

యట్లే తపోవనమునం దవతీర్ణమైనది. కపిలధేనువుతో సంధ్యా
వర్ణమును సాదృశ్య మొనర్పంబోయి సంధ్యయందలి సమస్తమైన
శాంతిని, ధూసరచ్ఛాయను కవి ముహూర్తములో మనస్సునందు
గాఢ మొనర్చివేయు చుండెను. ప్రాతఃకాలవర్ణనయం దెట్లు
కేవలము తులనావ్యాజమున నున్ముక్తప్రాయమైన నవపద్మ
పుటముయొక్క సుకోమలమైన యాభాసమును వికాస మొనర్చి,
మాయావియైన చిత్రకారుడు సమస్తప్రభాతమును సౌకుమార్య
మునందును సుస్నిగ్ధతయందును పరిపూర్ణ మొనర్చివైచునో
యట్లే వర్ణముయొక్క తులనావ్యాజమున తపోవనగోష్ఠమునకు
తిరిగివచ్చిన యరుణచక్షువైన కపిలవర్ణధేనువు మాటనెత్తి సంధ్య
యందలి యెంతెంత భావములను నిశ్శేషముగ నభివర్ణించెను!

ఇంతటి వర్ణసౌందర్యక్షమత నే యితరకవియు చూపం
జాలకపోయెను. సంస్కృతకవు లెఱుపురంగు నెఱుపురంగుగనే
వర్ణించి నిరస్తులైరి. కాని కాదంబరీకారుని యెఱుపురం గెన్ని
విధములైనదో దాని కంతులేదు. ఒకానొక యెఱుపు లాక్షా
లోహితము. ఒకానొక యెఱుపు పారావతపదతలము వంటిది.
ఒకానొక యెఱుపు రక్తాక్తమైన సింహముఖమునకు తుల్యమైనది.
'ఏకదా తు ప్రభాతసంధ్యారాగలోహితే గగనతలే కమలినీమధు
రక్తపక్షసంపుటే వృద్ధహంస ఇవ, మందాకినీపులినా దపరజలనిధి
తటమవతరతి చంద్రమసి, పరిణతరంకురోమపాండుని వ్రజతి
విశాలతామ్ ఆశాచక్రవాలే గజరుధిరరక్తహరిసటాలోమలోహి
నీభిః, ఆతప్తలాక్షికతంతుపాటలాభిః, ఆయామినీభి రశిశిరకిరణ

దీధితిభిః, పద్మరాగశిలాకారసమ్మార్జనీభి రివ సముత్సార్యమాణే గగనకుట్టిమకుసుమప్రకరే తారాగణే'- ఒక దినమున నాకాశ మెప్పుడు ప్రభాతసంధ్యారాగమున లోహితమో, చంద్రుం డప్పుడు కమలినీమధురక్తవర్ణపక్షపుటశాలి యగు వృద్ధహంసము వలె మందాకినీపులినమునుండి పశ్చిమసముద్రతటమునం దవతరణ మొనర్చుచుండెనో, దిక్చక్రవాళమున వృద్ధరంకుమృగమువలె నాకానొక పాండుత క్రిమశః విస్తీర్ణమయ్యెనో, గజరుధిరరక్త సింహజటాలోమములవలె లోహితమును, ఈషత్తప్తలాక్షాతంతువువలె పాటలవర్ణసుదీర్ఘసూర్యరశ్మిసమూహము సరిగ పద్మరాగశిలాకలచేనైన సమ్మార్జనివలె గగనకుట్టిమమునుండి నక్షత్ర పుష్పసమూహమును సముత్సారిత మొనర్చివేయు చుండెను.

రంగులను దిద్దుటయందు కవి కెంతటి యానందము! శాంతి లేనట్లు, తృప్తియే లేన ట్లున్నది. అది కేవలము చిత్రపటమునందలి రంగు కాదు. దానియందు కవిత్వంపు రంగు, భావము యొక్క రంగు ఉన్నది. అనగా నేరం గెట్టిదో కేవల మూ వర్ణన మాత్రమే కాదు. దానియందు హృదయాంశ మున్నది. దీనికొక దృష్టాంతము నెత్తి చూపినచో విషయము పరిష్కారమగును. విషయ మేమన వ్యాధుఁడు చెట్టుపై నెక్కి గూటినుండి పక్షిపిల్లలను క్రింద పడవేయుచుండెను. ఆ యనుపజాతఉత్పతనశక్తులైన శాబకసమూహముల రం గెట్టిది? 'కాంశ్చి దల్పదివసజాతాన్ గర్భచ్ఛవిపాటలాన్ శాల్మలీకుసుమశంకా ముపజనయతః, కాంశ్చి దుద్భిద్యమానపక్షతయా నళినసంవర్తికానుకారిణః, కాంశ్చి

దరోత్కలసదృశాన్, కాంశ్చి ల్లోహితాయమానచంచుకోటీన్, ఈషద్విఘటితదళపుటపాటలముఖానామ్ కమలముకుళానామ్ శ్రియ ముద్వహతః, కాంశ్చి దనవరతశిరఃకంపవ్యాజేన నివారత ఇవ ప్రతీకారాసమర్థాన్, ఏకైకశః ఫలానీవ తస్య వనస్పతేః శాఖాసంధిభ్యః కోటరాభ్యంతరేభ్యశ్చ శుకశాబకా నగ్రహీత్, అపగతాసూంశ్చ కృత్వా క్షితా వపాతయత్'- కొన్ని యల్ప దివసజాతములు, వాని నవప్రసూతిపాటలకాంతి శాల్మలీకుసుమ ములవలె, కొన్నిటి రంగు పద్మమునందలి నూత్నసంవర్తికలవలె చిన్నిచిన్ని ఱెక్కలు గలిగినవి. కొన్నిటిది పద్మరాగమువంటి వర్ణము! కొన్నిటిది లోహితాయమానమైన చంచ్వగ్రభాగము; ఒకదాని ఈషదున్ముక్తముఖము కమలమువలె నుండును. వేఱొక దాని మస్తక మనవరతము కంపిత మగుచుండెను. అది వ్యాధుని నివారించుచున్న ట్లున్నది. ఈ సమస్తమైన ప్రతీకారాసమర్థము లైన శుకశాబకములను వ్యాధుడు వనస్పతియొక్క శాఖాసంధి నుండియు కోటరాభ్యంతరమునందుండియు నొక్కొక్క ఫలము వలె గ్రహించి గతప్రాణుల నొనర్చి క్షితితలమున నిక్షేపింప మొదలిడెను.

దీనియందు కేవలము వర్ణవిన్యాసమే కాదు. దానితో పాటు కరుణ మిళితమై యున్నది. అయినను కవి యది హాహా కార మొనర్చి వర్ణించలేదు. వర్ణనయందు కేవలము సాదృశ్య సౌకుమార్యమున నవి స్వయముగనే వికసించి యుద్గమించినవి.

కాని యిట్లొనర్చిన కావ్యము పూర్తియగుట కష్టము. కారణ మేమన కాదంబరియందు ప్రలోభనము గుట్టలు గుట్టలుగ నుండును. ఈ కుంజవనమునందు వీథివీథియును నవనవవర్ణములతో పుష్పించిన లతావితానము. ఇచ్చట సమాలోచకుఁడు మధుపాన మునందు ప్రమత్తుఁడైనచో నాతని గుంజనధ్వని యాగిపోవును. వాస్తవముగ నాకు సమాలోచన మొనర్చు నుద్దేశ్య ముండి యుండ లేదు. కేవలము ప్రలోభనమునకు వశుఁడనై పోయి యీ పథమునం దాకృష్టుఁడనైనాను. ఏ యుపలక్ష్యమున నీ వ్యాస మును వ్రాయుట కుద్యమించినానో, వెంటనే యా ప్రసంగమున కాదంబరీసౌందర్యము నాలోచించి యానందము నందఁగల నని మనస్సునందు అనుకొనినాను. కాని యించుకదూరము ముందున కేగి తెలిసికొనిన దేమన నీ పథ మంత సంక్షిప్తము కాదు. ఈ రసస్రోతమునం దాత్మసమర్పణ మొనర్చుచో లక్ష్యపథమున కేఁక మరలఁజాల నని తెలిసికొనుచున్నాను. వర్తమాన 'సంఖ్యాకప్రదీప' మను పత్రికయం దే చిత్రము ముద్రితమైనదో యా చిత్ర మాధారముగ కొంచెము వ్రాయుట కుద్యమించినాను. దీని మూలపట మొక తైలవర్ణచిత్రము, విషయము కాదంబరినుండి గ్రహించినది. చిత్రకారుఁడు నాకు స్నేహాస్పదుఁడైన తరుణ వయస్కుఁడు, యామినీప్రకాశ గంగోపాధ్యాయుఁడు.

ఇదిమాత్రము నిశ్చయము. సంస్కృతసాహిత్యమునందు చిత్రించుట కనువగు విషయముల కభావము లేదు. కాని శిల్ప విద్యాలయమున మనము గత్యంతరము లేక యైరోపీయచిత్ర

ముల ననుకరించి చిత్రించుట నేర్చుకొనవలసి వచ్చుచున్నది. అందువలన హస్తమును మనస్సును వైదేశికచిత్రముల కనుకూలముగ తయారగును. దీని కొక వే ఉపాయము లేదు. ఆ యభ్యస్త మార్గమునుండి ప్రత్యావృత్తమై దేశీయచక్షువులతో దేశీయచిత్ర విషయములను దర్శించుట మన విషయమున నతికఠినమైనది. యామినీప్రకాశుఁ డల్పవయస్సునందే యీ కఠినవ్రతమును గ్రహించెను. ఆతని ప్రథమప్రయత్నమున యథేష్టమైన సాఫల్యమును చూచియే 'ప్రదీప పత్రిక'కుఁజెందిన శిల్పానురాగులైన మిత్రులును పత్రికాధిపతులును నత్యంతాసక్తితో నీ చిత్రముల ప్రతికృతులను ముద్రించుటయందు ప్రవృత్తులైరి. నన్ను దీనికి భూమికను వ్రాయుటకై యభ్యర్థించిరి.

కాదంబరియం దే ప్రసంగము చిత్రమునందు వివృతమైనదో, యది సంస్కృతమునుండి వంగభాషలో వ్యాఖ్యానించినచో దీనికి తగిన భూమిక యగును. ఆ ప్రసంగము సరిగ కాదంబరియందలి ప్రవేశద్వారసంబంధి యైనది. ఆలోచించగా నాలోచించగా సరిగ నంతవరకే వచ్చియుంటిని. కాని లోభవశమున నానాదిక్కులకును విక్షిప్తుఁడనై పోయినాను. తిరిగి యచ్చటికే చేరెదను గాక.

నవప్రభాతమున శూద్రకరాజు సభాస్థలియం దుపవిష్టుఁడయ్యెను. అట్టి తఱి ప్రతీహారి వచ్చి క్షితితలనిహితజానుకరకమలియై నివేదించుకొనెను. 'దక్షిణాపథమునుండి చండాలకన్య యొక్కతె పంజరస్థమైన చిలుకను తీసికొని చెప్పుచున్న దేమన

'మహారాజులు సముద్రమువలె సకలభువనములందలి సర్వరత్నములకు నాధారమైనవారు. ఈ విహంగ మొక పరమాశ్చర్యరత్నవిశేష మని దేవర పాదమూలమున ప్రదాన మొనర్చుటకు నేను వచ్చినాను. అందులకై దేవదర్శనసుఖము ననుభవించుటకు వాంఛించుచున్నాను' అని.

ప్రతీహారి యింత సంక్షేపముగ నిష్కృతిని పొందె నని పాఠకు లూహించకుందురు గాక! అకృపణమైన కవి ప్రతిభ యామెయెడలను నజస్రమైన కల్పనావర్షణ మొనర్చెను. ఆయమ వామపార్శ్వమున నంగనాజనవిరుద్ధమైన చంద్రహాసము వ్రేలాడుచుండుటచే ఆమెను విషధరముచే చుట్టుకొనఁబడిన చందనలతవలె భీషణముగను రమణీయముగను చూడవలసి వచ్చెను. శరల్లక్ష్మివలె కలహంసశుభ్రవసనయు, వింధ్యవనభూమివలె వేత్రలతావతియు నైన యామె, మూర్తిమతియైన రాజాజ్ఞవలె నున్నది, మూర్తికట్టిన రాజ్యాధిదేవతవలె నున్నది.

సమీపవర్తులైన రాజసమూహాముఖావలోకన మొనర్చి యుపజాతకుతూహలుఁడైన రాజు ప్రతీహారితో ననినాఁడు. 'ఆమెను ప్రవేశింపనిమ్ము.' ప్రతీహారి యప్పుడా చండాలకన్యను సభాస్థలి యందు ప్రవేశపెట్టెను.

అచ్చట నశనిభయముతో గుంపుగూడిన శైలశ్రేణీ మధ్యగతమైన కనకశిఖరములుగల మేరువువలె నరపతిసహస్ర మధ్యవర్తియైన రా జుండెను. నానారత్నాభరణకిరణజాలమున అవయవము లాచ్ఛన్నప్రాయము లగుటచే మనస్సునం దనిపించు

చున్నది; సహస్రఇంద్రాయుధములతో సప్తదిగ్విభాగ మాచ్ఛాదిత మొనర్చి వర్షాకాలమునందలి ఘనగంభీరమైన దినము విరాజమానమైనట్లు, లంబితమైన స్థూలముక్తాకలాపమును, స్వర్ణశృంఖలములందు బద్ధమైన మణిదండచతుష్టయమునందు అమలశుభ్ర అనతిబృహద్దుకూలవితానవిస్తృతమును. దాని యధోభాగము ననే ఇందుకాంతమణిపర్యంకమున రాజు నిషణ్ణుఁడు. ఆయన పార్శ్వమునందు కనకదండచామరకలాప ముద్ధూయమాన మగుచుండెను. పరాభవప్రణతమైన శశివలె విశదోజ్జ్వలపాదపీఠమునందాయన వామపాదము విన్యస్తము. అమృతఫేనమువంటి ఆయన లఘుశుభ్రదుకూలవసనప్రాంతమున గోరోచనముతో హంసమిథునమాలలంకితములు. అతిసుగంధచందనానులేపమున నాయన యురస్థలము ధవళితము. అవయవములయందలి రక్తచందనచర్చలచే నచ్చటచ్చట నిపతితప్రభాతకిరణములచే నంకితమైన కైలాసశిఖరమువలె నాయన శోభాయమానుఁడై యుండెను. ఇంద్రనీలాంగదయుగళమున నాయన బాహుద్వయమునందు చపలమైన రాజ్యలక్ష్మిని బంధించి యుంచినాఁడన్నట్లున్నది. ఆయన కర్ణోత్పల మించుక యాలంబితము. మస్తకమునందు సువాసనలం జిమ్ము మాలతీమాల, ఉషఃకాలమునం దస్తాచలశిఖరమున తారకాపుంజము పర్యస్తమైన ట్లున్నది. సేవాసంగతలైన యంగనాగణము దిగ్వధువులవలె నాయనను పరివేష్టించి యుండిరి.

అప్పుడు ప్రతీహారి నరపతిని ప్రబోధించుటకై రక్తకువలయదళకోమలహస్తమున వేణులతను గ్రహించి యొక్కమారు సభా

కుట్టిమమున నాఘాత మొనర్చెను. తత్క్షణమే తాళఫలపతనశబ్ద మున వనకరియూథములవలె రాజసమూహము ముఖముల నావలిత మొనర్చి తదభిముఖముగ దృష్టిపాత మొనర్చిరి.

ఆర్యవేషధారియైన, ధవళవసనములను ధరించిన యొకానొక వృద్ధచండాలుని పురస్కరించుకొని, కాకపక్షధారియైన బాలకుఁ డొకఁడు స్వర్ణశలాకానిర్మితమైన పంజరమునందలి విహంగమును మోసికొని వచ్చుచుండుటను వారు గాంచిరి. మఱియు నతనివెంట నిద్రవలె లోచనగ్రాహిణియు, మూర్ఛవలె మనోహారిణియునైన నొక తరుణయావనయైన కన్య. — అసుర గృహీతమైన యమృతము నపహరించుటకై కపటపటువిలాసినీ వేషధారియైన విష్ణునివలె నామె శ్యామవర్ణ. ఒకానొక సంచరణ శీలియైన నింద్రనీలమణినిర్మితపుత్త్రలికవలె నున్న దామె. ఆగుల్ఫ విలంబితమైన నీలకంచుకముతో నామె శరీర మాచ్ఛన్నమై యుండెను. దానిపై రక్తాంశుకావగుంఠనమున నామె నీలోత్పల వనమునందు సంధ్యాలోకము పడినట్లున్నది. ఒక కర్ణముపై ఉదయోన్ముఖేందుకిరణచ్ఛటవలె నొక శుభ్ర కేతకీపత్రి మాసక్తమై యుండెను. లలాటమునం దామెకుగల రక్తచందనతిలకము కిరాత వేషమున నున్న త్రిలోచన యగు భవానినిఁ దలఁపించుచుండెను.

మన సమాలోచ్యచిత్రవిషయము నించుక సంక్షేపముగ ననువదించితిని. సంస్కృతకవులలో చిత్రాంకణమునందు బాణభట్టునకీడైనవా రెవరును లేరని సాహసముతో చెప్పఁగలము. కాదంబరీకావ్యమే యొక చిత్రశాల. సాధారణముగ లోకులు

ఘటనలను వర్ణించి కథలను నిర్మింతురు. బాణభట్టు పై పై చిత్రముల నలంకరించి కథలను చెప్పినాఁడు. - అందుచే నాయన కథలు గతిశీలములు కావు. అవి వర్ణచ్ఛటలయం దంకితములు. చిత్రములైనను ఘనసంలగ్నములైన ధారావాహికములు గావు; ఒక్కొక్క చిత్రమునకు నలుదెసలను ప్రచురమును, కారుకార్య విశిష్టమును, బహువిస్తృతమును నైన భాషయొక్క సువర్ణమయమైన చట్రము బిగింపఁబడినది. చట్రముతోఁగూడిన యా చిత్రముల సౌందర్యాస్వాదనమునుండి యెవరు వంచితులో వారు అదృష్టహీనులు.

ధమ్మపదము

జగత్తునందలి శ్రేష్ఠగ్రంథములలో ధమ్మపద మొకటియై యున్నది. బౌద్ధులదృష్టిలో యీ ధమ్మపదమునందలి మాటలన్నియు కేవలము బుద్ధదేవుని ముఖనిస్సృతము లనియు, ఆయన మృత్యువునకు ముం దనతికాలములోనే యవి గ్రంథాకారమున నాబద్ధమైన వనియు వారి విశ్వాసము.

ఈ గ్రంథమునందలి యుపదేశము లన్నియు బుద్ధుని స్వీయరచనలో కావో నిస్సంశయముగ చెప్పుట కష్టము. కాని యీ నీతివాక్యము లన్నియు భారతవర్షమునందు బుద్ధుని కాలమునను అంతకు పూర్వమందు నుండి ప్రచలితములై వచ్చుచుండిన వనుట తప్పక స్వీకరించవలసిన విషయము. దీనియందలి యనేక శ్లోకముల కనురూపమైన శ్లోకములు మహాభారతమునందును పంచతంత్రమునందును మనుసంహిత మొదలైన గ్రంథములందును కాననగుచున్నవి. ఇచ్చట నిఁక యెవ రెవరినుండి సంగ్రహణ మొనర్చినా రను విషయమును తీసికొని తర్కించుట నిరర్థకము. ఈ సమస్త భావముల స్రోతస్విని భారతవర్షమునం దెంతకాలము నుండియో ప్రవహించుచు వచ్చుచున్నది. మన దేశ మీ విధముగనే చింతించుచు వచ్చుచున్నది. బుద్ధుఁడు వీనిని నలుదెసలనుండి సహజముగ నాకర్షించి, తనవిగ నొనర్చుకొని సుసంబద్ధ మొనర్చి వీనికి చిరంతనరూపమున స్థాయిత్వ మొసఁగి పోయెను. ఏవి విక్షిప్తములుగ నుండెనో వాని నైక్య

సూత్రమున గూర్చి మానవునికి వ్యవహారయోగ్యములుగ నొసఁ గ్చెను. అందువలన భగవద్గీతయందు భారతవర్ష మెట్లు తన్ను తాను ప్రకాశ మొనర్చుకొనినదో, గీతోపదేష్ట భారతీయభావమున కొకే స్థానమున నొక సమష్టిమూర్తిని నిర్మించి యొసఁగినాఁడో, ధమ్మపదమునందును భారతవర్ష మొకానొక హృదయపరిచయ మును వ్యక్త మొనర్చినది. ఇందులకే ధమ్మపదమునందేమి, గీత యందేమి భారతవర్షమునం దితరగ్రంథములందు కానఁగు నవేక విషయములకు ప్రతిరూపములు లభ్య మగుచున్నవి.

ధర్మగ్రంథముల నెవ్వరు ధర్మగ్రంథములుగనే గ్రహిం తురో, వా రిందువలన నెట్టి ప్రయోజనమును గాంచెదరో దానిని గూర్చి నే నిచ్చట యాలోచించుట లేదు. ఇచ్చట మనము ఇతి హాసమువైపునుండి విషయమును దర్శించుచున్నాము. అందుచే ధమ్మపదమును విశ్వజనీనభావమున స్వీకరింపక మనము దానితో భారతవర్షమునకుఁ గల సంబంధమునుగూర్చియే విశేషించి వివ రింపవలసియున్నది.

మానవు లందటి జీవితచరిత్రములందువలెనే యన్ని దేశ ముల యితిహాసము లొకేరీతి నుండవు. ఇందుచేత, భారతేతిహాస మున కుపకరణములు లభింపవనుటలో నైరోపీయరీతి ననుసరించిన యితిహాసోపకరణములు లభింప వని యర్థము. అనగా భారత వర్షేతిహాసము రాష్ట్రీయేతిహాసము కాదు. భారతవర్షమున నొకటి లేక నంతకన్న యెక్కువ జాతులు (నేషన్స్) ఎన్నఁడును, ఎల్లరను ఐక్యపరచి యొకేయొక యాధిపత్యమున నిలుపఁజాలక

పోయెను. అందుచే నీ దేశమున నెవ్వఁ డెప్పుడు రాజయ్యెను? ఎంతకాలము పరిపాలించెను? వీనిని లిపిబద్ధ మొనర్చి నిలిపియుంచుట కెవరికిని ఉత్సాహము జనింపలేదు.

భారతవర్షముయొక్క మనస్సు రాష్ట్రఘటనమునందు లిప్తమై యుండెనేని యితిహాసమునకు ప్రబలమైన యుపకరణములు లభించియుండెడివి. ఐతిహాసికుల గవేషణయు నెంతో సహజముగా జరిగెడిది. కాని యిట్లని భారతవర్షముయొక్క మనస్సు తన యతీతభవిష్యత్తుల నొకానొక యైక్యసూత్రమున గ్రథిత మొనర్ప లేదనరాదు. ఆ సూత్రము సూక్ష్మమైనది. కాని దాని ప్రభావము సామాన్యమైనది కాదు. అది స్థూలభావమునకు గోచరించునది కాదు. కాని యది నేటివఱకు మనలను విచ్ఛిన్నమును, విక్షిప్తమును కానీయకుండ నిలిపినది. సర్వత్ర వైచిత్ర్యహీనసామ్యమును నిల్పినది కాదు. కాని సమస్తవైచిత్ర్యముల, వైషమ్యముల లోలోపల నొక మూలగతమును నప్రత్యక్షమును నైన యోగసూత్రమున నుంచివేసెను. అందుకే మహాభారతమునందు వర్ణితమైన భారతదేశమునకును వర్తమానశతాబ్దమునందలి భారతదేశమునకును ననేక గొప్పగొప్ప విషయములలో విభిన్నత యేర్పడినను రెంటియందును నాడీయోగము విచ్ఛిన్నము కాలేదు.

ఆ యోగమే భారతవర్షమున నన్నిటికంటెను సత్యమైనది. ఆ యోగసంబంధమైన యితిహాసమే భారతవర్షముయొక్క యథార్థేతిహాసము. ఆ యోగము దేనిని పురస్కరించుకొని? రాష్ట్రీయస్వార్థమును పురస్కరించికొని కాదని ముందే తెలియఁజేసితిని.

ఒకే మాటలో చెప్పవలె ననిన చెప్పఁదగిన దేమన 'ధర్మమును పురస్కరించుకొని' యని.

అట్లైనను తప్పక తెలిసికొనవలసిన దేమన, పరివర్తన మనిన విచ్ఛేదము కాదని. శైశవమునుండి యౌవనమునకుఁ బరివర్తనము విచ్ఛిన్నతనుండి పొసఁగదు. యూరోపీయ ఇతిహాసము నందును రాష్ట్రీయప్రకృతిలో బహుతరమైన పరివర్తన ఘటిల్లినది. ఆ పరివర్తనలోనుండి పరిణతియొక్క రూపమును దర్శింపఁ జేయుటయే యైతిహాసికుల కార్యము.

యూరోపీయ జాతు లనేకయత్నములద్వారా ననేకపరివర్తనములనుండి ముఖ్యముగ రాష్ట్రనిర్మాణమునకు యత్నమొనర్చినవి. భారతవర్షీయులు నానాక్రియలనుండి, నానాపరివర్తనలనుండి ధర్మమునకు సమాజమునం దాకృతి నొసఁగుటకు యత్నించినారు. ఈ ఒక్క యత్నమునందే ప్రాచీనభారతమున కాధునికభారతముతో నైక్యము.

యూరోపునందు ధర్మప్రయత్న మాంశికభావమున పని చేసినది, రాష్ట్రప్రయత్నము సర్వాంగీణభావమున కార్యనిర్వాహణ మొనర్చినది. ధర్మ మచ్చట స్వాతంత్రభావమున నుద్భూతమైకూడ రాష్ట్రమున కంగ మైపోయినది. ఎచ్చట దైవవశమున నట్లు కాలేదో అచ్చట రాష్ట్రముతో ధర్మమునకు చిరస్థాయియైన విరోధము నిలిచిపోయినది.

మన దేశమునందు మొగలుల రాజ్యకాలమున శివాజీ నాశ్రయించికొని రాష్ట్రవిప్లవము తలయెత్తియుండి నప్పుడు, ఆ

యత్నము ధర్మమును లక్ష్యమునందుంచికొనుటను విస్మరింపలేదు. శివాజీ గురువైన రామదాసస్వామి ఈ ప్రయత్నమునందు ప్రధానావలంబనముగ నుండెను. అందుచే తెలియుచున్న దేమనిన, రాష్ట్రనిర్మాణ యత్నము భారతవర్షమున ధర్మమున కంగీభూతమై యొప్పిన దని.

పాలిటిక్స్, నేషన్ అను మాటలు యూరోపున కెట్లో, ధర్మ మను మాటయు భారతవర్షమున కట్లే. పాలిటిక్స్, నేషన్ యను మాటల కనువాదము భారతవర్షమున మన భాషలందు సంభవము కానట్లే ధర్మ శబ్దమునకు ప్రతిశబ్దము ఐరోపీయ భాషలందు వెదకి కనుగొనుట యసాధ్యము. ఇందుకే ధర్మమును ఇంగ్లీషునందలి 'రెలిజియన్' రూపమున కల్పించుకొని మనము తఱచు పొఱపాటు పడుచుందుము. కనుకనే ధర్మప్రయత్నము యొక్క యైక్యమే భారతవర్షముయొక్క ఐక్య మనినచో నది యస్పష్టముగ వినఁబడును.

మానవుఁడు ముఖ్యముగ నే భావమున నెట్టి ఫలితము నపేక్షించి కర్మపరుఁ డగునో యదియే యతని పరిచయము నొసఁగును. 'లాభము గడింతును' — ఈ లక్ష్యముతోను ధనము సంపాదింపవచ్చును. 'కల్యాణమును చేకూర్చెదను'—ఈ లక్ష్యముతోను ధనార్జన యొనర్పవచ్చును. ఏ వ్యక్తి కల్యాణమును లక్షించునో ధనార్జనయం దాతని కనేకములైన యప్రాసంగిక బాధలు సంభవించును. ఏ వ్యక్తి లాభమునుమాత్రమే లక్షించునో యతని పక్షమున నట్టి బాధ లెన్నడు తావే లేదు.

ఇప్పు డీక విషయ మేమన కల్యాణమును మన మేల మన్నింతుము ? అంతతః భారతవర్షము లాభముకంటె కల్యాణము నెక్కుడుగ, ప్రేయముకంటె శ్రేయము నెక్కుడుగ ఏల తెలిసికొని గౌరవించినదో యది భావించి తెలిసికొనదగిన విషయము.

ఏ వ్యక్తి కేవల మేకాకియో వానికి మంచిచెడు కర్మలేవియు లేవు. ఆత్మానాత్మయోగముననే మంచిచెడు కర్మలన్నియు నుద్భవించుచున్నవి. అందువలన మొదటనే యీ యాత్మానాత్మ సత్యసంబంధనిర్ణయ మావశ్యక మగును. ఈ సంబంధనిర్ణయమును, జీవితమునందలి వ్యవహారమునం దీ సంబంధమును స్వీకరించి నడచుట,యిదియే చిరకాలాగతమగు భారతవర్షముయొక్క సర్వప్రధానమైన ప్రయత్నవిషయమై యుండెను.

భారతవర్షమునం దాశ్చర్యకరమైన విషయ మేమన నిచ్చట భిన్నభిన్న సంప్రదాయము లీ సంబంధమును భిన్నభిన్న రూపములుగ నిర్ణయించినవి. కాని వ్యవహారమునం దొకే తావునకు వచ్చి సమైక్యముం జెందినవి. భిన్నభిన్న స్వతంత్రదృష్టులనుండి భారతవర్షమొకే విషయమును చెప్పినది.

ఒక సంప్రదాయము, ఆత్మానాత్మల మధ్య నెట్టి సత్యప్రభేదమును లేదని చెప్పినది. ఏ ప్రభేదము ప్రతీయమాన మగుచున్నదో దాని మూలమునందు 'అవిద్య' యున్న దని యీ సంప్రదాయముయొక్క సిద్ధాంతము.

కాని ఒక్కటిమాత్రమేయై రెండవది లేనేలేనిచో మంచిచెడ్డల కెట్టి స్థానము నుండనే యుండదు. కాని పరిష్కృతి యింత

సహజముగ లేదు. ఏ యజ్ఞాన మొకటిని రెండుగా నొనర్చినదో దానిని వినాశ మొనర్పవలయును, లేనిచో మాయాచక్రమునఁ బడిపోయిన నిఁక దుఃఖమున కంతుండదు. ఈ లక్ష్యము వైపు దృష్టినుంచి కర్మయొక్క మంచిచెడ్డలను స్థిరీకరింపవలయును.

మఱియొక సంప్రదాయము చెప్పున దేమన: 'ఇదిగో ఈ సంసారావర్తమున మనము వాసనలమూలమునఁ జిక్కుకొని దీని యందాబద్ధులమై తిరుగుచున్నాము, దుఃఖించుచున్నాము. ఒక కర్మద్వారా వేఱొక కర్మ, మఱియు నిట్లే అనంతకర్మశృంఖలలను రచించికొనుచు వచ్చుచున్నాము - ఈ కర్మపాశమును ఛేదించి ముక్తుఁడగుటయే మానవుని కేవలమాత్రమైన శ్రేయము' అని.

కాని, మఱి కర్మ యంతయు ముగిసిపోవలెను గదా! అది కాదు. నిష్కృతి యంత సహజము కాదు. కర్మయొక్క దుశ్ఛేద బంధనములు క్రమముగ శిథిలము లగుచుండునటుల కర్మను నియమించవలసియున్నది. ఈవైపు లక్ష్యముంచి ఏ కర్మ శుభమైనది, యే కర్మ అశుభమైనది, దానిని స్థిర మొనర్చికొనవలయును.

మఱియొక సంప్రదాయము చెప్పున దేమనిన, యీ సంసారము భగవానుని లీల. ఈ లీలకు మూలమునం దాయన ప్రేమను, ఆనందమును అనుభవింపగల్గినచో మాత్రమే మనకు సార్థకత యని. ఈ సార్థకతయొక్క యుపాయముకూడ పూర్వోక్తమైన సంప్రదాయద్వితయోపాయములనుండి వస్తుతః భిన్నము కాదు. నిజవాసనలను ఖర్వ మొనర్చికొనఁజాలనిచో భగవానుని

యిచ్ఛ ననుభవమునకుఁ దెచ్చికొనఁజాలము. భగవానుని యిచ్ఛ యందు నిజేచ్ఛకు ముక్తిదానమే నిష్కృతి. ఆ ముక్తి వైపు లక్ష్యమునుంచియే కర్మయందలి శుభాశుభములను స్థిర మొనర్చి కొనవలసి యున్నది.

ఎవ రద్వైతవాదమును లక్ష్యమునం దిడుకొనినారో వారును వాసనామోహమును ఛేదన మొనర్చుటయం దుద్యతులే. ఎవరు కర్మయొక్క యనంతశృంఖలములనుండి ముక్తిని కోరుచున్నారో వారును వాసనల నుత్పాటిత మొనర్చుట కభిలషించుచున్నారు. భగవానుని ప్రేమయం దెవ్వరు తమ్ము తాము సమ్మిశ్రిత మొనర్చికొనుటయే శ్రేయ మని భావించుచున్నారో, వారును విషయవాసనలు తుచ్ఛములని, విసర్జింపఁదగిన వనియే వాక్రుచ్చుచున్నారు.

ఈ భిన్నభిన్న సంప్రదాయములకుఁ జెందిన యుపదేశములు కేవలము మనకు జ్ఞానవిషయములుమాత్ర మగుచో మనలో పరస్పరము పార్థక్యమున కవధు లుండెడివి కావు. కాని యీ భిన్నభిన్న సంప్రదాయసమూహములు వాని భిన్నభిన్న తత్త్వములను కర్మ కనుసంధింపఁజేయుటకై యత్న మొనర్చినవి. ఆ తత్త్వ మెంత సూక్ష్మమైన నగుగాక, స్థూలమైన నగుగాక, ఆ తత్త్వమును వ్యవహారమునం దనుసరించుటకై యెంత దూరమైన పోవలసిన యవసర ముండుగాక, మన గురుజనసమూహము సమస్తమును స్వీకరించి, యా తత్త్వమును కర్మద్వారా సఫల మొనర్చుటకై యత్నించిరి. భారతవర్ష మే గొప్పవిషయమును

అసాధ్య మని గాని, సంసారయాత్రతో నసంగతమైన దని గాని, యెన్నడును భీరుత్వముతో విషయము విషయముకొఱకని వదలి వేయ లేదు. అందుచే నొకకాలమున, ఏ భారతవర్షము మాంసాశిగ నుండెనో, ఆ భారతవర్షమే నే డించుమించు సర్వత్ర నిరామిషాశియై వర్తిల్లుచున్నది. జగత్తునం దిట్టి దృష్టాంతము లితరత్ర నెచ్చటను లభింపవు. ఏ యూరోపు జాతిగతమైన సముదయపరివర్తనమూలమునందు సౌకర్యమును మాత్రమే లక్షించునో, ఆ యూరోపువాసులు కృషివ్యాప్తిసహకారము నుద్దేశించి భారతవర్ష మార్థికకారణములవలన గోమాంసభక్షణమును మానివేసిన దనవచ్చును. కాని మనుధర్మశాస్త్రము మొదలైనవాని విధానము లెట్లున్నను నితరవిధములైన మాంసాహారమును, యింత యెందుకు, మత్స్యభోజనముకూడ భారతవర్షమున ననేకప్రదేశము లందు లోపించిపోయినది. ఏ ప్రాణిని హింసింపకుము, - ఈ యుపదేశము జైనులలో నెంతగా పాలింపఁబడుచున్న దనిన అది కేవలము సౌకర్యము దెసనుండి నితాంత మతిశయముగ భావించకుండ నుండుటకు వీలే లేదు.

ఎట్లైనను, తత్త్వజ్ఞాన మెంత దూరము ప్రసరించినదో భారతవర్షము కర్మనుగూడ నంత పర్యంతము లాగికొని పోయినది. భారతవర్షము తత్త్వముతో కర్మకభేదసాధనమును పాటించినది. అందువలన మన దేశమున కర్మయే ధర్మమైనది. మన నిర్వచన మేమన, మానవునియొక్క కర్మకు చరమలక్ష్యము కర్మనుండి ముక్తి. ముక్తిలక్ష్యముగ కర్మ యొనర్చుటయే ధర్మము.

తత్త్వమునందు మన కెంతెంత పార్థక్య మున్నను కర్మ యందు మన కైక్య మున్నది. అద్వైతానుభూతియందు ముక్తి యనుము, లేక విగతసంస్కారనిర్మాణమునందే ముక్తి యనుము, లేక భగవానుని యపరిమేయప్రేమానందమునందే ముక్తి యనుము, ప్రకృతిభేదమున నే ముక్త్యాదర్శ మెవరి నెట్లాక ర్షించినను, ఆ ముక్తిపథమున సంచరించు నుపాయములయందొక యేకత యున్నది. ఆ యైక్య మింకేమియు కాదు, సమస్త కర్మను నివృత్తి కభిముఖ మొనర్చుట. సోపాన మెట్లు సోపానాతిక్రమణమున కుపాయమో, భారతవర్షమున కర్మ యట్లే కర్మ నతిక్రమించుట కుపాయము. మన సమస్త శాస్త్రములందును, పురాణములందును, యిట్టి యుపదేశములే యున్నవి. మన సమాజ మీ భావములపైననే ప్రతిష్ఠితమై యున్నది.

యూరోపు కర్మను కర్మనుండి ముక్తికొఱకు సోపాన మొనర్చలేదు. కర్మనే లక్షించినది. అందుచే యూరోపునందు కర్మసంగ్రామమున కంతము లేదు; అచ్చట కర్మ క్రమశః విచిత్రమును, విపులము నై యెసఁగుచున్నది. కృతకార్యు లగుటయే యచ్చటి సర్వుల యుద్దేశ్యము. యూరోపు యితిహాసము కర్మ యొక్క యితిహాసము.

యూరోపు కర్మనే గొప్పగ చూచినది. కనుక కర్మ యొనర్చుటలో నది స్వాధీనత నభిలషించినది. మన కేది యిష్టమో మనము దాని నాచరింతుము; ఈ స్వేచ్ఛ యెచ్చట ఇతరుల కర్మపరతయందలి స్వాధీనతను హానన మొనర్చునో కేవల మచ్చటనే

చట్టముయొక్క ప్రయోజన మున్నది. ఈ ధర్మశాసనమునకు వ్యతిరేకముగ సమాజమునందు ప్రత్యేకవ్యక్తికి యథాసంభవమైన స్వాధీనత యుండుటయే యసంభవము. అందుచే నైరోపీయసమాజములో సమస్తశాసనములును, శాసనాభావమును ప్రత్యేకవ్యక్తియొక్క యిచ్ఛను స్వచ్ఛంద మొనర్చుటకై కల్పింపఁబడినవి.

భారతవర్షము స్వచ్ఛందతను వాంఛించినది. కాని యా స్వచ్ఛందత పూర్తిగ కర్మనుండి స్వచ్ఛందత. ప్రపంచ మను దానియందు కర్మయే వస్తుతః కర్త యనియు, మనుష్యుఁడు కేవలము దానికి వాహకుఁ డనియు మనకు తెలియును. జన్మనుండి మృత్యువు వఱకు మన మొక వాసననుండి వేఱొక వాసనను, ఒకకర్మనుండి వేఱొక కర్మను మోసికొని పోవుదుము, విశ్రాంతి తీసికొను సమయము మనకు లేదు; అటుపై నా కర్మభారము నితరుల మెడకు చుట్టి, హఠాత్తుగ మృత్యువువాతఁ బడిపోవుచుందుము. ఈ వాసనాతాడనముచే జీవిత మంతయు నంతులేని కర్మ యొనర్చి యేగుట, దీనికి అవిరామదాసత్వ మొనర్చుటనే భారతవర్ష ముచ్ఛేద మొనర్ప నెంచెను.

ఈ లక్ష్యమునందలి పార్థక్యవశముననే యూరోపు వాసనలకు యథాసంభవముగ స్వేచ్ఛ నొసఁగినది. మనము వాసనలను యథాసంభవముగ ఖర్వ మొనర్చినాము. వాసనయే నాటికిని శాంతి కాస్పదము కాదు. పరిణామహీనమైన కర్మ ప్రవృత్తినే ప్రేరేపించును, అను విషయమే కర్మయొక్క దారా

త్మ్యముగ భావించి మన మసహిష్ణుల మగుదుము. వాసన లెట్టి పరిణామమునకును తీసికొనిపోవు. అవి నియతము, మన ప్రయాసము నతిక్రమించి యుంచును. ఇదియే వాని గౌరవ మని యూరోపు అనును. ప్రాప్తి కాదు సంధానమే యానంద మని యూరోపు సూక్తి. మీరు ప్రాప్తి యను దానియం దానందము లేదు. కారణ మేమన నా ప్రాప్తియందు సంధానమున కంతము లేదని భారతవర్ష మనును. ఆ ప్రాప్తి మనలను మఱియొక సంధానము వైపునకు లాగికొనిపోవును. ప్రతి ప్రాప్తిని పరిణామ మని భ్రమపడుదుము. అటుతరువాత నది పరిణామమే కాదని గ్రహింతుము. ఏ ప్రాప్తియందు మనకు శాంతి యున్న దనియు, మన సంధానమున కంత ముండుననియు భ్రమింతుమో, ఆ భ్రమయే దానినుండి మనలను భ్రష్టుల నొనర్చును.— మన కే రూపమునను ముక్తి నీయదు. ఏ వాసన ముక్తికి విరోధమో, ఆ వాసననే మనము బలహీన మొనర్తుము. మనము కర్మను జయింపనీయము. కర్మపై విజయమును సాధింతుము.

మన గార్హస్థ్యము, సన్న్యాసము, మన యాహారవిహారములందలి నియమసంయమములు, మన బైరాగులు, భిక్షుకుల గానమునుండి తత్త్వజ్ఞానుల శాస్త్రవ్యాఖ్యానముల పర్యంతము, సర్వత్ర నీ భావముల యాధిపత్యమే. కృషీవలునినుండి పండితుని వఱకు నెల్లరును 'మనము దుర్లభమైన మానవజన్మ మెత్తినాము. బుద్ధిపూర్వకముగ ముక్తిపథమును గ్రహించుటకొఱకు, సంసారమునందలి శాశ్వతావర్తముయొక్క యాకర్షణనుండి బయటపడుటకునే!' అని చెప్పుచున్నారు.

సంస్కృతభాషయందు 'భవ'- శబ్దమునకు ధాత్వర్థము, 'అగుట' యనునది. భవబంధనము అనగా అగుట యను బంధమున. దానిని మనము ఛేదింపఁగోరెదము. యూరోపు విశేషించి 'యగుటకు' వాంఛించును. మనము పూర్తిగ 'కాకుండుటకు' వాంఛింతుము.

ఇట్టి భయంకరమైన స్వాచ్ఛందతాప్రయత్నముయొక్క మంచిచెడ్డలను గూర్చిన మీమాంస చాల కఠినమైనది. ఇట్టి యనాసక్తి యెవరిదో, స్వభావసిద్ధముగ నాసక్తులైనవారి సంసర్గమునందు వారికి విపత్తు ఘటింపవచ్చును; ఇంత యేల, వారి యవసానమునకే దారి తీయ వచ్చును. అపరపక్షమున చావు బ్రతుకులే సార్థకతకు చరమపరీక్ష కాదని చెప్పఁదగియున్నది. ఫ్రాన్సు భీషణమైన రాష్ట్రవిప్లవములో స్వాచ్ఛందత యను విశేషమైన యొకానొక యాదర్శమును సాధించుటకై యత్నించి యుండెను. ఆ యత్నము ఇంచుమించు దాని కాత్మహత్యాసదృశమైనది – అది నశించిపోయి యుండినచో దాని గౌరవమునకేమైన లఘుత్వ మొదవెడిదా? ఒక మేధావియైన వ్యక్తిఁ నుద్ధరించుయత్నములో నొక వ్యక్తి ప్రాణమును కోల్పోయినాఁడు, వేఱొక వ్యక్తి తీరమున నిలిచియున్నాఁడు – అందువలన నుద్ధారప్రయత్నమును మృత్యుపరిణామముద్వారా విచారించి ధిక్కారమొనర్పవలసినదా? నేఁడు పృథ్వియం దెల్లయెడలను వాసనాగ్నిని ప్రబల మొనర్చుటయును, కర్మదౌరాత్మ్యము నుత్కటమొనర్చుటయు జరుగుచున్నది. నేఁడు భారతవర్షము జడభావమున

గాక, మూఢభావమున గాక జాగరితమైన సచేతనభావమున వాసనాబంధముక్తియొక్క యాదర్శమును, శాంతియొక్క జయపతాకను, యీ పృథ్వీవ్యాపియైన రక్తాక్తవిక్షోభమున కూర్ధ్వముగ నవిచలితమైన దృఢహస్తముతో ధారణ మొనర్చి మరణింపఁగలిగినచో నితరు లెల్లరు దాని నెంత ధిక్కార మొనర్చినను, ఆ ప్రయత్నమునందు ఘటిల్లిన మృత్యువుకూడ శ్రేయమే యగును.

కాని యీ తర్క మిచ్చుట విస్తార మొనర్చుట కిది స్థానము కాదు. దరహామున చెప్పఁదగిన దేమన యూరోపుచరిత్రతో మన చరిత్ర కైక్య మెన్నటికి పొసఁగ దను విషయమును మనము తిరిగితిరిగి విస్మరింతుము. ఏ యైక్యసూత్రమున భారతవర్షముయొక్క యతీతభవిష్యత్తులు సంఘటితములో దానిని యథార్థభావమున ననుసరింప నెంచినచో మన శాస్త్రములు, పురాణములు, కావ్యములు సామాజికానుష్ఠానములయందు ప్రవేశింపవలసి యుండును. రాజవంశావళికొఱకై వృథా కాలయాపన మొనర్చి సంచరించుచో విశేషలాభ మేమియు చేకూరదు. ఐరోపీయేతిహాసాదర్శముతో భారతవర్షేతిహాసమును రచన యొనర్పవలయు నను విషయమును మనము పూర్తిగ విస్మరింపవలయును.

ఈ యితిహాసమున కెన్నో యుపకరణములు బౌద్ధశాస్త్రములలం దాబద్ధమై యున్న వను విషయమున నెట్టి సందేహమును లేదు. మన దేశమునందు బహుకాలమునుండి యనాదృతమై

గాక, మూఢభావమున గాక జాగరితమైన సచేతనభావమున వాసనాబంధముక్తియొక్క యాదర్శమును, శాంతియొక్క జయ పతాకను, యీ పృథ్వీవ్యాపియైన రక్తాక్తవిక్షోభమున కూర్ధ్వ ముగ నవిచలితమైన దృఢహస్తముతో ధారణ మొనర్చి మర ణింపఁగలిగినచో నితరు లెల్లరు దాని నెంత ధిక్కార మొనర్చి నను, ఆ ప్రయత్నమునందు ఘటిల్లిన మృత్యువుకూడ శ్రేయమే యగును.

కాని యీ తర్క మిచ్చుట విస్తార మొనర్చుట కిది స్థానము కాదు. దరహాసమున చెప్పఁదగిన దేమన యూరోపుచరి త్రతో మన చరిత్ర కైక్య మెన్నటికి పొసఁగ దను విషయమును మనము తిరిగితిరిగి విస్మరింతుము. ఏ యైక్యసూత్రమున భారత వర్షముయొక్క యతీతభవిష్యత్తులు సంఘటితములో దానిని యథార్థభావమున ననుసరింప నెంచినచో మన శాస్త్రములు, పురాణములు, కావ్యములు సామాజికానుష్ఠానములయందు ప్రవేశింపవలసి యుండును. రాజవంశావళికొఱకై వృథా కాల యాపన మొనర్చి సంచరించుచో విశేషలాభ మేమియు చేకూ రదు. ఐరోపీయేతిహాసాదర్శముతో భారతవర్షేతిహాసమును రచన యొనర్పవలయు నను విషయమును మనము పూర్తిగ విస్మరింపవలయును.

ఈ యితిహాసమున కెన్నో యుపకరణములు బౌద్ధశాస్త్ర ములం దాబద్ధమై యున్న వను విషయమున నెట్టి సందేహమును లేదు. మన దేశమునందు బహుకాలమునుండి యనాదృతమై

కావ్యప్రపంచమున నుపేక్షితలు

వాల్మీకి తన కల్పనాప్రవాహమునందలి కరుణవారి నంతయు కేవలము జానకీయొక్క పుణ్యాభిషేకమునందే నిశ్శేషమొనర్చివైచెను. కాని మఱియుక మ్లానముఖియు నైహికమైన సర్వసుఖములనుండి వంచితయు నైన రాజవధువు సీతాదేవియొక్క ఛాయాతలమున నవకుంఠితయై నిలచియున్నది. కవి కమండలమునుండి యభిషేకవారి యొక బిందువైనను నామె చిరదుఃఖాభితప్తనమ్రలలాటమున నెందుకు సించితము కాలేదు? ఆహా! అవ్యక్తవేదనాదేవీ! ఊర్మిళా! నీవు ప్రత్యూషతారవలె మహాకావ్యముయొక్క సుమేరుశిఖరమున నొక్కమారుమాత్ర ముదయించియుంటివి. అటుతరువాత నరుణాలోకమున నిఁక నిన్ను దర్శించుటే యసంభవమైపోయినది. నీ యుదయాచల మెక్కడ? నీ యస్తాచల మెచ్చట? దాని నడుగుటకైనను అందఱు విస్మృతిఁ జెందినారు.

కావ్యప్రపంచమునం దొకరిద్దఱు రమణీమణు లున్నారు. వారు కవిచేత సంపూర్ణముగ నుపేక్షితలై కూడ యమరలోకమునుండి భ్రష్టలు కాలేదు. పక్షపాతకృపణమైన కావ్యము వారి కొఱకైన స్థానమును సంకోచింపఁజేసినది కావుననే పాఠకహృదయము ముందునకు వచ్చి వారి కాసనము నొసఁగినది.

కావ్యప్రపంచమున నుపేక్షితలు

వాల్మీకి తన కల్పనాప్రవాహమునందలి కరుణవారి నంతయు కేవలము జానకియొక్క పుణ్యాభిషేకమునందే నిశ్శేషమొనర్చివైచెను. కాని మఱియొక మ్లానముఖియు నైహికమైన సర్వసుఖములనుండి వంచితయు నైన రాజవధువు సీతాదేవియొక్క ఛాయాతలమున నవకుంఠితయై నిలచియున్నది. కవి కమండలమునుండి యభిషేకవారి యొక బిందువైనను నామె చిరదుఃఖాభితప్తనమ్రలలాటమున నెందుకు సించితము కాలేదు? ఆహా! అవ్యక్తవేదనాదేవీ! ఊర్మిళా! నీవు ప్రత్యూషతారవలె మహాకావ్యముయొక్క సుమేరుశిఖరమున నొక్కమారుమాత్ర ముదయించియుంటివి. అటుతరువాత నరుణాలోకమున నిఁక నిన్ను దర్శించుటే యసంభవ మైపోయినది. నీ యుదయాచల మెక్కడ? నీ యస్తాచల మెచ్చట? దాని నడుగుటకైనను అందఱు విస్మృతిఁ జెందినారు.

కావ్యప్రపంచమునం దొకరిద్దఱు రమణీమణు లున్నారు. వారు కవిచేత సంపూర్ణముగ నుపేక్షితలై కూడ యమరలోకమునుండి భ్రష్టలు కాలేదు. పక్షపాతకృపణమైన కావ్యము వారి కొఱకైన స్థానమును సంకోచింపఁజేసినది కావుననే పాఠకహృదయము ముందునకు వచ్చి వారి ఆసనము నొసఁగినది.

పతిగర్వితయగు క్షత్రియనారియొక్క దీప్తతేజ మీ తరుణకోమల నామముద్వారా నడుగడుగున కుంటువడెడిది.

అందువలన నామము కొఱకు వాల్మీకియెడల కృతజ్ఞుఁడనై యున్నాను. కవికులగురు వీమె విషయమున చాల నవిచార మొనర్చినాఁడు, కాని దైవికముగ నీమె నామము మాండవి లేక శ్రుతకీర్తిగ నుంచలేదు. అది యొక విశేషసౌభాగ్యము. మాండ వీశ్రుతకీర్తుల సంబంధముగ మన కేమియుఁ దెలియదు, తెలిసి కొనుటయందు కుతూహలమును లేదు.

ఊర్మిళను మనము విదేహనగరమునందలి వివాహమంట మున వధూరూపమున చూచినాము. అటుపై నామె రఘుకుల మునందు సువిపులాంతఃపురమున ప్రవేశించిన తరువాత నిఁక నొక్క దినమున నైనను యామెను చూచినట్లు జ్ఞాపకము లేదు. వివాహసభయందలి యామె వధూవేషముయొక్క చిత్రమే మనస్సునం దంకితమై నిలిచినది. ఊర్మిళ చిరవధువు – నిరంతరావ కుంఠిత, నిశ్శబ్దచారిణి. భవభూతియొక్క కావ్యమునందును ఆమె యా చిత్రమే ముహూర్తమాత్రము ప్రకాశితమైనది. సీత కేవ లము స్నేహకౌతుకమున నొకమారుమాత్ర మామె చిత్రముపై తర్జని నుంచి మఱఁదిని ప్రశ్నించెను: 'వత్సా ! ఈమె యెవరు ?' అని. లక్ష్మణుఁడు లజ్జితహాసమున మనస్సునం దనుకొనెను.'ఓహో! ఊర్మిళవిషయము పూజ్యురా లడుగుచున్నది' అని, తక్షణము లజ్జతో నా చిత్రపటమును మూసివేసెను. తరువాత నిఁక రామ చంద్రుని యింత విచిత్రమైన సుఖదుఃఖచిత్రపటశ్రేణియం దిక

నొక్కమారును కౌతూహలముతో కూడిన యెవరి యంగుళియు నీ చిత్రముపై మఱి పడలేదు. ఆమెమాత్రము కేవలము వధువైన ఊర్మిళమాత్రమే !

తరుణశుభ్రఫాలభాగమున నే దినమున ప్రథమసిందూర బిందువును ధరించెనో కాని ఊర్మిళ చిరకాలము నానాటి నవ వధువే. కాని రామాభిషేకమంగళాచరణప్రయత్నమునం దే దినమున నంతఃపురస్త్రీలు నిమగ్నలై యుండిరో యా దినమున నీ వధువును సీమంతముపై నవ్గుంఠన మొనర్చుకొని రఘుకుల లక్ష్ములతోపాటు ప్రసన్నకల్యాణవదనముతో మాంగళ్యరచన యందు నిమగ్న కాలేదా ? ఇఁక నే దినమున నయోధ్య నంధకారమునఁ ద్రోసి రాజభ్రాత లిరువురును సీతాదేవిని వెంట నిడుకొని, తాపసవేషములతో గృహము వీడి బయలువెడలిరో యా దినమున నూర్మిళావధువు రాజహర్మ్యమునందలి యే నిభృతశయనాగారమునందు వివిక్తశయ్యపై వృంతచ్యుతముకుళమువలె లుంఠితయై పడియుండెనో దాని నెవ్వరైన ఎఱుఁగుదురా? ఆ దినమున నా విశ్వవ్యాప్తమైన విలాపమునం దీ విదీర్యమాణమైన చిన్ని కోమలహృదయమునందలి సహింపరాని శోకము నెవరు చూడఁ గల్గిరి ? ఏ ఋషికవి క్రౌంచవిరహిణియొక్క వైధవ్యదుఃఖమును ముహూర్తమాత్రముకూడ సహింపఁజాలకపోయెనో ఆయనయైన ఆమెపై నొకమారు దృష్టిపాత మొనర్చి చూడలేదు.

లక్ష్మణుఁడు రామునికొఱ కాత్మత్యాగసాధన మొనర్చియుండెను. ఆ గౌరవము భారతవర్షమునందలి ప్రతిగృహము

నందును నేఁడుసైతము ఘోషింపఁబడుచునే యున్నది. కాని సీతకొఱకైన యూర్మిళ యాత్మత్యాగము కేవలము ప్రపంచము నందే కాదు, కావ్యమునందుకూడ స్పృశింపఁబడలేదు. లక్ష్మణుఁడు తన దేవతాయుగళముకొఱకు స్వయముగఁ దన్ను తా నుత్సర్గమొనర్చికొని యుండెను. ఊర్మిళ అంతకంటె నధికముగ తన భర్తనే దాన మొసఁగియుండెను. ఆ విషయము కావ్యమునందు వ్రాయఁబడ లేదు. సీతయొక్క యశ్రుజలమునం దూర్మిళ సంపూర్ణముగ కొట్టుకొనిపోయెను.

లక్ష్మణుఁడు పదునాలుగు సంవత్సరములు తన యుపాస్య ప్రియసోదరుని ప్రియకార్యసాధన యందు నియుక్తుఁడై యుండెను; నారీజీవితమునందలి శ్రేష్ఠమైన యా పదునాలుగు వత్సరము లెట్లు గడిచిపోయినవి! భర్తతోనైన ప్రథమతమ మధురతమమైన పరిచయారంభసమయమున లజ్జాయుతమైన నవప్రేమ యం దామోదితమై వికాసోన్ముఖమైన హృదయముకుళమును తీసికొని ఆ ముహూర్తమునందే లక్ష్మణుఁడు సీతాదేవి యరుణ చరణక్షేపమునందు దృష్టినుంచి వనమున కేగెను. తిరిగి వచ్చు నప్పటికి నవవధువుయొక్క చిరప్రణయాలోకవంచితహృదయము నం దా నవీనత యుండియుండెనా? సీతాదేవి దుఃఖముతో నూర్మిళ దుఃఖము నేరైన పోల్చిచూచెద రని కాబోలు కవి సీతయొక్క స్వర్ణమందిరమునుండి యీ శోకోజ్జ్వలమైన మహా దుఃఖినిని సంపూర్ణముగ బయటకు పంపివేసెను! జానకీపాదపీఠ పార్శ్వమునందు సైతము కూర్చుండఁబెట్టుటకు సాహసించ లేదు.

సంస్కృతకావ్యములయందలి మఱి యిద్దరు తపస్వినులు మన చిత్తక్షేత్రమున తపోవనమును రచించికొని యందు నివసించుచున్నారు. వారిరువురు ప్రియంవదయు, అనసూయయు. వారు భర్తృగృహగామినియైన శకుంతలను సాగనంపి మార్గమధ్యమునుండి యేడ్చుచు నేడ్చుచు మరలి వచ్చిరి. నాటకమునం దిఁక ప్రవేశించ లేదు. సరాసరి మన హృదయములందుఁ బ్రవేశించి యాశ్రయగ్రహణ మొనర్చినారు.

కావ్యమునం దెల్లరకును సమానప్రవేశ ముండఁజాల దని యెఱుఁగుదును. కఠినహృదయుఁడైన కవి తన నాయికానాయకులకొఱ కెన్ని యక్షయప్రతిమలను నిర్మించి నిర్మించి, నిర్మమచిత్తముతో విసర్జన మొనర్చును! కాని యతఁడు, ఎచ్చట నెవరిని కావ్యమున కవసరమని తెలిసికొని నిశ్శేష మొనర్చివేయునో యచ్చటనే వారి కంతమగునా? దీప్తరోషులైన ఋషిపుత్రద్వయమును, హతబుద్ధియైన గౌతమియు తపోవనమునకు తిరిగి వచ్చి, యుత్సుకలును నుత్కంఠితలును అగు నిరువురు సఖులకును రాజసభయందలి వృత్తాంతమును తెలియఁజేసి నప్పుడు వారి కేమైనదో యీ విషయము శకుంతలానాటకము నెడల పూర్తిగా ననావశ్యకము. కాని అందుకని యీ యకథితమును, యమేయమును నైన వేదన యచ్చటనే సమసిపోయినదా? మన హృదయకుహరములందు ఛందోహీనముగ, భాషాహీనముగ చిరకాల ముద్భ్రాంతమై తిరుగుచుండుట లేదా?

కావ్యము వజ్రపు తునుకవలె కఠినము. అనసూయా ప్రియంవదలు శకుంతల కెట్టివారో యాలోచించి చూచినప్పుడు, ఆ కణ్వదుహితయొక్క పరమదుఃఖసమయమునందే యా సఖీ ద్వయమును, అనావశ్యక మను నపవాద మిచ్చి సంపూర్ణముగ వర్జించివేయుట కావ్యము విషయమున న్యాయవిచారసంగతము కావచ్చును, కాని యది నిరతిశయమైన నిష్ఠురము.

శకుంతలయొక్క సుఖ సౌందర్యములను గౌరవగరిమను వృద్ధినొందించుటకొఱకే యీ రెండు లావణ్యప్రతిమలును తమ సమస్తముతో నామెను వేష్టన మొనర్చియుండెను. మువ్వురు సఖీమణులును జలఘటములతో నకాలవికసితనవమాలతీతలము నకు వచ్చి నిల్చినప్పుడు దుష్యంతుఁడు ఒక్క శకుంతలను మాత్రమే ప్రేమించియుండెనా? ఈ యిరువురును తాపసీసఖులు. ఒక్క శకుంతల శకుంతలయందలి తృతీయాంశము మాత్రమే. శకుంతలయం దధికాంశములు ప్రియంవదా అనసూయలు. శకుంతలయే అందఱికంటెను తక్కువ. మూఁడువంతులు ప్రేమాలాపమును వా రిరువురే సంపన్న మొనర్చిరి. తృతీయాంకమునందెచ్చట యేకాకినియైన శకుంతలతో దుష్యంతునిదైన ప్రేమాకులత వర్ణింపఁబడినదో యచ్చట కవి హీనబలుఁడై పోయెను. ఎట్లో త్వరపడి గౌతమిని ప్రవేశింపఁజేసి యతడు రక్షను పొందినాఁడు. కారణ మేమన శకుంతల నావృత మొనర్చి సంపూర్ణముగ నొనర్చినవా రచ్చట లేకుండిరి. వృంతచ్యుతకుసుమము దివాకాలమునందలి ప్రఖరమైన యాలోకమును సహించికొనఁ

జాలదు. వృంతబంధమును, ఈషత్పల్లవాంతరాళమును మించి యా యాలోకము దానిపై నంతగా కమనీయమైన కోమల భావమున బ్రసరింపదు. నాటకమునందలి యా కొన్ని పత్రములలో సఖీవిరహితమైన శకుంతల యెంతో స్పష్టరూపమున నసహాయ, యసంపూర్ణ, యనావృతభావమున కంటఁబడును. ఆమె దెస బాగుగ చూచుటకు సంకోచ మొదవును. అవాంతరముగ ఆర్యయైన గౌతమియొక్క యావిర్భావమున పాఠకుఁడు మాత్రమే మనస్సునందు విశ్రాంతిలాభము నొందును.

రాజసభయందు దుష్యంతుడు శకుంతలను పోల్చికొనఁజాలకపోవుటకు ప్రధానకారణ మామె వెంట ననసూయాప్రియంవదలు లేకుండుటయే యనిపించును. ఈమె తపోవనమునకు వెలుపల, అందును శకుంతల ఖండిత- పోల్చుట కష్టమే కావచ్చును.

శకుంతల సమ్మానితురాలై ప్రస్థాన మొనర్చెను. తరువాత సఖులు తపోవనమునకు మరలివచ్చిరి. అప్పు డిఁక వారికి శైశవసహచారిణియైన శకుంతలనుగూర్చిన విరహదుఃఖము మాత్రమేనా ? శకుంతల యభావముకాక నింతలో తపోవనమునం దిఁక నెట్టి పరివర్తనయు జరుగనే లేదా ? ఆహా, వారు జ్ఞానవృక్షముయొక్క ఫలముల నారగించుచున్నారు. దేని నెఱుఁగరో దానిని తెలిసికొనినారు. కావ్యమునందలి కాల్పనికనాయికయొక్క వివరణమును పఠించికాదు, వారికి ప్రియతమమైన చెలికత్తె హృదయమునం దవతరణ మొనర్చినది ! ఇప్పటినుండి యపరాహ్ణమున నాలవాలమునందు జలసేచన మొనర్చుటను మధ్యమధ్య వారు

మరచిపోకుందురా ? వారిప్పుడు మధ్యమధ్య పత్రములయొక్క మర్మరధ్వనికి చకితలై యశోకతరువు నంతరాళమున ప్రచ్ఛన్నమైన యొకానొక యాగంతుకుని యాశంకించరా ? మృగశిశు వింక వారి పరిపూర్ణాదరమును పొందునా ?

ఇప్పు డా సఖీభావనిర్ముక్తలును, స్వతంత్రలును నగు ననసూయాప్రియంవదలను మర్మరితతపోవనమునందు తమ జీవన గాథాసూత్రమునం దన్వేషించి వచ్చెదను. వా రేమియు ఛాయలు కారుగదా! శకుంతల వెనువెంట నొక దిగంతమునుండి వేఱొక దిగంతమునకు వా రస్తంగతలు కాలేదుకదా. వారు సచేతనలు, మూర్తిమతులు. రచితమైన కావ్యమునకు వెలుపల, అనభినీత నాటకమునందలి నేపథ్యమునం దిప్పుడు వారు వృద్ధిం జెందినారు. అతిపినద్ధములైన వల్కలము లిప్పు డింక వారి యౌవనమును బంధించి యుంచఁజాల కున్నవి. ఇప్పు డింక వారి మధురహాసముపై నంతర్ఘనమైన భావావేగము నవవర్షాసమయప్రథమమేఘమాలవలె నశ్రుగంభీరచ్ఛాయను నిక్షేపించినది. ఇప్పు డింక నొక్కొక్క దినమున నా యన్యమనస్కలయొక్క యుటజప్రాంగణమునుండి అతిథులు వచ్చి తిరిగిపోయెదరు. మనమును తిరిగి వచ్చినాము.

సంస్కృతసాహిత్యమునందు మఱియొక యనాదృతవ్యక్తి యున్నది. ఆమెతో పాఠకులకు పరిచయమును కలుగఁజేయుటకు నేను సంకోచించుచున్నాను. ఆమె మఱెవరును కాదు, కాదంబరీ చరిత్రమునందలి పత్రలేఖ యామె. ఆమె యెచ్చట ప్రవేశించి

మరచిపోకుందురా ? వారిప్పుడు మధ్యమధ్య పత్రములయొక్క మర్మరధ్వనికి చకితలై యశోకతరువు నంతరాళమున ప్రచ్ఛన్నమైన యొకానొక యాగంతుకుని యాశంకించరా ? మృగశిశువిఁక వారి పరిపూర్ణాదరమును పొందునా ?

ఇప్పుడా సఖీభావనిర్ముక్తలును, స్వతంత్రలును నగు ననసూయాప్రియంవదలను మర్మరితతపోవనమునందు తమ జీవనగాథాసూత్రమునం దన్వేషించి వచ్చెదను. వా రేమియు ఛాయలు కారుగదా! శకుంతల వెనువెంట నొక దిగంతమునుండి వేఱొక దిగంతమునకు వా రస్తంగతలు కాలేదుకదా. వారు సచేతనలు, మూర్తిమతులు. రచితమైన కావ్యమునకు వెలుపల, అనభినీత నాటకమునందలి నేపథ్యమునం దిప్పుడు వారు వృద్ధిఁ జెందినారు. అతిపినద్ధములైన వల్కలము లిప్పు డిఁక వారి యౌవనమును బంధించి యుంచఁజాల కున్నవి. ఇప్పు డిఁక వారి మధురహాసముపై నంతర్ఘనమైన భావావేగము నవవర్షాసమయప్రథమమేఘమాలవలె నశ్రుగంభీరచ్ఛాయను నిక్షేపించినది. ఇప్పు డిఁక నొక్కొక్క దినమున నా యన్యమనస్కులయొక్క యుటజప్రాంగణమునుండి అతిథులు వచ్చి తిరిగిపోయెదరు. మనమును తిరిగి వచ్చినాము.

సంస్కృతసాహిత్యమునందు మఱియొక యనాదృతవ్యక్తి యున్నది. ఆమెతో పాఠకులకు పరిచయమును కలుగఁజేయుటకు నేను సంకోచించుచున్నాను. ఆమె మఱెవరును కాదు, కాదంబరీ చరిత్రమునందలి పత్రలేఖ యామె. ఆమె యెచ్చట ప్రవేశించి

కంచుకి ప్రణామ మొనర్చి క్షితితలమున దక్షిణహస్తము నుంచి జ్ఞాపన మొనర్చెను. 'కుమారా, తమ జనయిత్రి మహాదేవి విలాసవతి తెలియఁజేయు చున్నది: ఈ కన్య పరాజితుండైన కులూతేశ్వరుని కుమార్తె. ఈమె బంది, యీమె పేరు పత్రలేఖ. ఈ యనాథ రాజదుహితను నేను దుహితృనిర్విశేషముగ నింతకాలము పోషించితిని. ఇప్పు డీమెను తాంబూలకరండవాహిని నొనర్చి నీయొద్దకు పంపుచున్నాను. ఈమెను సామాన్యపరిచారికవలె చూడకుము. బాలికనువలె లాలించి స్వీయచిత్తవృత్తినివలె చాపల్యమునుండి నివారించికొనుము. శిష్యురాలివలె చూచికొనుము. మిత్రునివలె సమస్తమైన స్వాచ్ఛందవ్యాపారములందును నాంతర్యములోనికి దీసికొమ్ము. ఇఁక నీ కల్యాణినెట్టి కార్యములందు నియుక్త మొనర్చెద నీకు చిరపరిచారికగ నుండఁజాలునో యట్టి కార్యములందే నియోగింపుము.' అని.

కైలాసుఁ డీ వాక్యములు పలుకుచుండగనే పత్రలేఖ యతనికి యభిజాతప్రణామ మాచరించెను. చంద్రాపీడుఁ డామెననిమేషలోచనముల నెంతయో కాలము నిరీక్షించి, 'అమ్మగారియాజ్ఞానుసారము వర్తించెదను' అని వచించి దూతకు సెలవొసంగి పంపెను.

పత్రలేఖ పత్ని కాదు, ప్రణయినియు కాదు, కింకరియు కాదు. పురుషుని సహచరి. ఈ రూపమైన యపూర్వసఖిత్వము సముద్రద్వయమధ్యవర్తియైన వాలుకాతటము వంటిది. దాని రక్షణ యే తీరున నగును? నవయౌవనులైన యువతీయువకుల

యం దనాదికాలసంబంధి యగు నే చిరంతనమైన ప్రబలాకర్షణ మున్నదో యది రెండువైపులనుండియు యీ సంక్లిష్టబంధము నించుక క్షీణింపఁజేసి యతిక్రమింపఁజాలకుండుట యేలనో !

కాని కవి యీ యనాథయైన రాజకన్యను చిరస్థాయిగ నీ యప్రశస్తమైన యాశ్రయమునందు కూర్చుండబెట్టెను. ఈ యవధినుండి బయటికి కేనాడును రేఖామాత్రమైన నామెను రప్పించలేదు. హతభాగినియైన బంధితురాలియెడల కవి కింతకు మించిన యుపేక్షాభావ మింకేమి యుండగలదు? అతి సూక్ష్మమైన యొక యవనికాంతరాళమున వసించియు నామె తన స్వాభావికస్థానమును పొందఁజాలక పోయినది. పురుషుని హృదయ పార్శ్వమున నామె జాగరిత, కాని యంతరమున పదార్పణ మొనర్పలేదు. ఏనాఁడు నే వసంతసమీరమునందును యీ సఖీత్వపు యవనికయొక్క యంచలమైనను యెగిరిపడలేదు.

ఐనను సఖీత్వమునందు లేశమాత్రమైన యంతరాళ మొదవలేదు. కవి వచించుచున్నాఁడు. 'పత్రలేఖ యీ ప్రథమ దినసమునుండియు చంద్రాపీడుని దర్శనమాత్రముననే సేవారస సముపజాతానంద యగుచు, పగ లనక, రేయి యనక, ఉపవేశన మునను, ఉత్థానమునందును, భ్రమణమునందును ఛాయవలె రాజపుత్రుని పార్శ్వమును పరిత్యజించ లేదు. చంద్రాపీడునికిని ఆమెను చూచినప్పటినుండియు ప్రతిక్షణమును క్రమోన్నతమైన మహాప్రీతి యామెయందు జనించెను. ప్రతిదినము నీమెయందు ప్రసన్నభావమును నిల్పికొనెను, సమస్తమైన యాంతరికవ్యవ

హారములందును యీామెను స్వీయముగ గ్రహించి నడచుకొను చుండెను.

ఈ సంబంధ మపూర్వరమణీయము. కాని దీనియందు నారీత్వాధికారమునకు పూర్ణత లేదు. స్త్రీవిషయమున స్త్రీ కెట్టి లజ్జాబోధహీనమైన సఖీసంపర్క ముండునో పురుషునితో నామె కట్టి యసంకోచమును, ననవచ్ఛిన్నమునైన నైకట్యమునందు పత్రలేఖయొక్క నారీమర్యాదవిషయమున కాదంబరీకావ్యమున నెట్టి యవజ్ఞ ప్రకటితమైనదో, యది పాఠకుని మనస్సున కాఘాతము నిచ్చుట లేదా? ఎట్టి యాఘాతము? ఆశంకాసంబంధమైనది కాదు, సంశయసంబంధియు కాదు. కారణ మేమన, కవి యొకవేళ నాశంకాసంశయములకైనను లేశమాత్రము స్థానమిచ్చియున్నచో, దానిని పత్రలేఖయొక్క నారీత్వమునెడల నేదో విధమైన సన్మానముగ గ్రహించియుందుము. కాని యీా యిరువురు యువతీయువకులమధ్య లజ్జాశంకాసందేహములందు దోదూాయమానమైన స్నిగ్ధచ్ఛాయయు గోచరించదు. పత్రలేఖ తన యపూర్వసంబంధవశమున నంతఃపురమును త్యజించియే వేసెను. కాని స్త్రీపురుషులు పరస్పరము సమీాపవర్తు లగుచో స్వాభావముగనే యొకానొక సంకోచము సంభ్రమమును, నింత యేల హాస్యవ్యాజమున నొక లీలాన్విత కంపమానమానసికాంతరాళము, తనంతన విరచితము కాఁజాలునో, వీరిమధ్య నట్టిదియు కాలేదు. ఆ కారణముననే యీా యంతఃపురవిచ్యుతమైన యంతఃపుర పరిచారికకొఱకు సర్వదా క్షోభము జనించుచుండును.

చంద్రాపీడునితో పత్రలేఖయొక్క నైకట్యమును యసామాన్యమైనది. దిగ్విజయయాత్రాసమయమునందు, ఒకే యేనుగుపై పత్రలేఖను సమ్ముఖమునందు కూర్చుండఁబెట్టుకొని రాజపుత్రుఁ డాసీనుఁడగును. శిబిరమునందు నిశాసమయమున చంద్రాపీడుఁడు తన శయ్యాసమీపమున నుపవిష్టుఁడైన పురుషసఖుఁడువైశంపాయనునితో సంభాషించు నప్పుడు, తత్సమీపమునందే నేలపై విన్యస్తమైయున్న తివాసిపై పత్రలేఖ నిద్రించుచుండును.

తుదకు చంద్రాపీడునితో కాదంబరికి పరిణయసంఘటనమైనప్పుడుసైతము పత్రలేఖ తన సంకీర్ణస్థానమునందే యవ్యాహతముగ నుండిపోయెను. కారణ మేమన పురుషుని చిత్తమునందు స్త్రీ యెంత స్థానమును పొందఁజాలునో దానియందలి సంకీర్ణతమప్రాంతమును మాత్రమే నామె యాక్రమించుకొనియుండెను; అచ్చట మహామహోత్సవముకొఱకు స్థాన మీయవలసి వచ్చినప్పుడు యీ యించుకస్థానమునుండి మాత్ర మామె వంచితురా లగుట కనసర మేర్పడలేదు.

పత్రలేఖవిషయమున కాదంబరికి యీర్ష్యయాభాసమాత్రముగఁగూడ నుండలేదు. ఇంతయేల, చంద్రాపీడునితో పత్రలేఖకు ప్రీతికరమైన సంబంధ మున్నది గనుకనే కాదంబరి యామెను ప్రియసఖీభావమున సాదరముతో స్వీకరించినది. కాదంబరీకావ్యమునందు పత్రలేఖ యే యపురూపమైన భూఖండమునం దున్నదో యచ్చట యీర్ష్య, సంశయము, సంకటము, వేదన, యేమియు

లేవు. అది స్వర్గమువలె నిష్కంటకము, ఐనను స్వర్గమునందలి యమృతబిందు వెచ్చట ?

ప్రేమయొక్క యుచ్ఛ్వసితమైన యమృతపాన మామె సమ్ముఖముననే జరుగుచున్నది. దాని నాఘ్రాణించుటకైన నామె దేహమునందలి యొక్క రక్తబిందువేని యేనాడును చాంచల్యము నొందలేదు. ఆమె య్యేమైన చంద్రాపీడుని ఛాయయా ? రాజ పుత్రుని తప్తయౌవనమునందలి తాపమైన నామెను స్పృశించ లేదా ? కవి యా ప్రశ్నకు సమాధాన మొసఁగుటసైత ముపే క్షించినాడు. కావ్యసృష్టియం దామె యింతటి యుపేక్షిత.

పత్రలేఖ కొంతకాలము కాదంబరితో నేకత్ర వసించిన పిమ్మట నొక వార్తను తీసికొని చంద్రాపీడుని సమీపమునకు తిరిగి వచ్చెను. మందహాసముతో దూరమునం దుండియే చంద్రా పీడుని యెడల ప్రీతిని ప్రకాశింపఁజేసి యామె నమస్కరించి నప్పుడు, పత్రలేఖ స్వభావముగ ప్రణయిని యయ్యును కాదంబరి యొద్దనుండి ప్రసాదముగ లభించిన వేఱొక సౌభాగ్యమువలె చంద్రాపీడుఁ డామె నతితరమైన యాదరముతో నాసనమునుండి లేచి యాలింగన మొనర్చికొనెను.

చంద్రాపీడుని యీ యాదరపూర్వకమైన యాలింగనము ద్వారా పత్రలేఖ కవిచేత ననాదృతి నందినది. మన మనునది కవి యంధుఁ డని. కాదంబరీమహాశ్వేతల వైపే క్రమాగతముగ నొకే దృష్టిని లక్షించుటఁజేసి యాయన నేత్రము లా యాజ్వ ల్యమునం దంధములై నవి. ఈ సామాన్యమైన బందీని ఆయన

లేవు. అది స్వర్గమువలె నిష్కంటకము, ఐనను స్వర్గమునందలి యమృతబిందు వెచ్చట ?

ప్రేమయొక్క యుచ్ఛ్వసితమైన యమృతపాన మామె సమ్ముఖముననే జరుగుచున్నది. దాని నాఘ్రాణించుటకైన నామె దేహమునందలి యొక్క రక్తబిందువేని యేనాడును చాంచల్యము నొందలేదు. ఆమె యేమైన చంద్రాపీడుని ఛాయయా ? రాజ పుత్రుని తప్తయావనమునందలి తాపమైన నామెను స్పృశించ లేదా ? కవి యీ ప్రశ్నకు సమాధాన మొసఁగుటనైత ముపే క్షించినాడు. కావ్యసృష్టియం దామె యింతటి యుపేక్షిత.

పత్రలేఖ కొంతకాలము కాదంబరితో నేకత్ర వసించిన పిమ్మట నొక వార్తను తీసికొని చంద్రాపీడుని సమీపమునకు తిరిగి వచ్చెను. మందహాసముతో దూరమునం దుండియే చంద్రా పీడుని యెడల ప్రీతిని ప్రకాశింపఁజేసి యామె నమస్కరించి నప్పుడు, పత్రలేఖ స్వభావముగ ప్రణయిని యయ్యును కాదంబరి యొద్దనుండి ప్రసాదముగ లభించిన వేఱొక సౌభాగ్యమువలె చంద్రాపీడుఁ డామె నతితరమైన యాదరముతో నాసనమునుండి లేచి యాలింగన మొనర్చికొనెను.

చంద్రాపీడుని యీ యాదరపూర్వకమైన యాలింగనము ద్వారా పత్రలేఖ కవిచేత ననాదృతి నందినది. మన మనునది కవి యంధుఁ డని. కాదంబరీమహాశ్వేతల పైపై క్రమాగతముగ నొకే దృష్టిని లక్షించుటఁజేసి యాయన నేత్రములా యాజ్వ ల్యమునం దంధములైనవి. ఈ సామాన్యమైన బందీని ఆయన

ఉత్తమ గ్రంథములు

★

జ్ఞానం : విజ్ఞానం – ఇలీన్ & సెగాల్; అనువాదం : మహీధర జగన్మోహనరావు – గ్లేజు కాగితం – **510** పుటలు – చక్కని బైండు – రెండురంగుల జాకెటుతో రు. **6=50**

జనులు : మహాజనులు – ఇలీన్ & సెగాల్; అనువాదం : మహీధర జగన్మోహనరావు – రఫ్ కాగితం –**516** పుటలు చక్కనిబైండు రెండురంగుల జాకెటుతో రు. **6=00**

మానవులు : మహీధరములు - ఇలీన్ & సెగాల్ – అనువాదం : మహీధర జగన్మోహనరావు – రెండోకూర్పు - **120** బొమ్మలతో గ్లేజు కాగితం **532** పుటలు చక్కనిబైండు జాకెటుతో రు. **7=50**

యక్ష ప్రశ్నలు – పిల్లలకు పనికివచ్చు శాస్త్రీయగ్రంథం - రచన మహీధర జగన్మోహనరావు – నాల్గవకూర్పు - **67** బొమ్మలతో - గ్లేజు కాగితం – హాఫ్ క్యాలికో బైండుతో రు. **3=00**

దక్షిణపవనం - స్టాలిన్ ప్రైజు నవల – రచన - ఎల్మర్ గ్రీన్ – అనువాదం - మహీధర జగన్మోహనరావు – ఫిన్లాండు దేశపు యితివృత్తము - రఫ్ పేపరు - బైండుగలది - **390** పుటలు రు. **4=50**

నా బాల్యం – రష్యన్ కవి గోర్కీ ఆత్మకథ – అనువాదం – మహీధర జగన్మోహనరావు - రఫ్ కాగితం - **510** పుటలు – చక్కని బైండు – జాకెటుతో రు. **5=00**

నాడు-నేడు – రష్యను నవల – సామాజిక యితివృత్తం – అతిమనో హరమైన రచన - రచయిత : అడయంకో - అనువాదం : మహీధర రామమోహనరావు - రెండోకూర్పు – మెకానికల్ గ్లేజుకాగితం - చక్కనిబైండు 352 పుటలు రు. 5=00

విద్య - హెర్బర్టు స్పెన్సర్ - అనువాదం : ఖండవల్లి బాలేందుశేఖరం ఎం. ఏ. - పాశ్చాత్యవిద్యావిధాన మూలసిద్ధాంతాలు తెలుపు గొప్ప రచన – సరళమైన గ్రాంథికభాషలో అనువదించబడినది – గ్లేజు కాగితం – 410 పుటలు పూర్తిక్యాలికోబైండు – జాకెటుతో రు. 6=00

రథచక్రాలు - ఆంధ్రదేశపు రాజకీయనవల – రచన : మహీధర రామ మోహనరావు - పత్రికాలోకం ప్రశంసించిన చక్కని రచన - రెం డవ ముద్రణ - గ్లేజు కాగితం-510 పుటలు బైండుతో రు. 5=00

టాల్‌స్టాయ్ కథలు - రష్యనుకవి టాల్‌స్టాయ్ కథలలో అత్యుత్తమ మైనవి, నీతిబోధకమైనవి పది కథలుగల సంపుటి - అనువాదం మహీ ధర జగన్మోహనరావు – విమర్శకుల పొగడ్తలనందిన చక్కని వ్యావ హారికశైలి నాలుగోకూర్పు - టాల్‌స్టాయి ముఖచిత్రముతో-గ్లేజు కాగితము - 210 పుటలు రు. 2=00

టాల్‌స్టాయ్ జీవితం - రచన మహీధర రామమోహనరావు-రష్యా కవి, బోధకుడు, మహాపురుషుడునైన టాల్‌స్టాయ్ జీవిత చరిత్ర - రెండోకూర్పు- రఫ్ కాగితం–100 పుటలు టాల్‌స్టాయ్ ఫొటోతో రు. 1=00

వ్యవసాయ సామెతలు - సేకరణ నేదునూరి గంగాధరం–24 పుటల పీఠికతో - రెండోకూర్పు - సుమారు 1200 తెలుగు వ్యవసాయ సామెతలు - అనేక యితరదేశాల సామెతలలోగూడిన అనుబంధ ముతో - రెండోకూర్పు – రఫ్ కాగితం - రెండురంగుల చక్కని ముఖచిత్రంతో - 100 పుటలు రు. 1=00

సాహిత్యజగత్తు & కావ్యజగత్తు - విశ్వకవి రవీంద్రనాథ ఠాకూర్ వ్యాసముల సంపుటి. విడిగా ప్రచురించబడిన ఈ రెండు ఉత్తమ సాహిత్య విమర్శనా గ్రంథములను కలిపి బైండు చేయబడినది. గ్లేజు కాగితం. చక్కని బైండు - జాకెటుతో - 180+144 పుటలు. రు. 6=00

గోర్కీ కథలు - మాగ్జిం గోర్కీ రచనకు మహీధర జగన్మోహనరావు గారి అనువాదం - చక్కని ఆరు కథలు - రెండోకూర్పు - గ్లేజు కాగితం - 160 పుటలు రు. 1=50

చెకోవ్ కథలు - ఆంటన్ చెకోవ్ - అనువాదం మహీధర జగన్మోహనరావు — అతిమనోహరమైన కథల సంపుటి - 13 కథలు - 240 పుటలు — రఫ్ కాగితం రు 2=50

మపాసా కథలు - గై - డీ - మపాసా - అనువాదం మహీధర జగన్మోహనరావు 19 కథలు - 240 పుటలు-రఫ్ కాగితం రు 2=00

వినోదమూ : విజ్ఞానమూ - ప్రయోగములద్వారా విజ్ఞానశాస్త్ర మూల సూత్రాలను విశదపరచు సుబోధక రచన - మహీధర నళినీ మోహనరావు ఎమ్. ఎస్సి, 50 బొమ్మలతో - రెండోకూర్పు రఫ్ కాగితం — 100 పుటలు రు. 1=50

ప్రపంచపు ఆఖరిఘడియలు - ఖగోళశాస్త్ర విజ్ఞానమును ఆసక్తి జనకంగా కథలవలె చెప్పు శాస్త్రీయ గ్రంథము - రచన "మహీధర" సుమారు 30 బొమ్మలతో - గ్లేజు కాగితం — 190 పుటలు - అట్ట బైండు రు 3=00

గ్రీకు పురాణగాథలు - రచన ఆదిరాజు వీరభద్రరావు పంతులుగారు గ్రీకు పౌరాణిక దేవతలు, వీరులు మొదలైనవారి చరిత్రల సంకలనము - గ్లేజు కాగితం - 144 పుటలు-రెండురంగుల చక్కని ముఖ చిత్రముతో రు. 2=00

ప్రకృతి : గతితర్కం -	ఫ్రెడరిక్ ఏంజిల్స్	0=63
వానరుడు - నరుడు : పరిణామక్రమంలో కర్మపాత్ర	,,	0=50
గోర్కీ జీవితం - జగన్మోహనరావు రెండోకూర్పు		2=00
ఇండియా - మార్క్స్, ఏంజిల్సు లేఖలు	,,	1=00
ఆంధ్రగాయకుల చరిత్రలు - ఎమ్. రామలింగశాస్త్రి		1=00
ఆంధ్రుల చరిత్ర — ఖం. బాలేందుశేఖరం M. A.,		2=00
యూదుల చరిత్ర	,,	1=50
శ్రీ భద్రాచలక్షేత్ర చరిత్ర - కె. రామచంద్రరావు		1=50
ఛాయ — 10 నాటికలు — ముద్దా విశ్వనాథం		2=00
లెనిన్ జీవిత కథలు - బొమ్మలతో — రెండో కూర్పు		1=00
ప్రతీకార జ్వాలలు - నవల -	,,	1=00
చీనా కథలు - ఆస్వాల్డ్ ఎర్డ్‌బర్గ్ -	,,	1=00
విజ్ఞాని పాలోవ్ - మహావిజ్ఞాని జీవితం		2=50
డిప్యూటీ చైర్మన్ - చీనా విప్లవ కథలు		1=00
విప్లవ సందేశం - నాలుగో కూర్పు		0=50
బలిదాన్ - నాటకం - లియోనిద్ లియోనీవ్		1=00
ఆచరణ -	మావో	0=37
ప్రజల ప్రజాతంత్ర నియంతృత్వం	,,	0=50
వైరుధ్యములు -	,,	0=75
రాజ్యాంగ యంత్రం - మూడో కూర్పు	లెనిన్	0=25
రష్యా విప్లవం - 1905 - రెండో కూర్పు	,,	1=25
కారల్ మార్క్స్ - ఉపదేశాలు	,,	1=00
వామపక్ష కమ్యూనిజం - బాల్యారిష్టం	,,	2=00
ప్రపంచ కార్మికోద్యమ చరిత్ర - రెండో కూర్పు		1=25
ఓనమాలు — నవల — మహీధర రామమోహన్		3=00
నూరేళ్ళక్రితం — 1857 విప్లవ కథ	,,	2=00
మహోదయం - నేపథ్య గేయ నాటిక — జమదగ్ని		1=50
మధుపీచి — గేయసంపుటి — మల్లాది రామచంద్రశాస్త్రి		1=50
విశ్వవీణ ,,	,,	1=50